LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి




8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,296 | పేజీలు -12 | శుక్రవారం - 20 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

తిరుమలకు కూడా ఎల్‌నినో ఎఫెక్ట్.. అప్రమత్తమైన టీటీడీ

తిరుమలలో రోజుకు 50 నుంచి 60 లక్షల గ్యాలన్ల నీటి వినియోగం



తిరుపతి : తిరుమలలో శ్రీవారి భక్తులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అప్రమత్తమైంది. ఎండల తీవ్రత, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గుతుండటంతో ముందస్తుగా నీటి పొదుపు, యాజమాన్య చర్యలు ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు సుమారు 120 రోజుల అవసరాలకు సరిపోతాయని అధికారులు స్పష్టం చేశారు. తిరుమలలో భక్తుల రద్దీని బట్టి రోజుకు దాదాపు 50 నుంచి 60 లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతోంది. ఇందులో సగం నీటిని పాపవినాశనం, మిగతా..2లో

రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ వ్యాఖ్యలను పార్టీ హైకమాండ్ నిశితంగా గమనిస్తోంది



- క్రమశిక్షణ విషయంలో నాయకులందరికీ ఒకే నిబంధనలు ఉంటాయన్న మహేశ్ గౌడ్
- కృష్ణా జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపణ
- ఎస్ఎల్బీసీ, పాలమూరు ప్రాజెక్టులను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని విమర్శ

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ పరంగా అందరూ సమానమేనని, నేతలు ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సొంత పార్టీ తీరుపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సదరు ఎమ్మెల్యేల ప్రకటనలను పార్టీ అధిష్ఠానం నిశితంగా గమనిస్తోందని మహేశ్ గౌడ్ తెలిపారు.

హరీశ్ రావు అవినీతిపై చర్యలేవి? సీఎంఓకు పంపిన లేఖలు 'ఎక్స్'లో పంచుకున్న కవిత



- సిద్దిపేటలో సీఎం పర్యటన వేళ కల్వకుంట్ల కవిత ట్వీట్
- హరీశ్ అవినీతిపై ఆధారాలు ఉన్నాయి చర్యలు ఎప్పుడు తీసుకుంటారని కవిత ప్రశ్న
- హరీశ్ రావును టార్గెట్ చేసిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన వేళ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో హరీశ్ రావు భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటూ ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ) తాను అందజేసిన ఫిర్యాదు పత్రాలను ఈరోజు ఆమె సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం..

వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- 'సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యం..
- వ్యవసాయరంగ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
- మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం అందించిన ఇందిరాగాంధీ కృషి రత్న పురస్కారాల ప్రదానోత్సవంలో సీఎం మాట్లాడారు.



హైదరాబాద్, నవంబర్ 19: ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం.. వ్యవసాయ రంగంలో కృషి చేసిన ఐదుగురు ప్రముఖులకు ఇందిరాగాంధీ కృషి రత్న పురస్కారాలను ప్రదానం చేసింది. వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి. శిఖామణి, పాత్రికేయుడు దిలీప్ రెడ్డి, గిరిజన రైతు లోనావత్ శాంతాబాయి, సేంద్రీయ రైతు కె. లావణ్యలను ఈ అవార్డులు వరించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యమవుతుందని సీఎం అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని.. మిగతా..2లో

వికారాబాద్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం.. 15 ఎకరాల్లో పంటలు దగ్ధం



వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం లఖ్నాపూర్ సమీపంలో పంట పొలాల్లో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో రైతులు వెంటనే స్పందించి..

వికారాబాద్, నవంబర్19: జిల్లాలోని పరిగి మండలం లఖ్నాపూర్ సమీపంలో పంట పొలాల్లో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో రైతులు వెంటనే స్పందించి.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మిగతా..2లో

వైద్య విద్యలో యువతుల ముందంజ..

సీఎం చంద్రబాబు హర్షం

- ఏపీలో వైద్య విద్యలో యువతులు ఎక్కువ సీట్లు దక్కించుకోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు.
- ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యారంగంలో యువతులు ముందుండటం గర్వకారణమన్నారు.



అమరావతి, నవంబర్ 19: ఏపీలో వైద్య విద్యలో యువతులు ఎక్కువ సీట్లు దక్కించుకోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ... ఆంధ్రప్రదేశ్‌లో వైద్య విద్యారంగంలో యువతులు ముందుండటం గర్వకారణమన్నారు. రాష్ట్ర కోటా కింద కేటాయించిన మొత్తం ఎంబీబీఎస్ సీట్లలో 61.34 శాతం సాధించి, 38.66 శాతం వాటా కలిగిన పురుష విద్యార్థులను అధిగమించిన విద్యార్థినులకు అభినందనలు తెలియజేశారు. ఇది వారి ప్రతిభ, పట్టుదల, పెరుగుతున్న ఆకాంక్షలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని మిగతా..2లో

భారత ప్రజాస్వామ్యం 'పవిత్రమైనది'

ఎన్నికలను బహిష్కరిస్తే అది అంతమవుతుంది

ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయంటూ ప్రతిపక్షాలు పోటీకి దూరమైతే ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లేనని రాహుల్ పేర్కొన్నారు.



భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కోల్పోకుండా, ఎన్నికల్లో ఎదురయ్యే సవాళ్లను భరిస్తూ పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయంటూ ప్రతిపక్షాలు పోటీకి దూరమైతే ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లేనని చెప్పారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా అమెరికాకు వెళ్లిన రాహుల్ గాంధీ, అమెరికాలోని చికాగో విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మేరకు మాట్లాడారు. "ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్నికలను బహిష్కరిస్తే భారత ప్రజాస్వామ్యం అంతమవుతుంది. కానీ, కాంగ్రెస్ పార్టీకి అలాంటి ఉద్దేశం లేదు. ప్రజాస్వామ్యంలో సమస్య ఉందని నేను చెప్పాలంటే నా దగ్గర 100, 200, 300 శాతం కచ్చితమైన ఆధారాలు ఉండాలి, లేకపోతే అలా మాట్లాడటం చాలా కష్టం. ఒకవేళ మేం మా పార్టీ కార్యకర్తలతో 'సరే, మీరు ఎన్నికల్లో పాల్గొనకండి' అని చెబితే ఏమవుతుంది? ఎన్నికల్లో మేం పోటీ చేయకూడదని నిర్ణయించుకుంటే, ఆ క్షణమే భారత ప్రజాస్వామ్యం అంతమైపోతుంది. కానీ, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అంతం చేయాలని మేం కోరుకోవడం లేదు. కాబట్టి, ప్రస్తుతం ఏం జరుగుతోందో ప్రజలకు వివరించడం, వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందని మిగతా..2లో

వచ్చే 20 ఏళ్ల పెట్టుబడుల్లో 'ఇండియా ఫస్ట్'

పరిశ్రమలకు ప్రధాని మోదీ పిలుపు

- వ్యవసాయ రంగంలో పెట్టుబడులను మరింత పెంచాలని పారిశ్రామిక రంగానికి మోదీ పిలుపునిచ్చారు.
- అభివృద్ధి పథంలో సాగాలంటే ఎప్పటికప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవడం ఆయన అవసరమన్నారు.


ఢిల్లి : భారత్‌ను స్వయం సమృద్ధి దేశంగా తీర్చిదిద్దడంలో పరిశ్రమల పాత్ర ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయంలోనూ 'ఇండియా ఫస్ట్' అనేదే ప్రాతిపదికగా ఉండాలని పారిశ్రామిక రంగానికి సూచించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో పెట్టుబడులు గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి ఇంకా ఎలాంటి సంస్కరణలు అవసరమో ఎలాంటి సంకోచం లేకుండా తనకు నేరుగా తెలియజేయాలని పరిశ్రమల ప్రతినిధులను కోరారు. దిల్లీలో జరిగిన ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశం, వార్షిక సదస్సులో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. భారత్ 2047 లక్ష్యంగా మిగతా..2లో



- బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర తుపాను 'అక్వాన్'..
- గోపాల్‌పూర్ వద్ద తీరం దాటే అవకాశం
- పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా కొనసాగుతున్న అక్వాన్
- ఉత్తరాంధ్రలో 80 కిలోమీటర్ల వేగంతో వీచనున్న ఈదురుగాలులు

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తీవ్ర తుపానుగా కొనసాగుతోంది.

జగన్ ఆస్తుల కేసుల ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర స్టేటస్ రిపోర్ట్ ఇవ్వండి



- వైఎస్ జగన్ కేసులపై తెలంగాణ హైకోర్టులో విచారణ
- కేసుల విచారణను వేగవంతం చేయాలంటూ ఈడీ, హరిరామజోగయ్య పిటిషన్లు
- న్యాయ ప్రక్రియ 15 ఏళ్లుగా సాగుతోందన్న ఈడీ

అమరావతి : జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై

రాప్తాడు బాలిక ఫైటర్ త్వరలోనే కోలుకుని వస్తుంది

- రాప్తాడు బాలిక ఆరోగ్య పరిస్థితిపై మణిపాల్ ఆస్పత్రి వైద్యులతో మంత్రి లోకేశ్ సమీక్షించారు.
- బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

అమరావతి : రాప్తాడు బాలిక ఒక ఫైటర్ అని త్వరలోనే కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి తిరిగి వస్తుందని మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి కంచర్ల
www.localguidenews.com

మొదటి పేజి తరువాయి

జగన్ ఆస్తుల కేసుల ప్రస్తుత పరిస్థితిపై
సమగ్ర స్టేటస్ రిపోర్ట్ ఇవ్వండి

తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసుల ప్రస్తుత పరిస్థితిపై పూర్తి స్థాయి స్టేటస్ రిపోర్టును సమర్పించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుల విచారణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తో పాటు మాజీ ఎంపీ హరిరామజోగయ్య వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ఈ వ్యవహారంలో దర్యాప్తు, న్యాయ ప్రక్రియ దాదాపు 15 ఏళ్లుగా కొనసాగుతున్నట్టు పేర్కొన్నారు. సీబీఐ కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసుల్లో ఇప్పటివరకు దాదాపు 150కి పైగా డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలయ్యాయని, దీనివల్ల విచారణలో జాప్యం జరుగుతోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులకు సంబంధించి సీబీఐ 11 ఛార్జిషీట్లు, ఈడీ 9 ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు దాఖలు చేశాయి. మరోవైపు, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఈ కేసులపై రోజువారీ విచారణ చేపట్టాలని హరిరామజోగయ్య తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు... జగన్ కేసుల ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర వివరాలతో స్టేటస్ రిపోర్టు అందించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను నవంబర్ 30కి వాయిదా వేసింది.

తిరుమలకు కూడా ఎల్‌నినో ఎఫెక్ట్.. అప్రమత్తమైన టీటీడీ

గోగర్భం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాల నుంచి తీసుకుంటున్నారు. మిగిలిన సగం తిరుపతి సమీపంలోని కల్యాణి డ్యామ్ నుంచి సరఫరా చేస్తున్నారు. గతంలో కురిసిన వర్షాలతో కొంత ఊరట లభించినప్పటికీ, భవిష్యత్ అవసరాల దృష్ట్యా టీటీడీ పొదుపు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రైవేటు హోటళ్లు, మఠాలు, వాణిజ్య సముదాయాలకు ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారు. అవసరమైతే ప్రైవేటు హోటళ్లు తిరుపతి నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని సమకూర్చుకునేలా ప్రణాళికలు రచిస్తున్నారు. రాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి జలాశయాలు నిండితే 18 నెలల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ వర్షాలు ఆశించిన స్థాయిలో పడకపోతే, కల్యాణి డ్యామ్‌తో పాటు ఇతర ప్రత్యామ్నాయ వనరుల నుంచి నీటిని తీసుకురావాలని నిర్ణయించారు. ఈ అంశాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. జలాశయాల్లో పూడికతీత, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నీటి లీకేజీల నివారణపై కూడా టీటీడీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం..
వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

దీని కోసం ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలిపారు. సాగునీటి సౌకర్యాలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి.. రైతుల సంక్షేమం కోసం పాటుపడతామని సీఎం పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఇందిరాగాంధీ హయాంలో వ్యవసాయ రంగంలో జరిగిన అభివృద్ధి గురించి సీఎం వివరించారు. ఆమె హయాంలోనే వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్లు రూపుదిద్దుకున్నాయని సీఎం తెలిపారు. కాగా.. ఇందిరా హయాంలో జరిగిన వ్యవసాయాభివృద్ధిని వివరించే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లాలో
భారీ అగ్నిప్రమాదం.. 15 ఎకరాల్లో పంటలు దగ్ధం

వికారాబాద్ నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్.. ఈ మంటలను అర్పివేసింది. 15 ఎకరాల్లో మొక్కజొన్న, కంది పంటలు దగ్ధమయ్యాయి. నూర్పిడి చేసి కుప్పగా ఉంచిన కంది పంటతోపాటు మొక్కజొన్న కూడా పూర్తిగా దగ్ధమైంది. దీంతో అప్పు చేసిన పంటలు వేసిన రైతులు అంజిలయ్య, భేరి నాగరాజు కుటుంబాలు కన్నీరుమున్నీరు అవుతున్నాయి. దాదాపు రూ.12 లక్షల నష్టం వాటిల్లిందని.. తమకు ఆత్మహత్యే శరణ్యమని ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అంజిలయ్య పదెకరాలు, నాగరాజు రెండెకరాలతోపాటు యాదయ్యకు చెందిన మొక్కజొన్న కుప్ప అగ్నికి ఆహుతి అయింది. తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. పక్క పొలం నుంచి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షులు ఈ సందర్భంగా వెల్లడించారు.

హరీశ్ రావు అవినీతిపై చర్యలేవి?
సీఎంఓకు పంపిన లేఖలు 'ఎక్స్'లో పంచుకున్న కవిత

మరి చర్యలు ఎప్పుడు తీసుకుంటారు సీఎం గారూ?" అంటూ కవిత నేరుగా రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఈ నెల 14న సీఎంఓకు సమర్పించిన ఈ లేఖలను అధికారులు నవంబర్ 18న స్వీకరించారు. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణం, డిజైన్ మార్పులు, పంప్ హౌస్ పనుల్లో తీవ్ర నాణ్యతా లోపాలు జరిగాయని ఆమె ఆరోపించారు. "సిద్ధిపేట జిల్లాలోని కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణంలో జరిగిన అవినీతి, డిజైన్ మార్పు, నాణ్యతా లోపాలు జరిగినట్లుగా మా దృష్టికి వచ్చిన అంశాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ వరకు నీటిని తరలించే కాలువ డిజైన్‌లో మార్పులు, పంప్ హౌస్ నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేపట్టిన విచారణకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాం" అని కవిత తన ఫిర్యాదులో స్పష్టం చేశారు.

రాజగోపాల్ రెడ్డి, అనిరుధ్ వ్యాఖ్యలను
పార్టీ హైకమాండ్ నిశితంగా గమనిస్తోంది

తెలంగాణకు త్వరలో రానున్న కొత్త పార్టీ ఇన్‌ఛార్జ్ ఈ పరిణామాలను సమగ్రంగా పరిశీలిస్తారని చెప్పారు. కాంగ్రెస్ ఒక ప్రజాస్వామిక పార్టీ అని, దేనికైనా సరైన సమయం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో కొండా సురేఖ వ్యవహారంలోనూ చర్యలకు ముందు పలు అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇదే సమయంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి విషయంలో జరిగిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే అంగీకరించిందని, ఇప్పుడు కేంద్ర బలగాలు డ్యామ్‌ల వద్ద ఉండటానికి ఆ నిర్ణయాలే కారణమని పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణకు కీలకమైన ఎస్ఎల్బీసీ సొరంగం పనులను, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పదేళ్లపాటు పక్కన పెట్టారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో సుమారు రూ.1.84 లక్షల కోట్ల ప్రజాధనం వృథా అయిందని ఆరోపిస్తూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన 70 శాతం వాటా కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని ఆయన తెలిపారు. అంతకుముందు, హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు వద్ద మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి మహేశ్ కుమార్ గౌడ్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. దేశ సమగ్రతకు, పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ఆశయాల సాధనలో భాగంగానే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

రెస్టారెంట్లలో తప్పనిసరి సర్వీస్ ఛార్జీలపై
నిషేధం కొనసాగింపు: దిల్లీ హైకోర్టు స్పష్టీకరణ

వినియోగదారుల నుంచి తప్పనిసరిగా సర్వీస్ ఛార్జీలు వసూలు చేసేందుకు తాము ఎలాంటి తాత్కాలిక ఉపశమనం ఇవ్వలేదని దిల్లీ హైకోర్టు గురువారం స్పష్టం చేసింది. హోటళ్లు, రెస్టారెంట్లలో భోజనం చేసిన తర్వాత బిల్లు చూస్తే చాలు, సర్వీస్ ఛార్జీ పేరుతో అదనపు బాదుడు కస్టమర్లకు పెద్ద తలనొప్పిగా మారింది. నిబంధనలు ఉన్నా సరే, కొన్ని హోటళ్లు తమ పద్ధతిని మార్చుకోవడం లేదు. అయితే, తాజాగా ఈ వ్యవహారంపై దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అసలు కోర్టు ఏం చెప్పింది? రెస్టారెంట్లకు ఎలాంటి షాక్ తగిలింది? ఈ స్టోరీలో చదవండి

కస్టమర్ల నుంచి బలవంతంగా సర్వీస్ ఛార్జీలు వసూలు చేసేందుకు రెస్టారెంట్లకు తాము ఎలాంటి తాత్కాలిక వెసులుబాటు ఇవ్వలేదని దిల్లీ హైకోర్టు గురువారం తేల్చిచెప్పింది. సర్వీస్ ఛార్జీల వసూలును నిషేధిస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు అమలులో ఉంటుందని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే, జస్టిస్ సంజయ్ శర్మల ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను పక్కనపెట్టి కొన్ని రెస్టారెంట్లు ఇప్పటికీ బిల్లుల్లో సర్వీస్ ఛార్జీలను కలుపుతున్నాయని కేంద్రం తరఫు న్యాయవాది చేతన్ శర్మ కోర్టుకు వివరించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, రెస్టారెంట్ సంఘాలకు అనుకూలంగా తాము ఎలాంటి రక్షణ ఉత్తర్వులు ఇవ్వలేదని పేర్కొంది. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా(ఎఫ్ హెచ్ఆర్ఏఐ) చేసిన అప్పీళ్లను విచారణకు స్వీకరించింది. అసలు వివాదం ఏంటి?బిల్లుల్లో ఆటోమేటిక్ గా సర్వీస్ ఛార్జీలు కలపొద్దంటూ కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సీసీపీఏ) 2022 జులైలో ఆదేశాలు ఇచ్చింది. తమ అనుమతి తీసుకోకుండా రెస్టారెంట్లు సాధారణంగా 5 నుంచి 20 శాతం వరకు సర్వీస్ ఛార్జీలను జోడిస్తున్నాయని పలువురు వినియోగదారులు ఫిర్యాదు చేసిన తర్వాత ఈ మార్గదర్శకాలను జారీ చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ రెస్టారెంట్ సంఘాలు వేసిన పిటిషన్లను 2025 మార్చి 28న సింగిల్ జడ్జి జస్టిస్ ప్రతిభా ఎం సింగ్ కొట్టివేశారు. మెనూ కార్డులో రాసినంత మాత్రాన కస్టమర్లు కచ్చితంగా సర్వీస్ ఛార్జీ కట్టాలని బలవంతం చేయకూడదని, అది పూర్తిగా వారి ఇష్టమని అప్పట్లో తీర్పునిచ్చారు.

వైద్య విద్యలో యువతుల ముందంజ.. సీఎం చంద్రబాబు హర్షం

ప్రతి ఆడబిడ్డ కలలు కనడానికి, సాధించడానికి, నాయకత్వం వహించేందుకు సమాన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు.

ఏపీలో ఎంబీబీఎస్ సీట్లలో అమ్మాయిలదే పైచేయి

2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఏపీలో రాష్ట్ర కోటా ఎంబీబీఎస్ (వీడీదీ) సీట్లలో 61.34 శాతం సీట్లను విద్యార్థినులు కైవసం చేసుకున్నారు. రాష్ట్ర కోటా కింద ఉన్న మొత్తం 6,937 ఎంబీబీఎస్ సీట్లలో 6,929 సీట్లు భర్తీ కావడంతో 99.88 శాతం అడ్మిషన్లతో ప్రవేశాల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. మొత్తం రాష్ట్ర కోటా సీట్లలో అమ్మాయిలు 4,250 సీట్లు (61.34%) సాధించగా, అబ్బాయిలు 2,679 సీట్లు (38.66%) పొందారు. కన్వీనర్ కోటాలోని మొత్తం 4,581 సీట్లు (ప్రభుత్వ కళాశాలల్లో 2,631, ప్రైవేట్ కళాశాలల్లో 1,950) పూర్తిగా భర్తీ అవగా.. ఇందులో 62.39 శాతం సీట్లను విద్యార్థినులే దక్కించుకున్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో 2,356 సీట్లకు గానూ 2,348 సీట్లు భర్తీ కాగా, ఇందులోనూ 59.28 శాతంతో అమ్మాయిలదే పైచేయిగా నిలిచింది. ఏపీలోని మొత్తం 7,465 ఎంబీబీఎస్ సీట్లలో 528 సీట్లను ఆల్ ఇండియా కోటాకు కేటాయించారు. ఎన్ఎంసీ అనుమతితో నిర్వహించిన స్పెషల్ స్ట్రే వేకెన్సీ కౌన్సెలింగ్‌లో మిగిలిన 69 ఎన్ఆర్ఐ కేటగిరీ సీట్లలో 61 భర్తీ కాగా, కేవలం 8 సీట్లు మాత్రమే ఖాళీగా మిగిలాయి. పాడేరు, విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మిగిలిన సీట్లను సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్లుగా మార్చడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కొత్తగా ఏర్పాటైన పిడుగురాళ్ల వైద్య కళాశాలలోని 22 కన్వీనర్ కోటా సీట్లు మూడో విడత కౌన్సెలింగ్ నాటికే పూర్తిగా నిండిపోయాయి. తుది అడ్మిషన్ల నివేదికను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం (వీ=ఖనూ) సమర్పించింది.

రాష్ట్రాడు బాలిక ఫైటర్ - త్వరలోనే కోలుకుని వస్తుంది

మొదటి పేజి తరువాయి

ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ కావటంతో తన బాధ్యత తీరిపోయినట్లు కాదని లోకేశ్ స్పష్టం చేశారు. బాలిక పూర్తిగా కోలుకుని మునుపటిలా నవ్వుతూ సంతోషంగా సాధారణ జీవితం గడిపే వరకు అండా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి లోకేశ్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఉండవల్లి నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యులతో ఆయన మాట్లాడారు. బాలికకు అందుతున్న చికిత్స, ఆరోగ్య పురోగతికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలిక వేగంగా కోలుకుంటోందని వైద్యులు చెప్పడంతో లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా: డిశ్చార్జ్ తర్వాత కూడా వైద్య సంరక్షణలో ఎలాంటి లోటు ఉండకూడదని మంత్రి లోకేశ్ సూచించారు. స్థానికంగా మానసిక వైద్య నిపుణుడిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతపురం ఆసుపత్రి సహకారంతో ప్రత్యేక థెరపిస్ట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్తులో అవసరమయ్యే శస్త్రచికిత్సలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇంటి వద్ద ఇన్ఫెక్షన్లు, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ "బాలిక మళ్లీ తోటి పిల్లలతో కలిసి సంతోషంగా గడపాలి. తను పూర్తిగా కోలుకునే వరకు బాధ్యత తీసుకుంటాను" అని చెప్పారు. బాలిక ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందన్నారు. ప్రస్తుతం వెంటిలేటర్ అవసరం లేకుండా శ్వాస తీసుకుంటోందని, నోటి ద్వారా ఆహారం తీసుకుంటోందని వివరించారు. చిన్నపాటి గాయాలకు చికిత్స కొనసాగుతోందని వైద్యులు వివరించారు. ఇతరుల సహాయంతో నెమ్మదిగా నడుస్తోందని వైద్యులు తెలిపారు. వైద్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు: అలాగే రాయడానికి శిక్షణ కూడా ప్రారంభించినట్లు వెల్లడించారు. రెండు రోజుల క్రితం నవ్వమని అడిగితే చిరునవ్వు చిందించిందని చెప్పారు. ఆమె నిజంగా ఫైటర్ అని వైద్యులు చెప్పడంతో లోకేశ్ భావోద్వేగానికి లోనయ్యారు. వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. డిశ్చార్జ్ తర్వాత కూడా వైద్య సంరక్షణలో ఎలాంటి లోటు ఉండకూడదని, మానసిక వైద్య నిపుణులు, ప్రత్యేక థెరపిస్ట్‌ను అందుబాటులో ఉంచాలని లోకేశ్ సూచించారు. బాలిక ప్రాణాలు కాపాడిన వైద్యులకు లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



వచ్చే 20 ఏళ్ల పెట్టుబడుల్లో 'ఇండియా ఫస్ట్'- పరిశ్రమలకు ప్రధాని మోదీ పిలుపు

మొదటి పేజి తరువాయి

దేశ ఆర్థికాభివృద్ధి, పరిశ్రమల వృద్ధి, అంతర్జాతీయ పోటీలో భారత స్థానం వంటి అంశాలపై మాట్లాడారు. పరిశ్రమలు, రైతులు, చిన్న వ్యాపారులు, సంపద సృష్టికర్తలు, పన్నులు చెల్లించే వారిని గౌరవించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. దేశీ వస్తువుల వినియోగం, స్వయం సమృద్ధి గురించి మహాత్మాగాంధీ 1930లో ఇచ్చిన సందేశాన్ని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. దాదాపు వందేళ్లు గడిచినా దేశం ఇంకా అదే సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. పారిశ్రామిక రంగం స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వందేళ్ల క్రితమే గాంధీజీ స్వదేశీ, స్వయం సమృద్ధి గురించి చెప్పారని, ఇప్పటికీ తాను అదే విషయాన్ని చెప్పాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. పరిశ్రమలు ఈ దిశగా మరింత వేగంగా అడుగులు వేయాలని కోరారు. దేశీయంగా తయారయ్యే వస్తువుల నాణ్యతను పెంచి, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.

మునుపటి ప్రభుత్వాలపై వ్యాఖ్యలు

గత ప్రభుత్వాల సమయంలో పరిశ్రమలకు ఎదురైన అనుభవాలు చేదుగా ఉండేవని మోదీ వ్యాఖ్యానించారు. ఆ ప్రభావం ఇప్పటికీ పరిశ్రమలకు, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య సంబంధాలపై కనిపిస్తోందని అన్నారు. అయితే ఇది పాత ప్రభుత్వం కాదని, పరిశ్రమలను మిత్రులుగా భావించే ప్రభుత్వమని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి అవసరమైన మార్పులు, సంస్కరణలపై పరిశ్రమల ప్రతినిధులు బహిరంగంగా తమ అభిప్రాయాలు చెప్పాలని కోరారు. ఎలాంటి భయం, సంకోచం లేకుండా తనకు నేరుగా లేఖలు రాయాలని సూచించారు. పరిశ్రమల సూచనలను ప్రభుత్వం స్వీకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడులు పెంచాల్సిన అవసరం ఉందని ప్రధాని స్పష్టం చేశారు. విదేశీ మార్కెట్లలో ఏయే భారతీయ ఉత్పత్తులకు డిమాండ్ ఉందో గుర్తించి, అందుకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేయాలని పరిశ్రమలకు సూచించారు. ఆయా దేశాల అవసరాలకు అనుగుణంగా రైతుల నుంచి పంటలను సేకరించే పటిష్ఠమైన వ్యవస్థలను ఏర్పాటు చేయాలని అన్నారు. దీనివల్ల రైతులకు మేలు జరగడంతోపాటు భారతీయ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లో గుర్తింపు లభిస్తుందని వివరించారు. మరోవైపు, ఔషధ తయారీ రంగంలోనూ భారత్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ప్రపంచానికి మందులు అందించే దేశంగా భారత్‌కు గుర్తింపు ఉన్నప్పటికీ, ఔషధాల తయారీలో ఉపయోగించే కీలక ముడి పదార్థాలు, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియెంట్స్ బల్క్ డ్రగ్స్, ఇతర ఔషధ మధ్యవర్తి పదార్థాలను భారీగా దిగుమతి చేసుకుంటున్నామని గుర్తుచేశారు. వీటిలో ఏయే పదార్థాలను దేశీయంగా తయారు చేయవచ్చో పరిశ్రమలు గుర్తించాలని అన్నారు. కొత్త సాంకేతికత, భారీ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుపై పెట్టుబడులు పెట్టాలని సూచించారు. దిగుమతులపై ఆధారపడటం తగ్గితే ఔషధ రంగంలో భారత్ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.

'ఉద్యోగుల జీతాలు పెంచారా'

పన్నుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను మోదీ ప్రస్తావించారు. 2014లో 30 శాతంగా ఉన్న ప్రాథమిక కార్పొరేట్ పన్ను రేటును 22 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను విధానంలోనూ మార్పులు తీసుకొచ్చామని, కొత్త పన్ను విధానంలో ఏడాదికి రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను భారం లేకుండా చేశామని పేర్కొన్నారు. పన్ను రిటర్నుల దాఖలు, వాపసు ప్రక్రియలను కూడా సులభతరం చేశామని చెప్పారు. గతంలో పన్ను వాపసు రావడానికి నెలల సమయం పట్టేదని, ఇప్పుడు చాలా సందర్భాల్లో వారంలోపే వస్తోందని వివరించారు. అయితే ప్రభుత్వం కార్పొరేట్ పన్నులను తగ్గించినప్పుడు పరిశ్రమలు కూడా తమ ఉద్యోగుల సంఖ్యను పెంచాయా, వారి వేతనాలను పెంచాయా అని ప్రశ్నించారు. పన్ను రాయితీల ప్రయోజనాలు ఉద్యోగులకు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా అందాలని సూచించారు. గత వందేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ అనేక మార్పులను చూసిందని మోదీ అన్నారు. లైసెన్స్ కోటా రాజ్, జాతీయీకరణ విధానాల నుంచి మొదలుకొని ఒక దశలో ప్రపంచంలోని బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ గుర్తింపు పొందిన పరిస్థితులను ప్రస్తావించారు. అయితే గత 12-13 ఏళ్లలో ప్రజలు, రైతులు, యువత, కార్మికులు, పారిశ్రామిక రంగం చేసిన కృషితో పరిస్థితులు మారాయని చెప్పారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని, దాదాపు 7 శాతం వృద్ధిని నమోదు చేయవచ్చని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయని తెలిపారు.

'నాణ్యత విషయంలో రాజీ వద్దు'

ప్రపంచ బ్యాంకు నివేదికను ప్రస్తావిస్తూ గత 12-13 ఏళ్లలో సుమారు 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. అక్టోబర్‌లో భారత వస్తు ఎగుమతులు దాదాపు 50 బిలియన్ డాలర్లకు చేరాయని, ఇది ఇప్పటివరకు ఒక నెలలో నమోదైన అత్యధిక స్థాయి అని చెప్పారు. దేశీయ వినియోగదారులను పరిశ్రమలు తక్కువగా అంచనా వేయకూడదని మోదీ సూచించారు. ఎగుమతుల కోసం తయారు చేసిన వస్తువులకే ఎక్కువ నాణ్యత ఉంటుందనే భావన మారాలని అన్నారు. భారతీయ వినియోగదారులకు కూడా అత్యుత్తమ నాణ్యత కలిగిన వస్తువులు అందించాలని స్పష్టం చేశారు. భారత్ పలు ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఖీూూం) చేసుకుందని గుర్తుచేశారు. వీటి ద్వారా భారత పరిశ్రమలకు కొత్త మార్కెట్లలో అవకాశాలు లభిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలకు అనుగుణంగా పరిశ్రమలు కూడా ముందడుగు వేస్తే భారత్ స్వయం సమృద్ధి లక్ష్యాన్ని వేగంగా చేరుకోగలదని మోదీ ఆకాంక్షించారు. 'భారత్ 2047' ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సుకు పరిశ్రమల ప్రముఖులు, సంస్థల అధిపతులు, రాయబారులు, దౌత్యవేత్తలు, విధాన నిర్ణేతలు సహా 2,500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. 1927లో ఏర్పాటైన ఫిక్కీ 2027 ఏప్రిల్ 7తో వందేళ్లు పూర్తి చేసుకోనుంది.



భారత ప్రజాస్వామ్యం 'పవిత్రమైనది'- ఎన్నికలను బహిష్కరిస్తే అది అంతమవుతుంది

మొదటి పేజి తరువాయి

భారత ప్రజలు గ్రహించే వరకు ఎదురయ్యే ఓటములను భరించడమే మా వ్యూహం." ప్రజాస్వామ్య హక్కులను మోదీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది: జైరాం రమేశ్ మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పౌరుల ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీస్తోందని, ప్రజల పట్ల జవాబుదారీతనాన్ని బలహీనపరుస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్ల శాఖ ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ గురువారం ఆరోపించారు. పెద్ద నోట్ల రద్దును 'ఓటుబందీ'గా అభివర్ణించారు. ఈ మేరకు ఆయన మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, గురువారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "మొదట, పెద్ద నోట్ల రద్దు సామాన్యుల ఉద్యోగాలను దెబ్బతీశాయి. ఇప్పుడు ఓటుబందీ వారి ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేసింది. పెద్ద నోట్ల రద్దు, ఓటుబందీ రెండూ ఒకే నాణేనికి రెండు వైపులాంటివి. అప్పట్లో అధికారంలో ఉన్నవారి అహంకారం ప్రజల సంపాదనను, జీవనోపాధిని దెబ్బతీసింది. ఇప్పుడు అది వారి ఓట్లను, గొంతును దెబ్బతీస్తోంది."

- జైరాం రమేశ్ , కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

అతిపెద్ద ఆయుధం వారి ఓటు మాత్రమే!

అప్పట్లో అధికారంలో ఉన్నవారు ప్రజల సంపాదనను, జీవనోపాధులను దెబ్బతీసిందని, కానీ ఇప్పుడు ఓట్లను, వారి గొంతుకను దెబ్బతీస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. "ఓట్ల దొంగతనం అనేది కేవలం ఎన్నికల అక్రమాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఇది ప్రధానమంత్రి, హోం మంత్రి కుమ్మక్కుతో ప్రజల హక్కులపై, వారి గొంతుకపై జరుగుతున్న అతిపెద్ద దాడి. ప్రజాస్వామ్యంలో, పేదలు, కార్మికులు, రైతులు, అణగారిన, సామాజికంగా వెనుకబడిన వర్గాలు, యువత, మధ్యతరగతి ఇలా ఎంతోమంది ప్రజలు తమ గొంతుకను వినిపించడానికి ఉన్న అతిపెద్ద ఆయుధం వారి ఓటు. కాబట్టి, దాని ద్వారానే ప్రభుత్వాలు ప్రజల మాట వినేలా, తమ సమస్యల గురించి పట్టించుకునేలా,

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

ఘనంగా ఇందిరాగాంధీ 109వ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 19 (లోకల్ గైడ్): చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవన్ లో రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేని వనీ పెద్ద బ్యాంకులను జాతీయం చేసి పేదలకు, రైతులకు, చిన్న వ్యాపారులకు రుణాలు అందేలా చేశారనీ ,గరీబీ హఠావో' అని నినదించి పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చారనీ,హరిత విప్లవానికి ఊతమిచ్చి దేశాన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా నడిపించారనీ అన్నారు.1971 యుద్ధంలో పాకిస్తాన్ ను ఓడించి బంగ్లాదేశ్ ఏర్పాటుకు కారణమయ్యారు. అందుకే ఆమెను ప్రపంచమంతా ఉక్కు మహిళ అని పిలిచిందనీ దేశ ఐక్యత, సమగ్రత కోసం చివరి శ్వాస వరకు పోరాడి ప్రాణ త్యాగం చేశారు. అలాంటి మహనీయురాలి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మన బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎండి. ఖయ్యూం, బోయ దేవేందర్, నల్ల నరసింహతోర్పునూరి శ్రీకాంత్, చంద్రయ్య,నందగిరి భీమయ్య ,రాచకొండ భార్గవ్ ఎండి. ఎజాజ్ పాషా, కంచర్ల జంగయ్య, కల్లెం దయాకర్ రెడ్డి, గోపాల్, మహమ్మద్ చాంద్ పాషా , బండిమీద మల్లేష్, ఉదర శీను, ఆవుల రాజు, నిమ్మల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు .

సిద్ధిపేట బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



ర్యాలమడుగు, మాచవరం, పేరూర్ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలింపు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై హర్షం : మెదక్ నవంబర్ 19 (లోకల్ గైడ్) సిద్ధిపేటలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు మెదక్ మండలంలోని ర్యాలమడుగు, మాచవరం, పేరూర్ గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలను సమీకరించి, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వాహనాల్లో సభకు బయలుదేరారు. జిల్లా నాయకులు చౌదరి శ్రీనివాస్, వెల్మకన్య అనిల్, ఉపసర్పంచ్‌ల జిల్లా అధ్యక్షుడు రాజబాబు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మహేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సభకు బయలుదేరిన నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నినాదాలు చేస్తూ సభకు పయనమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలు, మహిళలు, వృద్ధులు, అర్హులైన ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని పేర్కొన్నారు. చేయూత పింఛన్లు, ఇందిరా మహిళా శక్తి, ఇందిరా భీమా వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించడం పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని, అర్హులైన వారందరికీ ఈ పథకాల ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం, పేద కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సిద్ధిపేట బహిరంగ సభకు మండలంలోని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లడం పార్టీ పట్ల కార్యకర్తల నిబద్ధతకు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.

పోచంపల్లి ఇక్కత్ కు ఫిదా అయిన స్కాట్లాండ్ దేశస్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి పోచంపల్లి నవంబర్ 19 (లోకల్ గైడ్): ప్రపంచ ప్రఖ్యాతి చెందిన చేనేత పోచంపల్లి హ్యాండ్లూమ్ మార్కెట్ ను గురువారం స్కాట్లాండ్ దేశస్తులు సందర్శించారు. ప్రత్యక్షంగా మగ్గాలపై నేస్తున్న ఇక్కత్ చీరల తయారీ విధానాన్ని ఆసక్తిగా తిలకించారు. చేనేత కార్మికులతో మాట్లాడి, చీరలపై వచ్చే డిజైన్లు, రంగుల కలయిక, నేతలోని మెళకువల గురించి అడిగి తెలుసుకున్నారు.పోచంపల్లి ఇక్కత్ చీరలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపు, జీఐ ట్యాగ్, నేత కార్మికుల నైపుణ్యం చూసి విదేశీయులు ఎంతగానో ముగ్ధులయ్యారు. పలు చీరలు, హ్యాండ్లూమ్ వస్త్రాలను కొనుగోలు చేశారు.పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టూరిజం పోలీసులు అన్ని ఏర్పాట్లు చూసుకున్నారు. పోచంపల్లి చేనేతకు అంతర్జాతీయ స్థాయిలో మరింత ఆదరణ లభిస్తుండటం స్థానిక నేత కార్మికుల్లో సంతోషాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో టూరిజం పోలీసులు రాజశేఖర్, పాపయ్య, శశాంక్, లావణ్య, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

పేరుపల్లి వైద్య కేంద్రానికి దాతృత్వపు చేయూత..
బీపీ మెషిన్ అందజేసిన రషీద్ ఖాన్!

సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం చేతుల మీదుగా ఆటోమేటిక్ బీపీ మెషిన్ అందజేత



కారేపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) : సింగరేణి మండలం పేరుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని హెల్త్ సెంటర్‌కు మహమ్మద్ రషీద్ ఖాన్ ఆటోమేటిక్ బీపీ మెషిన్‌ను విరాళంగా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో తనవంతు సహకారంగా ఈ వైద్య పరికరాన్ని అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం చేతుల మీదుగా ఆటోమేటిక్ బీపీ మెషిన్‌ను హెల్త్ సెంటర్‌కు అందజేశారు. ఈ పరికరం ద్వారా వైద్య కేంద్రానికి వచ్చే రోగులకు రక్తపోటు పరీక్షలు సులభంగా నిర్వహించేందుకు వీలుకలగనుంది. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలికంగా బీపీ సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడనుంది. ప్రభుత్వ వైద్య కేంద్రాలకు అవసరమైన పరికరాలను దాతలు ముందుకొచ్చి అందించడం వల్ల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడేలా బీపీ మెషిన్‌ను విరాళంగా అందించిన మహమ్మద్ రషీద్ ఖాన్‌ను సర్పంచ్, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లెల పావని, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు, హెల్త్ సెంటర్ ఇన్‌చార్జ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో
ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం..సర్పంచ్ హీరాలాల్ భూమిపూజ!

భాగ్యనగర్ తండాలో ఐటీడీఏ కోటా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం..

లబ్ధిదారులకు సర్పంచ్ శుభాకాంక్షలు



కారేపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఐటీడీఏ కోటాలో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం నుంచి ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలు, సూచనల మేరకు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్దేశించిన కొలతలు పాటిస్తూ నాణ్యతతో ఇళ్లను నిర్మించుకోవాలని కోరారు. ఇంటి నిర్మాణ సమయంలో అవసరానికి మించి ఖర్చులు చేయకుండా, ఆర్థిక ఇబ్బందులు, అప్పులపాలు కాకుండా ప్రణాళికాబద్ధంగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను నిజం చేసుకోవాలని లబ్ధిదారులకు హీరాలాల్ సూచించారు. గ్రామ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో మరింత కృషి చేస్తామని తెలిపారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు వేడి నీటిని ఇవ్వాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్



కరీంనగర్ నవంబర్ 19 లోకల్ గైడ్ ప్రతినిధి : సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు వేడి నీటిని దుప్పట్లు రగ్గులు పంపిణీ చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ కరీంనగర్ ఎస్సీ డీడీ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు చలికాలంలో చల్లని వాతావరణం వలన విద్యార్థులు ఉదయం స్నానానికి చల్లని నీటి తో వణుకుతున్నారని వేడి నీటిని ఇవ్వాలని కోరారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులలో గతంలో గ్రీజర్లు ప్రభుత్వం వివిధ హాస్టళ్లకు పంపిణీ చేసిందని వాటిని మరమ్మతులు చేయకపోవడం వలన చాలా హాస్టల్లో అవి నిరుపయోగంలో ఉన్నాయని తెలిపారు. తక్షణమే విద్యార్థులకు స్నానా నికి వేడి నీటిని అన్ని హాస్టళ్లకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన చెద్దార్లు, రగ్గులు తక్షణమే అన్ని హాస్టల్లో ఉన్న విద్యార్థులకు పంపిణీ చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ జిల్లా నాయకుడు సుకోసి శ్రీకాంత్, కొండ సురేష్, గంగయ్య పాన్నారు.

వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



కరీంనగర్ నవంబర్ 19 లోకల్ గైడ్ ప్రతినిధి : ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ వీరమహిళల ఆధ్వర్యంలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లోని జ్యోతిరావు పూలే పార్క్‌లో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి దేశం కోసం చేసిన పోరాటాన్ని, ధైర్యసాహసాలను, త్యాగనిరతిని స్మరించుకున్నారు. బ్రిటిష్ పాలకులను ఎదిరించి స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పోరాడిన ఆమె జీవితం నేటి మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగుతూ సమాజంలో ఎదురయ్యే అన్యాయాలపై పోరాడాలని, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఝాన్సీ లక్ష్మీబాయి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జనసేన పార్టీ వీరమహిళలు ప్రజాసేవలో, మహిళల సమస్యల పరిష్కారంలో ముందుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ వీరమహిళలు రాగుల శిరీష, చిట్టి మణితారెడ్డి,కానుగంటి మంగ, గుండేటి లావణ్య, గుండ శకుంతల,తోడేటి భారతి పాల్గొన్నారు.

మేకలతండాలో మార్మోగిన ఇందిరమ్మ సేవల స్మరణ..
సీనియర్ నేత భూక్యా రమేష్(ఎల్ఐసీ)ఆధ్వర్యంలో వేడుకలు!

ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు..

ప్రజలకు మిఠాయిల పంపిణీ



కారేపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) : భారత తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మేకలతండాలో ఘనంగా నిర్వహించారు. మేకలతండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భూక్యా రమేష్ (ఎల్ఐసీ), దుబ్బతండా గ్రామపంచాయతీ గ్రామశాఖ అధ్యక్షుడు గుగులోత్ రవీందర్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూక్యా రమేష్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యతతో పాటు పేదల అభ్యున్నతి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. 'గరీబీ హఠావో' నినాదంతో పేదల సంక్షేమానికి ఆమె చేసిన కృషి దేశ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బావుసింగ్, సాగర్, శంకర్, రాంబాబు, దుప్ సింగ్, ఈశ్వర్, హనుమా, కిషన్, శ్రీరామ్, సీతారామ్, విజయ్ కుమార్, హోతీరం, అనీల్, సోమ్లా, దేవుసింగ్, భజ్జు, మాజీ ఎంపీటీసీ రమేష్, మోహన్, వార్డు సభ్యులు వీరేందర్, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన.. విద్యార్థులకు ప్రోత్సాహం..
సర్పంచ్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు!

గాదేపాడులో జయంతి వేడుకలు..

లబ్ధిదారుల ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీఓ బానోత్ పద్మ



కారేపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) : సింగరేణి మండలం గాదేపాడు గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి మండల ఎంపీడీఓ బానోత్ పద్మ గారు గాదేపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఎల్-3 జాబితాలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లను స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. అనంతరం గాదేపాడు ఎంపీయూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా అందించిన టీషర్టులను విద్యార్థినీ విద్యార్థులకు తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బానోత్ పద్మ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేలా ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతర పాఠశాలల్లోనూ నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం!
సింగరేణి మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు

మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు..

నివాళులర్పించిన మండల కాంగ్రెస్ శ్రేణులు



కారేపల్లి (సింగరేణి), నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోటకూరి రాంబాబు మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె తీసుకున్న ప్రజాహిత నిర్ణయాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని అన్నారు. ఇందిరాగాంధీ చూపిన ప్రజాసేవా మార్గం, సంక్షేమ ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. దేశం కోసం ఇందిరాగాంధీ చేసిన త్యాగాలు, అందించిన సేవలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

రాధాయిపల్లి లో వరి పంట కోత ప్రయోగం నిర్వహణ



కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని రాధాయిపల్లి గ్రామంలో రైతు నాగయోల్ల రమేష్ వరి పంట పొలంలో ఏ ఈ ఓ రాకేష్ ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్దేశించిన విస్తీర్ణంలో శాస్త్రీయ పద్ధతిలో వరి పంటను కోసి, ధాన్యాన్ని వేరు చేసి దిగుబడిని నమోదు చేయడం జరిగింది. ఈ ప్రయోగం ద్వారా వరి పంట సగటు దిగుబడిని అంచనా వేయడంతో పాటు పంట దిగుబడి గణాంకాలను సేకరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పంట నమోదు సర్వేయర్ సుంకే లింబాద్రి, రైతులు నర్సగౌడ్, రవి, సాయిలు, ఇతర రైతులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పత్రాలు అందజేసిన

గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : రామారెడ్డి మండలం అన్నారం గ్రామంలో గురువారం రోజున చేయుట పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్ అందజేశారు, లబ్ధిదారులు కొత్త పింఛన్లు రావడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దయానంద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సల్మాన్, మాజీ సొసైటీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎంపిటిసి గంగారెడ్డి, వార్డు సభ్యులు ఎల్లం, స్వామి, జక్కుల రమేష్, రచమల్ల శేఖర్, దేవదాస్, కీసర లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు పంగ రాజం, మైస గౌడ్, షాదుల్, బలరాం బాల నర్స్, శ్రీధర్, శంకర్, చంద్రం, బోదాసు రెడ్డి, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

మిడ్జిల్‌లో నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

మిడ్జిల్ నవంబర్ 19(లోకల్ గైడ్) : భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్ల శంకర్, మున్ననూరు సర్పంచ్‌తో పాటు , సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, నూతనంగా వివిధ పదవులు పొందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆమె చేసిన కృషి నేటి తరానికిస్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సాయిలు శివప్రసాద్ ఆజాం ఎండి జహీర్ రామ్ గౌడ్ ఏదుల శివ ఉస్మాన్ రమేష్ రాజు లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకుర్తి రాంరెడ్డి

ఆకుతోటపల్లిలో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవం



లోకల్ గైడ్ ఆమనగల్లు నవంబర్ 19: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవాన్ని ఈ నెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 8:30 గంటలకు ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయరాం విజయ్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలుత ఆకుతోటపల్లి గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించి, అనంతరం మరుసటి రోజు నుంచి మండలంలోని మిగతా అన్ని గ్రామ పంచాయతీల్లో అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, పత్రికా విలేకరులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో జయరాం విజయ్ కోరారు.

నీటి పొదుపు పై విద్యార్థులకు అవగాహన



నారాయణపేట నవంబర్ 19: రాష్ట్రపాఠశాల విద్యా సంచాలకుల ఉత్తర్వుల మేరకు, ఎల్-నినో ప్రభావం వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితి వలన తగ్గిన నీటి నిల్వల దృష్ట్యా నారాయణపేట మండలం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నీటి పొదుపు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం ప్రార్థన లో ఒక నిమిషం పాటు నీటి పొదుపుపై సులభమైన భాషలో అవగాహన కల్పిం చడం, నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించాలని తెలియజే శారు విద్యార్థులచే నీటి సంరక్షణ ప్రతిజ్ఞ చేయించ డం జరిగిందిప్రతి విద్యార్థికి 6 ముఖ్య సూచనలు చేశారు.వాడిన తర్వాత కుళాయిలు పూర్తిగా మూసివేయడం, లీకేజీలను ఉపాధ్యాయులకు తెలప డం,బ్రష్, స్నానం, చేతులు కడుక్కోవడానికి అవసర మైనంత నీరు మాత్రమే వాడడం,ఇంట్లో, స్కూల్లో వృధాను అరికట్టి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ, రీఛా ర్జ్ గుంతల ప్రాముఖ్యత ప్రతి కుటుంబం / సంస్థ కనీసం 20 శాతం నీటి వినియోగాన్ని తగ్గించడం ప్రతి బొట్టు విలువైనది అనే సందేశాన్ని ప్రతి ఇంటికి చేర్చలనితెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు సేవ్ వాటర్ ఆకృతిలో నిలబడిఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజ య భాను ప్రకాష్ మధు సూదన్ నరసింహులు ప్రతాప్ శ్రీదేవి మంగళ వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు

141వ రోజు లయన్స్ క్లబ్ నిత్య 'అన్నదానం'



నారాయణపేట లోకల్ గైడ్ నవంబర్ 19 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా గురు వారం నాటికి 141 వరోజుల కు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ స్పాన్సర్ చేశారు .అన్నదాన కార్య క్రమం సత్యనారాయ ణ స్వామి చౌరస్తాలో నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టా డ్ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేట మండల టి ఆర్ ఎస్ అధ్యక్షుడిగా సందుల రాజు




నారాయణపేట నవంబర్ 19: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు నారాయణపేట మండలం, బండగొండ గ్రామానికి చెందిన సందుల రాజు ను తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట మండల అధ్యక్షుడిగా నియమించ డం జరిగిందనీ జిల్లా టి ఆర్ ఎస్ అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ తరఫున ఆయన నియామకాన్ని అధికారి కంగా అందజేశారు. సందుల రాజు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ, నారాయణపేట మండల పరిధిలో పార్టీని క్షేత్రస్థా యిలో బలోపేతం చేయాల ని సూచించారు.అలాగే మండలంలోని నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారా నికి నిరంతరం కృషి చేయా లని కోరారు.

ఘనంగా ఇందిర గాంధీ జయంతి



కృష్ణ లోకల్ గైడ్ 19: కృష్ణ మండల కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గురువారం, ఇందిర గాంధీ చిత్రం పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు.పోరాడి సాధించుకున్న రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అధికారం చేపట్టాక బడుగు బలహీన వర్గాల పేద ప్రజలు రేకులు షెడ్డు లో, గుడిసెలో, అద్దెభవన ములో నివాసం ఉన్నా కుటుంబ స్వంత ఇళ్లు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి, ప్రతి పేద కుటుంబ సభ్యు లు సంక్షేమ పతకాలు అందించి అభివృద్ధి చేయడమే మంత్రి వాకిటి శ్రీహరి దెయ్యం అని కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు విజయప్ప గౌడ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సర్పరాజ్, నాయకులు పల్లె సురేష్, జవహర్లాల్, సకీరప్ప, సర్పంచ్ నాగేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగప్ప, కృష్ణమూర్తి, శివప్ప గౌడ, శంకర్ గౌడ, సుదర్శన్, రమేష్, మహేష్, కాశప్ప ,. శివరాజ్, గౌరప్ప తదితరులు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తిపై క్షేత్ర ప్రదర్శనబి రైతులకు అవగాహన



నారాయణపేట నవంబర్ 17: మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నారాయణపేట ఆధ్వర్యంలో వరి విత్తనోత్పత్తిపై క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ ఈటెల సత్యనారాయణ రైతులకు వరి విత్తనోత్పత్తి ప్రాముఖ్యత, నాణ్యమైన విత్తనాల తయారీ, విత్తనో త్పత్తి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఈ కార్యక్ర మంలో నాబార్డ్ నారాయ ణపేట జిల్లా డీ డీ ఏం మహేందర్, మాగనూరు వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, ఏఈవో అపర్ణ, మాగనూరు పి ఎ సి ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ తదితరులు పాల్గొని రైతులకు విత్తనో త్పత్తిపై అవగాహన కల్పిం చారు.విత్తనోత్పత్తిలో పాల్గొంటున్న కొత్తపల్లి గ్రామ రైతు బాలరెడ్డి తన అను భవాలను ఇతర రైతులతో పంచుకున్నారు. మూడు ఎకరాల్లో ఆర్ యన్ ఆర్ 15048 వరి రకంతో చేపట్టిన విత్తనోత్పత్తి సాగు విధానం, పంట నిర్వహణ, విత్తనోత్పత్తిలో పాటించిన పద్ధతులను వివరించారు. అనంతరం రైతులందరూ బాలరెడ్డి సాగు చేసిన మూడు ఎకరాల విత్తనో త్పత్తి క్షేత్రాన్ని సందర్శించి పంట పరిస్థితిని పరిశీలిం చారు.నాణ్యమైన విత్త నోత్పత్తి రైతులకు అదనపు ఆదాయ మార్గంగా మార దంతో పాటు, గ్రామస్థాయి లో నాణ్యమైన విత్తనాల లభ్యతకు దోహదపడు తుందని డాక్టర్ ఈటెల సత్యనారాయణ పేర్కొన్నారు.ఈ క్షేత్ర ప్రదర్శనతో పలువురు రైతులు వచ్చే సాగు సీజన్‌లో వరి విత్తనోత్పత్తి చేపట్టేందుకు ఆసక్తి చూపడం విశేషం. రైతుల అనుభవాలను ఇతర రైతులకు చేరవేయడం ద్వారా విత్తనోత్పత్తి కార్యక్ర మాన్ని విస్తరించేందుకు టీ ఆర్ వికె కృషి చేస్తోంద న్నారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలి .

కామినేని వైద్యశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం .

హెల్మెట్ ధరించని వారికి ప్రమాదం పొంచి ఉన్నట్లే.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. : నల్లగొండ జిల్లా: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.నార్కట్‌పల్లి కామినేని వైద్యశాలలోని ఆడిటోరియంలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రతి సంవత్సరం దేశంలో సుమారు 2 లక్షల మంది, తెలంగాణ రాష్ట్రంలో 8 వేల మంది, నల్లగొండ జిల్లాలో సుమారు ఈ సంవత్సరం 350 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈరోజు కూడా చిట్యాల వద్ద ఆటో, లారీ మధ్య జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడిన ఘటన రోడ్డు ప్రమాదాల తీవ్రతకు నిదర్శనమని పేర్కొన్నారు. వాహనాలను అతివేగంగా నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్లే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించుకోవాలని, రహదారిపై ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల తీవ్ర గాయాలై ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. కొద్దిపాటి నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగిల్చే ప్రమాదం ఉందని, ప్రయాణం ఎంత దూరమైనా భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, మద్యం మత్తులో వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంకెన్ డ్రైవింగ్ వల్ల వాహనం నడిపే వ్యక్తితో పాటు రహదారిపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. యువత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అలాగే డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, యువత మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కు బానిసై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్పీ అన్నారు. నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు డ్రగ్స్‌కు బానిసైన సుమారు 500 మందిని గుర్తించి పునరావాస కేంద్రాలకు పంపించినట్లు తెలిపారు.



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, ఉద్యోగం, కుటుంబం, భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో కళాశాలలో,విద్యాసంస్థలు తమ పరిధిలో డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని, విద్యార్థుల ప్రవర్తనపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనాలు నడిపే కామినేని వైద్యశాల ఉద్యోగులకు జిల్లా ఎస్పీ ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు.అనంతరం విద్యార్థులు, ఉద్యోగులతో కలిసి కామినేని ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సురక్షిత ప్రయాణం చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ప్రజలు కూడా స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఎస్పీ కోరారు.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. మన జాగ్రత్తే మన కుటుంబానికి భరోసా అని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్.బి సీఐ నాగరాజు,నార్కట్ పల్లి ఎస్.ఐ వెంకటేశ్వర్లు, డిటిఆర్బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య,కామినేని వైద్యశాల అధ్యాపకులు,ప్రిన్సిపాల్ బాబాసాయబ్ లక్ష్మన్ సింగ్,సూపర్డనెంట్ డా వెంకటరామ్ మోహన్, వైస్ ప్రిన్సిపాల్ సతీష్,డా రఘునందన్,వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్క సి సి కెమెరా వంద మంది పోలీసులకు సమానం

ఎస్సై మహేందర్ రెడ్డి



నారాయణపేట నవంబర్ 17: జిగ్రామభద్రతను మరింత పటిష్టం చేయడంతోపాటు నేరాల నియంత్రణకు మాగనూరు మండలము లోని ఓబులాపురం గ్రామస్థులు ముందడుగు వేశారు. గ్రామములోని సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు గురువారం పోలీసులా ఆధ్వర్యములో సమావేశం నిర్వహించారు ఎస్.ఐ మహేంద్రరెడ్డి,కానిస్టేబుల్ కృష్ణప్రసాద్, సర్పంచ్ సరోజఅంజప్ప ,ఉపసర్పంచ్ పద్మనాగప్ప,మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రంగప్ప, బీసీ సెల్ అధ్యక్షులు పాలెం నరసింహం, సింగల్విండో మాజీ డైరెక్టర్లు లింగప్ప, వెంకటేష్ , వార్డు సభ్యులు, మరియు గ్రామపెద్దలు టి.అంజప్ప, శిల్పి వెంకట య్య, గొల్ల లచ్చప్ప, తయప్ప, కొండయ్య,సిర్పే శ్రీను, చింతుర్ వెంకటయ్య మరియు గ్రామ యువకులు సీసీ కెమెరాలా నిర్వాహ కుడు రాజు ఆధ్వర్యములో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో వివిధ రాజకీయ పార్టీల నాయకు లు గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు గ్రామములో సీసీ కెమెరాల ఏర్పాటు అవశ్యకత గురించి చర్చించి అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు పలువురు స్వచ్ఛందంగా విరాళాలు అందించడానికి ముందుకు వచ్చారు సీసీ కెమెరాలా ఏర్పాట్లు చేయ డానికి సీసీ కెమెరా రాజుకి అడ్వాన్స్ గా 20.000 రూపాయలా నగదు అందజేశారు గ్రామ భద్రత కోసం గ్రామస్థులంతా ఐక్యంగా ముందుకు రావడం పై గ్రామా పాలక వర్గం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం గ్రామస్తులు ముందుకు రావడం హర్షణీయమన్నారు.ఒక్క సి సి కెమెరా వంద మంది పోలీసులకు సమానం అని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ గ్రామ పాలకవర్గం, పోలీస్ శాఖ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ఐఎంఏ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

వైద్యుల ఐక్యతే సంఘ బలం-నూతన అధ్యక్షుడు ప్రవీణ్...వెల్లడి



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,నవంబర్(లోకల్ గైడ్ న్యూస్):ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వరంగల్ శాఖ 2026-27 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం వరంగల్ నగరంలోని ఐఎంఏ హాల్‌లో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు డా. కిషన్, యాక్షన్ కమిటీ చైర్మన్ డా.రవీందర్ రెడ్డి,విజయ్ చందర్ రెడ్డి, కాళీ ప్రసాద్ రావు,మల్లేశం,కస్తూరి ప్రమీల,పిల్లి సాంబశివరావు లతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ ప్రస్తుత అధ్యక్షుడు డా. మన్మోహన్ రాజు నుంచి అధ్యక్ష మెడల్ ను స్వీకరించారు.అనంతరం నూతన కార్యవర్గం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.2026-27 సంవత్సరానికి ఐఎంఏ ప్రెసిడెంట్ గా డా. ప్రవీణ్ తో పాటు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డాక్టర్.ప్రవీణ్ మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి, వైద్య వృత్తి గౌరవాన్ని కాపాడటానికి అందరం కలిసి పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైద్యులు, సీనియర్ వైద్యులు, జూనియర్ డాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

దేశ సమగ్రత, సమైక్యతకు ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయం

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 19: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ జయంతి వేడుకలను గురువారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మా ట్లాడుతూ.. దేశ సమగ్రత, సమైక్యత, ఐక్యత కోసం ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలు, చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అ న్నారు. ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, సర్పంచ్ మండ్లి రాములు, సింగిల్ విండో డైరెక్టర్ కాలే మల్లయ్య, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, గాజుల లక్ష్మయ్య, పులికంటి మైసయ్య, పూసల సత్యం, మల్లేష్ నాయక్, రహీం, వెంకటేష్ నరసింహా, జైపాల్, ఎంగలి ప్రసాద్, అబ్దుల్ అలీమ్, జంతుక అశోక్, నాజర్, దేవరశెట్టి మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా భరోసా

పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలి

మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ పిలుపు



లోకల్ గైడ్ఆమనగల్లు, నవంబర్ 19 : ఆపద సమయంలో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ పిలుపునిచ్చారు.గురువారం ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమానులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. గ్రామస్థాయిలో, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో పథకం అమలుకు వచ్చే అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం ప్రయోజనం అందేలా కృషి చేయాలని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేసి, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పత్య నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, పార్టీ సీనియర్ నాయకుడు ఖలీల్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, మల్లేష్ నాయక్, మహేష్, వెంకటేష్, అబ్దుల్ అలీమ్, శ్రీను, ఖండే సాయి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ర్యాంకింగ్స్‌లో ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలకు23వ స్థానం

శతాబ్ది ఉత్సవాల వేళ మరో ప్రతిష్ఠాత్మక జాతీయ గుర్తింపు





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్19(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ,కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల జాతీయ స్థాయిలో మరో విశిష్ట గుర్తింపును సాధించడం పట్ల విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాత్మక ఎడ్యుకేషన్ వరల్డ్ భారత ఉన్నత విద్యా సంస్థల ర్యాంకింగ్స్ 2026--27లో దేశవ్యాప్తంగా ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాలల విభాగంలో 23వ స్థానాన్ని సాధించడం విశ్వవిద్యాలయానికి, ఉత్తర తెలంగాణ విద్యారంగానికి గర్వకారణమని పేర్కొన్నారు. మొత్తం 700 మార్కులకు గాను 462 మార్కులు సాధించడం కళాశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు.కళాశాల 2023లో 23వ స్థానం, 2024లో 23వ స్థానం, 2025లో 25వ స్థానం సాధించగా, 2026--27లో తిరిగి 23వ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యాసంస్థల్లో ఈ విభాగంలో అత్యున్నత స్థానాన్ని సాధించడం ప్రత్యేక గుర్తింపుగా నిలిచిందని పేర్కొన్నారు.నాణ్యమైన బోధన, అధ్యాపకుల పరిశోధనాత్మక కృషి, నూతన పాఠ్యప్రణాళికలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు అవసరమైన శిక్షణతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలు కళాశాల ప్రగతికి దోహదపడుతున్నాయని ఉపకులపతి తెలిపారు. అధ్యాపకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా పత్రాలు ప్రచురిస్తూ ఉన్నత విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్నారని అభినందించారు. 1927 ఆగస్టు 27న స్థాపించబడిన కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల 2027 ఆగస్టు 27నాటికి వందేళ్ల పూర్తి చేసుకోనుందని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల వేళ జాతీయ స్థాయిలో 23వ స్థానం సాధించడం కళాశాల చరిత్రలో మరో గర్వకారణమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, ఉపకులపతి అందించిన అభినందనలు అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్నిస్తాయని, ఈ జాతీయ గుర్తింపు కళాశాల సమిష్టి కృషికి దక్కిన గౌరవమని అన్నారు.ఈ కార్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకుర్తి రాంరెడ్డి

బాల్యానికి భద్రత.. భవిష్యత్తుకు భరోసా.. సీడీపీవో ఉమా సందేశం!

కారేపల్లి మోడల్ స్కూల్‌లో బాలల హక్కులు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన



కారేపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): బాలల భద్రత, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో కె.ఉమా అన్నారు. బాలల హక్కులపై అవగాహన కార్యక్రమంలో భాగంగా కారేపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఉమా మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బాలల అక్రమ రవాణా, లైంగిక వేధింపుల వంటి సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆపదలో ఉన్న పిల్లల సహాయం కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్ఐ రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జి.కృష్ణకుమారి, సత్యశీల, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు టి.విజయకుమారి, ఎస్.బేబీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

లబ్ధిదారుల నమోదు

తొలిరోజు 12వ వార్డు ప్రజలకు మున్సిపల్ కార్యాలయంలో అవకాశం

అవసరమైన పత్రాలతో ఉదయం 10:45 గంటలకు హాజరుకావాలి

మున్సిపల్ కమిషనర్ ఎన్. రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 19 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లబ్ధిదారుల నమోదు ప్రక్రియ ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం (నవంబర్ 20) నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10:45 గంటలకు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్. రాఘవేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అర్హులైన కుటుంబాలకు దశలవారీగా నమోదు ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తొలిరోజు 12వ వార్డు ప్రజలకు మున్సిపల్ కార్యాలయంలో నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తీసుకురావాల్సిన పత్రాలు ఇవే.. బీమా చేయించుకోవాల్సిన కుటుంబ పెద్ద (హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీ) తమ రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు మొబైల్ ఫోన్ నంబర్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కమిషనర్ సూచించారు. ప్రస్తుతం రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాలకు తదుపరి దశలో నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు చెందిన అర్హులైన కుటుంబాలకు విడతలవారీగా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వార్డుకు కేటాయించిన తేదీల్లో అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎన్. రాఘవేందర్ రెడ్డి కోరారు.

చదివిన బడి రుణం తీర్చుకున్న రాజేష్..

60 మంది విద్యార్థులకు కానుకలు!

మాదారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల వితరణ..

అభినందించిన సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్





కారేపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): తాను చదువుకున్న పాఠశాలను మరువకుండా విద్యార్థుల సంక్షేమం కోసం భూక్య రాజేష్, సంగీత దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న సుమారు 60 మంది విద్యార్థులకు నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులను వితరణగా అందజేశారు. మాదారం గ్రామంలో ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేసిన రాజేష్ ప్రస్తుతం సింగరేణి కాలరీస్‌లో ఉద్యోగం చేస్తున్నారు. తాను విద్యనభ్యసించిన పాఠశాల పట్ల ఉన్న అనుబంధంతో విద్యార్థులకు తనవంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కానుకలను అందించారు. సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా నరేష్ రాజేష్, సంగీత దంపతులను అభినందిస్తూ, చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాగంటి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి విజయ్, గూగులోతు దేవుల అచ్చి, వార్డు మెంబర్ నర్సింగ్, గూగులోతు వెంకట సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

78వ ఎస్.జి.ఎఫ్ అండర్-14అండర్-17 స్కూల్ గేమ్స్ ప్రారంభం

హన్మకొండ నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి...వెల్లడి





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్19 (లోకల్ గైడ్ న్యూస్) : 78వ ఎస్.జి.ఎఫ్ అండర్-14 అండర్-17 స్కూల్ గేమ్స్ పోటీలను హన్మకొండ నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఉన్న విధ్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ క్రిడల్లో బాలికలు ఎక్కువమంది పాల్గొనడం సంతోశంగ ఉందని అన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, యువ క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా ఉపాధ్యాయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్రీడాకారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి

ప్రపంచంలోనే భారత ప్రజాస్వామ్యం అత్యున్నతమైనది

అద్వైత యూత్ పార్లమెంట్ 2026 ప్రారంభం

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మేయర్, యాదగిరి సునీల్ రావు





కరీంనగర్ నవంబర్ 19 లోకల్ గైడ్ ప్రతినిధి : విద్యార్థులు నిత్యం వార్తాపత్రికలు చదవాలి, చట్టసభల కార్యకలాపాలు చూడాలని, ఉన్నత చదువులు చదివిన యువత క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పుడే దేశ రాజకీయ వ్యవస్థలో పెను మార్పులు సాధ్యమవుతాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మేయర్, ప్రస్తుత నగర డివ్యూటీ మే యర్ యాదగిరి సునీల్ రావు పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పార్లమెంటరీ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని, నిత్యం వార్తాపత్రికలు చదువుతూ, పార్లమెంట్ మరియు అసెంబ్లీ సమావేశాలను వీక్షిస్తూ సమకాలీన రాజకీయాలపై పట్టు సాధించాలని సూచించారు.గురువారం కరీంనగర్‌లోని త్రిధ హోటల్‌లో అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అద్వైత యూత్ పార్లమెంట్ 2026' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివేకానంద విద్యాసంస్థల చైర్మన్, కార్పొరేటర్ సొగాని కొమరయ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు, ఎంపీల వేషధారణలో విద్యార్థులు నిర్వహించిన చర్చలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ 6 సార్లు కార్పొరేటర్‌గా, మేయర్‌గా, ప్రస్తుతం డిప్యూటీ మేయర్‌గా ప్రజాసేవ చేస్తున్నానని తెలిపారు. పొరుగు దేశాల్లో సైనిక పాలన, నియంతృత్వ పోకడలు, అస్థిర ప్రభుత్వాలు కనిపిస్తుంటే.. 148 కోట్ల జనాభా కలిగిన మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్యం బలంగా ఉందని, ఇంతటి గొప్ప దేశంలో పౌరుడిగా పుట్టడం అదృష్టమని పేర్కొన్నారు. గత 12 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ బలమైన నాయకత్వంలో భారత్‌కు ప్రపంచవ్యాప్తంగా అరుదైన గౌరవం దక్కుతోందని, 35 దేశాలు ప్రధానికి అత్యున్నత పురస్కారాలు అందించడం దేశానికి దక్కిన గౌరవమని కొనియాడారు. చిన్న వయసులోనే విద్యార్థులకు చట్టసభల పనితీరుపై అవగాహన కల్పిస్తున్న అద్వైత స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్19 (లోకల్ గైడ్ న్యూస్) : ముగ్గురు నిందితుల అరెస్ట్, నలుగురు బాలురు అదుపులోకి రూ.18.44 లక్షల విలువైన 84 విద్యుత్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన వాహనాలు స్వాధీనం వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ నీటి మోటార్లను అపహరిస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను నర్సంపేట పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, మరో నలుగురు బాలురను (జజూ) అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు రూ.18,44,800 విలువైన 84 విద్యుత్ నీటి మోటార్లతో పాటు, దొంగతనాలకు ఉపయోగించిన నాలుగు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.గురువారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో నర్సంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ రాజన్ బాబు తన సిబ్బందితో కలిసి రాజుపేట క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక ట్రాలీ ఆటో, ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఏడుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వరంగల్ జజూ పోలీసుల సహకారంతో విచారించగా, నిందితులు ణజీ ఆపరేటర్లుగా, స్టేజ్ డెకరేషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు వెల్లడైంది. జల్సాలకు అలవాటుపడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ నర్సంపేట,నల్లబెల్లి, దుగ్గొండి, చెన్నారావుపేట, ఖానాపూర్, నెక్కొండ, ములుగు మండలాల పరిధిలోని శివారు గ్రామాల్లో వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ నీటి మోటార్లను దొంగిలిస్తున్నట్లు విచారణలో అంగీకరించారు. దొంగిలించిన మోటార్లను విక్రయించేందుకు రాజుపేట గ్రామ శివారులోని చెట్ల పొదల్లో దాచిపెట్టినట్లు నిందితులు వెల్లడించడంతో పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 84 విద్యుత్ నీటి మోటార్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన ప్రధాన నిందితులు:1). హంస ప్రశాంత్ (27) 2). అన్న శివప్రసాద్ (22)3). ఎస్.కె. దస్తగిరి అలియాస్ షైర్ (20)వీరితో పాటు మరో నలుగురు బాలురను (జజూ) అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు:1). 84 విద్యుత్ నీటి మోటార్లు --విలువ సుమారు. రూ.18,44,800. 2). ట్రాలీ ఆటో --13). ప్యాసింజర్ ఆటో --1 4). పల్సర్ మోటార్ సైకిల్ --1.5). షైన్ మోటార్ సైకిల్ --1రైతులకు పోలీసుల సూచన:రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సూచించారు. గ్రామ శివారు ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినా, మోటార్ల దొంగతనాలు జరిగినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. దొంగతనాల నివారణకు పోలీసులకు సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఈస్ట్ జోన్ డిసిపి నగదు రివార్డులను అందజేశారు,ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీబీ రవీందర్ రెడ్డి, నర్సంపేట ఇన్స్పెక్టర్ ముస్కా శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ రాజన్ బాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు హరికృష్ణ, రాఘవేందర్రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఖ



బాలల రక్షణపై మాట్లాడు, చెప్పు, కాపాడు

జడ్జి సాయి మనోజ్ కుమార్



నారాయణపేట నవంబర్ 17:"సురక్షిత్ బచ్‌పన్ అభియాన్" లో భాగంగా నాల్గవ రోజు గురువారం "బోలో, బతావో, బచావో" అంశంపై నారాయణపేట కృష్ణ గోకులం హై స్కూల్,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి సాయి మనోజ్ కుమార్ మాట్లా డుతూ ఒక మాట చెప్పడం వల్ల ఒక బాల్యం రక్షించబ డుతుందన్నారు. భయంతో మౌనంగా ఉండటం కాదు, ధైర్యంగా మాట్లాడటమే రక్షణకు మొదటి మెట్టు అని అన్నారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ అంటే ఏమిటో గుర్తించాలి. మీకు నచ్చని స్పర్శ జరిగినా, ఎవరైనా భయపెట్టినా, అసభ్యంగా మాట్లాడినా వెంటనే బోలో అన్నారు. ఆ తర్వాత మీ అమ్మకు, నాన్నకు, టీచర్ కి, లేక చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి బతా వో అన్నారు. అలా చెబితేనే మనం మిమ్మల్ని బచావో చేయగలుగుతామని తెలి పారు.చైల్డ్ డిపార్ట్మెంట్ నుంచి తిరుపతయ్య సాఖీ సెంటర్ చంద్ర కల మాట్లా డుతూ మహిళా భద్రత చైతన్యం పై మాట్లాడుతూ మహిళల రక్షణ కేవలం ప్రభుత్వం లేదా పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి ఈ విషయంలో భాగస్వాము లు కావాలన్నారు. మన ఇంట్లో ఉండే ఆడపిల్లలకు ధైర్యాన్ని ఇవ్వాలి, మగపి ల్లలకు తోటివారిని గౌరవిం చడం నేర్పించాలి. అప్పుడే ఈ "బోలో, బతావో, బచావో" అనే నినాదం నిజమైన విజయాన్ని అందుకుంటుంది అన్నారు. పిల్లలందరూ నిలబడి బిగ్గరగా చెప్పండి – "నేను భయపడను... నేను చెప్తాను.. నా స్నేహితులని కాపాడుతాను... బోలో, బటావో, బచావో... నేను భయపడను. నేను మాట్లాడతాను. నేను నా స్నేహితులను రక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవ శ్రీ బి. సాయి మనోజ్ గారు, ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ సంగీత, చైల్డ్ డిపార్ట్మెంట్ అనిత, సఖి సెంటర్ చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పార లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఇసుక మాఫియా కు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ కు బిజెపి రాష్ట్ర నేత కొండయ్య వినతి



అంనారాయణపేట నవంబర్ 17:మక్తల్ నియోజక వర్గంలో ఇసుక దోపిడీకి అడ్డుకట్ట వేసి ఇసుక మాఫి యా పై , వారికి సహకరి స్తున్న పోలీస్, రెవెన్యూ అధికారులపై విచారణ జరిపించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు, ఎక్స్ ఎంపిపి కొండయ్య జిల్లా కలెక్టర్ ప్రియాంక ను కలిసి విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజు నారాయ ణపేట జిల్లా కలెక్టరేట్‌లో బి. కొండయ్య జిల్లా కలెక్టర్ ప్రియాంక ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మక్తల్ నియో జకవర్గంలో జరుగుతున్న అక్రమ ఇసుక దోపిడీ, రవాణా వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాల్లో పట్టపగలు అనుమతుల పేరుతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనీ రాత్రి వేళల్లో కూడా అడ్డూ అదు పు లేకుండా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్న విషయాన్ని వివరించారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన బాధ్యత ఉండగా, ప్రభుత్వ సహజ సంపద అక్రమంగా దోపిడీకి గురవుతుంటే సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ వ్యవహా రాన్ని అరికట్టాల్సిన బాధ్య త కలిగిన మంత్రి కూడా మౌనంగా ఉండటంపై తన ఆందోళనను వ్యక్తం చేశా రు.అక్రమ ఇసుక రవాణాపై సమగ్ర విచారణ జరిపించి, దోపిడీకి పాల్పడుతున్న వారితో పాటు విధుల్లో నిర్ల క్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కొండయ్య జిల్లా కలెక్టర్ని కోరారు.ప్రభుత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యత అధికారులది. అక్రమ దోపిడీని అడ్డుకోవాల్సిన బాధ్యత పాలకులది. ప్రజా సంపదను కొల్లగొడుతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే ఉండకూడదని ఆయన కలెక్టర్ దృష్టి కి తెచ్చారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

ప్రజా పాలనలోనే పేదోడి సొంతింటి కల సాకారం



నారాయణపేట నవంబర్ 19 : కాంగ్రెస్ ప్రజా పాలనలోనే పేదోడి సొంతింటి కళ సాకారం అవుతున్నదని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి అన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నారాయణపేట మండలంలోని బోయిన్పల్లి తాండ గ్రామంలో ఇందిర మ్మ నూతన ఇంటి గృహప్ర వేశంలో సదాశివ రెడ్డి, మండల ప్రెసిడెంట్ కోట్ల రవీందర్ రెడ్డి, బోయిన్పల్లి తాండ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ పాల్గొని లబ్ధిదారు లకు అభినందనలు తెలి పారు.ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి గ్రామ నాయ కులు వెంకటయ్య రాము లు సీనియర్ నాయకులు రామచందర్ గౌడ్, పంచా యతీ సెక్రెటరీ గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.


వార్డు అభివృద్ధికి సహక రిస్తున్న మంత్రి కి కౌన్సిలర్ శ్రీహరి కి కృతజ్ఞతలు



నారాయణపేట నవంబర్ 19:మక్తల్ మున్సిపాలిటీ 7వార్డులోని ప్రధాన రహదా రి నిర్మాణం పూర్తి చేసి ఇటీవలే ప్రారంభించడం, అయ్యప్ప స్వామి షెడ్డు నిర్మాణానికి సహకరించడం పట్ల 7 వ వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీవిద్య నీలగౌడ్ దంపతులు గురువారం ఉదయం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు,అదే సమయం లో వార్డులో ఇంకా ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు.వార్డులో ప్రజ లు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను వివరించా రు.సమస్యలను విన్న మంత్రి సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కా రానికి కృషి చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి: కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

13వ వార్డు అధ్యక్షులు గా చెవగొని వెంకటేశం గౌడ్



చౌటుప్పల్ నవంబర్ 19 (లోకల్ గైడ్) : చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 13 , 14 వార్డులలో వార్డు, బూత్ అధ్యక్షులను ఎన్నిక గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికలో 13వ వార్డు అధ్యక్షునిగా చేవగొని వెంకటేష్ గౌడ్ ఎన్నికయ్యారు. 14వ వార్డులో బూత్ కమిటీని మాత్రమే ఎన్నుకున్నారు. నూతన సారథులకు మున్సిపల్ అధ్యక్షుడు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని నూతన సారథుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి యాదవ్, 14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, కో-ఆప్షన్ మెంబర్ సందగల విజయ సతీష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, రామాలయం ధర్మకర్త వర్మల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శులు ఇప్ప వెంకటేష్, ఎర్రగొని లింగస్వామి యాదవ్, ఉపాధ్యక్షులు బండమీది మల్లేష్,. పట్టణ కాంగ్రెస్ నాయకులు తోర్పునూరి నరసింహ గౌడ్, మొగుదల రాములు, గుయ్యాని జంగయ్య, కోడి కృష్ణ, తూర్పునూరి రవి, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి,

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబర్ 19 (లోకల్ గైడ్) : భువనగిరి పట్టణం కేంద్రం లో మాజీ ప్రధానమంత్రి, దివంగత నేత ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరిలోని ఏరియా హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ మహిళలకు, పేదలకు ఎంతో స్ఫూర్తిదాయకమైన నాయకురాలని అన్నారు. దేశాన్ని ముందుకు నడిపించడంలో ఆమె చూపిన ధైర్యం, నాయకత్వం ప్రతి మహిళకు ఆదర్శమని చెప్పారు. ఇందిరమ్మ చూపిన మార్గంలో భువనగిరి పట్టణ అభివృద్ధి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశం కోసం చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. పేదల సంక్షేమం కోసం, దేశ సమగ్రత కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ దేశానికి ఆదర్శమని చెప్పారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆ స్ఫూర్తితో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి అబ్జర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, పట్టణ కౌన్సిలర్లు సుమయ్య, తభసుమ్, షఫీక్ అహ్మద్, గంజి శ్రీవాణి, ఎండీ బురాన్, బెండే లాలరాజ్, గుర్రాల శ్రీను, పడిగేలా ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ మండలంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి) : భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. భారత రాజకీయ చరిత్రలో ఇందిరా గాంధీ తనదైన ముద్ర వేశారని, పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత, దేశ అభివృద్ధి కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఆమె చేసిన త్యాగం, కృషి చిరస్మరణీయమని, ఆమె చూపిన ధైర్యం, నాయకత్వ పటిమ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కం అశోక్ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు. నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా ఉంటూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, మహదేవపూర్ సర్పంచ్ హసీనా బాను, మాజీ ఎంపీపీ రాణిబాయి, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, ప్యాక్స్ మాజీ చైర్మన్ వామనరావు, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడల శ్రీనివాస్, అంబటిపల్లి మాజీ సర్పంచ్ విలాసరావు, దేవస్థానం డైరెక్టర్లు దొడ్ల అశోక్, కుంభం పద్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామకృష్ణ, ఇర్షాద్, బెగ్గూర్ సర్పంచ్ ఆకుల రాజయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బందేల సత్తక్క, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాపు, మైనార్టీ నాయకులు అస్రార్ ఖురేషి, ఎజాజ్, నాయకులు కోట సమ్మయ్య, బుర్రి శివరాజ్, అయిత తిరుపతి రెడ్డి, వరప్రసాద్, దాగం సంతోష్, తడకల జగదీష్, రాఘవేంద్ర, కురతోట సుధాకర్, వార్డు సభ్యులు గద్దం స్వామి, మహమ్మద్, హరీష్, నయీమ్, నల్లభుగా సమ్మయ్య, రాజమౌళి, చిప్ప జయంత్, కల్వ గంగయ్య, కుమ్మరి లక్ష్మయ్య, సోమనపల్లి ప్రభాకర్, సుద్దాల తిరుపతి, పేట వెంకటేష్, సమ్మయ్య, రాజు కుమార్, లచ్చయ్య, కుమ్మరి మల్లేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పార్లమెంట్ అక్కుపై... చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



నారాయణపేట నవంబర్ 17 : మాగనూరు మండల కేంద్రంలో సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పార్లమెంట్ అక్కుపై చలో ఢిల్లీ డిసెం బర్ 1 2 3 తేదీల్లో చలో ఢిల్లీ పోస్టర్ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ గోవింద్ రాజ్ ,జిల్లా నాయకులు భరత్ కుమార్, జిల్లా పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం అధికారంలో 14 సంవత్సరాలు అయినప్ప టికీ నేటికీ సమస్త కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభు త్వం నిరంకుశ విధానాలకు నిదర్శనమని విమర్శించా రు. కార్మికులను కట్టు బాని సత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై, కనీస వేతనం రూ. 42 వేలు, కనీ స పెన్షన్ పెంపు, స్కీం వర్క ర్లను కార్మికులుగా గుర్తింపు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్ మరియు సమస్త కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 2026 డిసెంబర్ 1 నుండి 3 వరకు ఢిల్లీ పార్ల మెంటుకు కదిలి రావాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్మిక వర్గా నికి పిలుపునిచ్చారు. స్వతంత్రం వచ్చి 79 సంవ త్సరాలు పూర్తయిన కార్మి కుల వేతనాలు, ఆదాయం, పెన్షన్ లో ఎదుగు, బొదుగు లేదు మన శ్రమ తో సృష్టిం చిన సంపదలను పోగేసు కొని యజమానులు కుబే రులవుతున్నారన్నారు. పాలకవర్గాల ప్రయోజనా లుగా మారాయి. మనకు ఏ రంగంలో చూసిన ఆదాని, అంబానీ, టాటా, బిర్లా మిట్టల్ లు పాలకవర్గాల ప్రతినిధులుగా ప్రత్యక్షమ వుతున్నారు. రాజ్యాంగం. రాజ్యాంగబద్ధంగా ఏర్పడ్డ స్వయం ప్రతిపత్తి గల సంస్థ లను తమ జేబు సంస్థ లుగా మార్చుకుంటు న్నారన్నారు. కార్మిక ప్రజాస్వామ్య హక్కులపై నిర్బంధం ప్రయోగిస్తు న్నారు. మోడీ ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను అమల్లోకి తెచ్చి కనీస వేతనాన్ని మరింతగా దిగజార్చింది. 8 గంటల పని విధానానికి మంగళం పాడిందన్నారు. ఉద్యోగ భద్రత కాల రాసింది. సమ్మె చేయకుండా అటంకాలు విధించింది. కోట్లాదిమంది కార్మికులను కార్మిక చట్టాల పరిధిలోకి రాకుండా వెలప లికి నెట్టిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం కూడా కార్మిక హక్కు లను, సమస్యలు పరిష్క రించడంలో బిజెపి అడుగు జాడల్లో నడుస్తున్నదన్నా రు. నాలుగు లేబర్ కోడులను వ్యతిరేకించ కుండా వాటికి రూల్స్ రూపొందించి అమలు చేయాలని పూనుకు న్నదన్నారు. ఈ కార్యక్ర మంలో ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పెద్దింటి నరసింహులు కోశాధికారి కొన్నింటిరాము సహకార దర్శి పసులసా యిబన్న పుంజనూర్ బాలు పుంజనూర్ రాజు మహదే వ్ రాఘవేంద్ర గజ్జి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రోత్సాహంతో రేగులగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం.. సర్పంచ్ మోతి వీరస్వామి చొరవ!

రెండో విడతలో 13 ఇళ్ల మంజూరు.. జిల్లా కాంగ్రెస్ నాయకులు, దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య చేతుల మీదుగా భూమిపూజ



కారేపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్) : వైరా నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అందిస్తున్న ప్రోత్సాహంతో సింగరేణి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగుతున్నాయి. ఎమ్మెల్యే సూచనలు, సహకారంతో రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గ్రామ సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి శ్రీకారం చుట్టారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్యతో కలిసి లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించారు. రెండో విడతలో రేగులగూడెం గ్రామపంచాయతీకి మొత్తం 13 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. చీమలవారిగూడెంలో లబ్ధిదారులు బర్మావత్ అశ్విని, రఘు దంపతులతో కలిసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రోత్సాహంతో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని, రెండో విడతలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులందరూ వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈసం రవికుమార్, గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు చెవుల కళావతి, చీమల సర్వయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మధ్యబోయిన కోటయ్య, చెవుల భద్రయ్య, మధ్యబోయిన వెంకట నరసయ్య, బర్మావత్ శరీరం, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గాదేపాడులో ఆరోగ్య పరిరక్షణ..

గ్రామ పరిశుభ్రతకు సర్పంచ్ రంజిత్ కుమార్ పెద్దపీట!

ప్రతి వారం ఉచిత వైద్య శిబిరం..

బీపీ, షుగర్ పరీక్షలు, మందుల పంపిణీతో పాటు పరిశుభ్రతపై అవగాహన



కారేపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలం గాదేపాడు గ్రామపంచాయతీలో ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు గ్రామ పరిశుభ్రతకు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా మాణిక్యారం పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రతి వారం నిర్వహించే వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం-1 వాంకుడోత్ కల్పన, ఏఎన్ఎం-2 భూక్య సుజాత, ఆశా వర్కర్ భూక్య సరోజిని పాల్గొని వైద్య సేవలు అందించారు.

సైబర్ సెక్యూరిటీపై గీతంలో ఐదు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం

భారత ప్రభుత్వ నిధులు.. ఐఐటీ రూర్కీ సహకారంతో నవంబర్ 23 నుంచి నిర్వహణ

పఠాన్ చేరు, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జాతీయ సైబర్ సెక్యూరిటీ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధ్యాపకులు, పరిశోధకులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఐదు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని నిర్వహించనుంది. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిధులు, ఐఐటీ రూర్కీ సహకారంతో నవంబర్ 23 నుంచి 27వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 'సైబర్ సెక్యూరిటీ కోసం పోస్ట్-క్వాంటం క్రిప్టోగ్రఫీ, ప్రామాణీకరణ, కృత్రిమ మేధస్సు' అనే అంశంపై శిక్షణ ఇవ్వనున్నారు. 5జీ, 6జీ నెట్వర్కులు, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, క్వాంటం కంప్యూటింగ్ వల్ల ఎదురయ్యే భద్రతా సవాళ్లను పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. క్వాంటం-నిరోధక క్రిప్టోగ్రాఫిక్ అల్గారిథంలు, సురక్షిత కమ్యూనికేషన్, వైర్లెస్ ప్రామాణీకరణ, ఏఐ ఆధారిత ముప్పుల గుర్తింపు, మాల్వేర్ గుర్తింపు వంటి కీలక అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ రూర్కీకి చెందిన డాక్టర్ రాఘవేంద్ర సింగ్ రోహిత్, ప్రొఫెసర్ మనోజ్ మిశ్రా, ప్రొఫెసర్ సుగతా గంగోపాధ్యాయ, ఐఐటీ జమ్ముకు చెందిన డాక్టర్ భూపేంద్ర సింగ్, ఐఐటీ వారణాసికి చెందిన డాక్టర్ అవనీష్ కుమార్ యాదవ్ తదితరులు నిపుణులుగా పాల్గొంటారు. ఏఐసీటీఈ, యూజీసీ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో కంప్యూటర్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. నిర్ణీత హాజరు, మూల్యాంకనం, ప్రాయోగిక శిక్షణ పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేస్తారు. ఆసక్తి గలవారు పేర్ల నమోదు, ఇతర వివరాల కోసం డాక్టర్ సహన డి.ఎస్.ను 988 695 7788 నంబరులో లేదా ఇంఫో@గీతం.ఎదు ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని విశ్వవిద్యాలయం సూచించింది.

నరేందర్ సాగర్ కు ఘన సన్మానం



కృష్ణ నవంబర్ 19: బిజెపి కార్మిక విభాగం రాష్ట్ర కార్య వర్గ సభ్యులుగా ఎన్నికైన నరేందర్ సాగర్ ను కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో గ్రామ యువత గురువారం ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా గ్రామ యువత ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. అనం తరం నరేందర్ సాగర్ మాట్లాడుతూ, తనపై అభిమానంతో ఘనంగా సన్మానించిన హిందూపూర్ గ్రామ యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిజెపి కార్మిక విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తనకు దక్కిన ఈ గౌరవం లో గ్రామస్తులందరి ఆశీ స్సులు ఉన్నాయని అన్నా రు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడు తానని, కార్మికుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, బిజెపి కార్యక ర్తలు, గ్రామ పెద్దలు పాల్గొ న్నారు.

నేరడుగం లో మెగా న్యాయ సహాయ క్లినిక్ ప్రారంబించినజడ్జి వింధ్య నాయక్.



నారాయణపేట నవంబర్ 19 : ఎన్ ఎస్ ఎల్ ఏ న్యూఢిల్లీ,టి ఎస్ ఎల్ ఏ హైదరాబాద్ ఆదేశాల మేరకు డి ఎస్ ఎల్ ఏ నారాయణపేట ఆధ్వ ర్యంలో గురువారం మాగ నూర్ మండలం నేరడుగం గ్రామంలో 60 రోజుల మెగా డ్రైవ్ గ్రామ న్యాయ సహా య క్లినిక్ ను సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ వింధ్యా నాయ క్ మాట్లాడుతు 60 రోజుల షెడ్యూల్ గురించి అందరికీ వివరించారు. ఈ 60 రోజు ల్లో గ్రామంలో ఒక్క కుటుం బం కూడా ప్రభుత్వ పథకం లేకుండా, న్యాయ సహా యం లేకుండా ఉండకూ డదనే లక్ష్యంతో ఈ మెగా డ్రైవ్ నిర్వహిస్తున్నామని అన్నారు. నేరడుగం గ్రామా న్ని మారుమూల, గ్రామీణ, సామాజిక-ఆర్థికంగా వెను కబడిన గ్రామంగా గుర్తించి ఎంపిక చేశామని, ఇక్కడ ఎక్కువగా ఎస్సీ,ఎస్టీ ప్రజ లు ఉన్నారని, అక్షరాస్యత తక్కువగా ఉందని తెలిపా రు. ఈ మెగా డ్రైవ్ కోసం 4 గురు పారా లీగల్ వాలం టీర్లను నియమించామని తెలిపారు. మీలో చాలా మందికి ఒక అనుమానం ఉంటుంది. కోర్టు అంటే డబ్బు, కోర్టు అంటే లాయర్ కి ఫీజు, కోర్టు అంటే భయం అని. ఆ భయాన్ని పోగొట్ట డానికే ఉన్నాయని హామీ ఇచ్చారు. ఈ సువర్ణ అవ కాశాన్ని ప్రతి ఒక్కరూ విని యోగించుకోవాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్, ఎంపి డి ఓ శ్రీనివా సులు, పంచాయతీ కార్య దర్శి తిమ్మప్ప, అగ్రికల్చర్ ఆఫీసర్ అనిల్ కుమార్ రెడ్డి, సర్పంచ్ వెంకటమ్మ, ఉప సర్పంచ్ రవిరాజా, పోలీస్ అధికారి మహేందర్ రెడ్డి, గ్రామస్తులు, అధికా రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయికి ఘన నివాళులు

-ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్మరణ.. పురుషుల దినోత్సవ శుభాకాంక్షలు

-మహిళా సాధికారత, సమానత్వమే సమాజ అభివృద్ధికి పునాది

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు కొండవీటి..సునీత ప్రభాకర్ రెడ్డి



సైబరాబాద్, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ పాలకులకు సింహస్వప్నంగా నిలిచి, దేశ స్వాతంత్ర్యం కోసం అసమాన ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా కొండవీటి ప్రభాకర్ రెడ్డి, చందానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, సునీత ప్రభాకర్ రెడ్డి, శేరిలింగంపల్లి మహిళా మండల అధ్యక్షురాలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యం, తెగువ, దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే స్ఫూర్తిని ఆమె పోరాటం అందించిందన్నారు. అదేవిధంగా భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆమె దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఇందిరా గాంధీ సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న పురుషులందరికీ వారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ బాధ్యతలు, సామాజిక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజ పురోగతికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. మహిళలు, పురుషులు పరస్పర గౌరవం, సహకారం, సమానత్వంతో ముందుకు సాగినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మూడు సందర్భాలు మనకు దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సమానత్వం, మానవతా విలువల ప్రాధాన్యతను గుర్తుచేస్తాయని కొండవీటి ప్రభాకర్ రెడ్డి, సునీత ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.o

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

అమీన్‌పూర్‌లో చిన్నారి కిడ్నాప్ కేసును 12 గంటల్లో ఛేదించిన పోలీసులు

-మెదక్ జిల్లాలో నిందితురాలి అరెస్ట్..

చిన్నారిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత



అమీన్‌పూర్, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నారి కిడ్నాప్ ఘటనను సైబరాబాద్ పోలీసులు కేవలం 12 గంటల్లోనే ఛేదించి, చిన్నారిని సురక్షితంగా రక్షించారు. ఈ కేసులో నిందితురాలైన గంగామణి (44)ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 18వ తేదీన మధ్యాహ్నం 1.30 గంటలకు ఎరుకల సరిత (25) అమీన్‌పూర్‌లోని తన నివాసం నుంచి తన చిన్నారి కుమార్తె అక్షిత (21 నెలలు) కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో తాను సమీపంలోని టిఫిన్ సెంటర్‌కు పనిపై వెళ్లిన సమయంలో చిన్నారి అదృశ్యమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అమీన్‌పూర్ పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. "ఐదు ప్రత్యేక బృందాలతో గాలింపు.. మెదక్‌లో నిందితురాలి పట్టివేత కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అమీన్‌పూర్, చందానగర్, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ఎస్ఓటీ బృందాలతో కలిపి మొత్తం 25 మంది పోలీసులతో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన పోలీసులకు ఓ మహిళ చిన్నారిని ఇంటి నుంచి తీసుకెళ్లినట్లు గుర్తించారు. దర్యాప్తులో నిందితురాలు మెదక్ జిల్లాకు చెందిన గంగామణిగా గుర్తించారు. మెదక్ టౌన్ పోలీసుల సహకారంతో నర్సిఖేడ్ గ్రామంలో నిందితురాలు గంగామణిని అమీన్‌పూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె చెర నుంచి చిన్నారి అక్షితను సురక్షితంగా రక్షించి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. స్థానిక పోలీసు బృందాలు, ఎస్ఓటీ సిబ్బంది సమన్వయంతో కేవలం 12 గంటల్లోనే కేసును ఛేదించడంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అమీన్‌పూర్, చందానగర్, పటాన్‌చెరు పోలీసు సిబ్బంది, ఎస్ఓటీ బృందాల కృషిని ప్రశంసించారు.

ఇబ్రహీంపట్నంలో భారీ డ్రగ్స్ ముఠా గుట్టురట్టు!

ఐదు రాష్ట్రాల పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న కింగ్‌పిన్ అబ్దుల్ మిషాల్ అరెస్ట్

మహేశ్వరం ఎస్ఓటీ, ఇబ్రహీంపట్నం పోలీసుల జాయింట్ ఆపరేషన్

కేరళకు చెందిన మరో పెడ్లర్ తారిఖ్ కూడా అదుపులోకి..

ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 (లోకల్ గైడ్) : డ్రగ్స్ అక్రమ రవాణాపై ఫ్యూచర్ సిటీ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఐదు రాష్ట్రాల పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న మోస్ట్ వాంటెడ్ డ్రగ్స్ కింగ్‌పిన్ అబ్దుల్ మిషాల్‌ను పోలీసులు ఎట్టకేలకు ఇబ్రహీంపట్నంలో అరెస్ట్ చేశారు. ఇతనితో పాటు కేరళకు చెందిన మరో డ్రగ్ పెడ్లర్ తారిఖ్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహేశ్వరం ఎస్ఓటీ, ఇబ్రహీంపట్నం పోలీసులు అత్యంత చాకచక్యంగా సంయుక్త ఆపరేషన్ నిర్వహించి ఈ ఇద్దరు డ్రగ్స్ పెడ్లర్లను పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రధాన నిందితుడు అబ్దుల్ మిషాల్, అతని అనుచరుడు తారిఖ్ చిక్కడంతో ఈ అంతర్రాష్ట్ర డ్రగ్స్ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరిన్ని కీలక వివరాలు, వీరి వెనుక ఉన్న ఇతర సూత్రధారుల పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.కాగా ఈ అరెస్టుకు సంబంధించిన పూర్తి వివరాలు, నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ పరిమాణం, అలాగే వారి నేరచరిత్రపై పోలీసు ఉన్నతాధికారులు త్వరలోనే అధికారిక ప్రకటన విడుదల చేయనున్నారు.

బుగ్గజాతర అభివృద్ధి పనులను పరిశీలించిన నాయకులు

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో రూ. 57 లక్షల నిధులు మంజూరు

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచన



ఇబ్రహీంపట్నం,మంచాల్, నవంబర్ 19 (లోకల్ గైడ్) : ఈ నెల 24వ తేదీ (పౌర్ణమి) నుండి ప్రారంభం కానున్న శ్రీ ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర (బుగ్గ జాతర) ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రభుత్వం రూ. 57 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో ఆలయ పరిసరాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంజూరైన నిధులలో రూ. 25 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు, రూ. 25 లక్షలతో చేపట్టిన అతిథి గృహ నిర్మాణ పనులు, మరియు రూ. 7 లక్షలతో కొనసాగుతున్న వాటర్ వర్క్స్ (తాగునీటి) పనుల పురోగతిని వారు అడిగి తెలుసుకున్నారు. జాతర ప్రారంభమయ్యే నాటికి పనులన్నింటినీ నాణ్యతతో పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంచాల్ మండల పీఏసీఎస్ చైర్మన్ వెదిరె హనుమంతు రెడ్డి, బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అనంగల్ల యాదయ్య, ఆరుట్ల గ్రామ సర్పంచ్ శోభ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావలి బుగ్గరాములు, చెన్నారెడ్డిగూడ మాజీ సర్పంచ్ చీమల జంగయ్య యాదవ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సజ్జిన్ ఇమ్రాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మానిపాటి వెంకటేష్, పాండాల శ్రీనివాస్ గౌడ్, నూకం శేఖర్, ప్రజాగళం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి.. పురుషుల దినోత్సవ శుభాకాంక్షలు

-స్వాతంత్ర్య పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యసాహసాలు చిరస్మరణీయం

-సమాజ నిర్మాణంలో పురుషుల పాత్ర కీలకం.. వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్



శేరిలింగంపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): స్వాతంత్ర్య సమరయోధురాలు వీరనారి రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి, అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రక్షణ సేన ఉమ్మడి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ప్రత్యేక సందేశం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. బ్రిటిష్ పాలకులపై ధైర్యసాహసాలతో పోరాడి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరనారి లక్ష్మీబాయి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. చిన్న వయసులోనే అపారమైన ధైర్యాన్ని ప్రదర్శించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆమె త్యాగం, తెగువ, పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జీవితం గొప్ప ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేశం, సమాజం పట్ల బాధ్యతతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా పురుషులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ వ్యవస్థలోనే కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాల అభివృద్ధిలో పురుషులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ సమాజ పురోగతికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు సమాన గౌరవం, అవకాశాలు కల్పిస్తూ పురుషులు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే సమాజంలో సమానత్వం, ఐక్యత సాధ్యమవుతాయని తెలిపారు. యువతలో దేశభక్తి, సామాజిక స్పృహ, సేవాభావం పెంపొందించాలని వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆకాంక్షించారు.

మనిషి, జంతువు, పర్యావరణం ఒకదానితో ఒకటి ముడిపడి ఉంది

- ఏపిహెచ్ వీ అధ్యక్షులు, ప్రొఫెసర్ శుభాశి స్ బాటబ్యాల్.

రాజేంద్ర నగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఘనంగా ఏపి హెచ్ వీ ద్వైవార్షిక సదస్సు





రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): మనిషి, జంతువు, పర్యావరణంతో ఒకదానితో ఒకటి ముడిపడి ఉందని ఏపీ హెచ్ వీ అధ్యక్షులు ప్రొఫెసర్ శుభాశిస్ అన్నారు. గురువారం పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం (పీవీఎన్ఆర్టీవీయూ), అసోసియేషన్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ వెటర్నేరియన్స్ (ఏపీహెచ్‌వీ) సంయుక్త ఆధ్వర్యంలో "ది వన్ హెల్త్ సినాప్స్, మాలిక్యులర్ టు మ్యాక్రోఎకలాజికల్: ఫ్రమ్ విజన్ టు ఇంప్లిమెంటేషన్ ఫర్ అవర్ ప్లానెటరీ రెసిలియెన్స్" అనే అంశంపై ఏపీహెచ్‌వీ 17వ ద్వైవార్షిక సదస్సు, అంతర్జాతీయ సింపోజియం రెండు రోజులు సదస్సు అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియం (పీజేటీఏయూ), రాజేంద్రనగర్ లో ఎంతో ఘనంగా ప్రారంభం ఐయ్యింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనిషి, జంతువు, పర్యావరణం --- ఈ మూడింటి ఆరోగ్యం ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా ముడిపడి ఉందనే "వన్ హెల్త్" భావనను అణుస్థాయి పరిశోధనల నుండి క్షేత్రస్థాయి అమలు వరకు చర్చించడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాల నుంచి వచ్చిన పశువైద్య శాస్త్రవేత్తలు, ప్రజారోగ్య నిపుణులు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొన్నారు.ముందుగా వందేమాతరం", "జయ జయహే తెలంగాణ" గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ అంతర్జాతీయ సదస్సుకు జర్మనీ నుంచి ప్రొ. త్రినాథ్ చక్రవర్తి అమెరికా (యూఎస్ఏ) నుంచి డా. సిహెచ్. గాయత్రి అంతర్జాతీయ ప్రతినిధులుగా హాజరై సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 17వ ఏపీహెచ్‌వీకాన్ నిర్వాహక కార్యదర్శి డా. ఎ. విజయ కుమార్ సదస్సుకు విచ్చేసిన అతిథులు, ప్రతినిధులకు, సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజారోగ్య రంగానికి దిశానిర్దేశం చేసిన ప్రపంచ స్థాయి ప్రముఖుల సేవలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా దివంగత ప్రొ. ఎ.కె. ప్రామాణిక్ కి ఘన నివాళి అర్పించి ప్రజారోగ్యం, పశు వైద్య రంగానికి వారు అందించిన సేవలను స్మరించుకున్నారు. కొత్తగా పుట్టుకొస్తున్న (ఎమర్జింగ్) మళ్లీ విజృంభిస్తున్న (రీ-ఎమర్జింగ్) అంటువ్యాధులు ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారాయని పేర్కొన్నారు. జంతువుల నుంచి మనుషులకు సోకే జూనోటిక్ వ్యాధుల నియంత్రణ, సురక్షితమైన ఆహార ఉత్పత్తి, యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (సూక్ష్మజీవ నాశక ఔషధాలకు నిరోధకత) వంటి అంశాలపై పశువైద్యులు, పర్యావరణ నిపుణులు కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డా. రాచెస్ ఎల్లా ప్రసంగిస్తూ మనుషులు, జంతువులలో వ్యాధుల నివారణకు టీకాల (వ్యాక్సిన్ల) పాత్ర ఎంతో కీలకమన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో భారత్ బయోటెక్ స్వదేశీ టీకా "కోవాక్సిన్"ను అభివృద్ధి చేసిన అనుభవాన్ని, అలాగే సంస్థకు చెందిన బయోవెట్ ద్వారా పశువులలో లంపీ స్కిన్ వ్యాధి (ఎల్ఎస్‌డీ) నివారణకు టీకాను అభివృద్ధి చేసిన తీరును వివరించారు. భవిష్యత్తులో తలెత్తే మహమ్మారులను సమర్థంగా ఎదుర్కోవడానికి విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల మధ్య బలమైన సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ప్రయోగశాలల్లో జరిగే పరిశోధనలు క్షేత్రస్థాయికి చేరినప్పుడే వాటికి నిజమైన సార్థకత లభిస్తుందని యువ శాస్త్రవేత్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. ఎం. జ్ఞాన ప్రకాష్ తన ప్రసంగంలో ఇంతటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో మనుషులకు సోకుతున్న కొత్త అంటువ్యాధుల్లో అధిక భాగం జంతువుల నుండే వ్యాపిస్తున్నాయని, అందువల్ల "వన్ హెల్త్" విధానంలో పశువైద్యుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ఈ దిశగా విద్య, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని తెలిపారు. సదస్సులో జరిగే చర్చలు, సిఫార్సులు విధాన రూపకల్పనకు, క్షేత్రస్థాయి అమలుకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొ. ఎం. ఉదయ కుమార్ గారు మాట్లాడుతూ, జూనోటిక్ వ్యాధుల నియంత్రణలో పశువైద్యుల బాధ్యత రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. యువ నిపుణులు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి ఆచరణాత్మక జ్ఞానాన్ని (ప్రాక్టికల్ నాలెడ్జ్) పెంపొందించుకోవాలని, పరిశోధక విద్యార్థి దశ నుండే ప్రజారోగ్య రంగంలో నాణ్యమైన, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని సూచించారు.రిజిస్ట్రార్ ప్రొ. ఎ. శరత్ చంద్ర గారు మాట్లాడుతూ, హైదరాబాద్ నగరపు ఘనమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతినిధులకు పరిచయం చేశారు. ప్రజారోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి దేశాలు, సంస్థల మధ్య ప్రపంచ స్థాయి భాగస్వామ్యం (గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్) అవసరమని, మనుషులు, జంతువులలో వ్యాధుల నివారణలో టీకాల ప్రాముఖ్యత ఎంతో ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రజారోగ్య పశువైద్య రంగంలో విశేష కృషి చేసిన ప్రముఖులకు ఏపీహెచ్‌వీ ఫెలోషిప్ పురస్కారాలను ప్రదానం చేశారు. ప్రొ. (డా.) సి. లత గారు, ప్రొ. (డా.) ఎస్.ఎన్. జోయార్డార్ గారు, డా. అర్జుబ్ సేన్ గారు, డా. ప్రజిత్ గారు ఏపీహెచ్‌వీ ఫెలో పురస్కారాలను అందుకోగా, డా. ఆర్.పి. గర్గ్ గారికి గౌరవ ఫెలో (ఆనరరీ ఫెలో) పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొ. ఎం. ఉదయ కుమార్ , రిజిస్ట్రార్ ప్రొ. ఎ. శరత్ చంద్ర , ఏపీహెచ్‌వీ అధ్యక్షులు ప్రొ. సుభాశిష్ బటబ్యాల్ (డబ్ల్యూబీయూఏఎఫ్ఎస్, కోల్‌కతా), ఏపీహెచ్‌వీ ప్రధాన కార్యదర్శి ప్రొ. చంచల్ దేబ్‌నాథ్ (డబ్ల్యూబీయూఏఎఫ్ఎస్, కోల్‌కతా), పశు వైద్య కళాశాల, రాజేంద్రనగర్ అసోసియేట్ డీన్ ప్రొ. డి. మాధురి , 17వ ఏపీహెచ్‌వీకాన్ నిర్వాహక కార్యదర్శి డా. ఎ. విజయ కుమార్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు."ఆరోగ్యకరమైన జంతువులు --- ఆరోగ్యకరమైన మనుషులు --- ఆరోగ్యకరమైన భూగ్రహం" అనే సందేశాన్ని సమాజంలోకి తీసుకువెళ్లాలనే సంకల్పంతో, వందన సమర్పణ, జాతీయ గీతాలాపనతో ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అనంతరం జరిగిన సాంకేతిక సమావేశాల (టెక్నికల్ సెషన్ల)లో శాస్త్రవేత్తలు, పరిశోధకులు తమ పరిశోధనా ఫలితాలను సమర్పించారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సు నవంబర్ 20న ముగియనుంది.

ఆరోగ్యం క్షీణించడంతో లక్ష్మీ గారి నిరాహార దీక్ష విరమణ.



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకురాలు తేజశ్రీకి న్యాయం కోరుతూ నిరాహార దీక్ష చేపట్టిన ఆమె తల్లి లక్ష్మీ ఆరోగ్యం క్షీణించింది. దీంతో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆమెను కలిసి ధైర్యం చెప్పారు. తేజశ్రీ ఫిర్యాదును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని లక్ష్మీకి తెలిపారు. విచారణ కమిటీపై నమ్మకం ఉంచాలని కోరారు. విచారణ పూర్తయ్యే వరకు వైస్ ఛాన్సలర్‌ను విధుల నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతామని, తేజశ్రీ కి న్యాయం జరిగే వరకు విశ్వవిద్యాలయంలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం టాసా అధ్యక్షుడు డా. కె. పవన్ చంద్రారెడ్డి లక్ష్మీకి నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టాసా ప్రధాన కార్యదర్శి డా. సల్ల సౌజన్య, ఉపాధ్యక్షుడు జె. కమలాకర్, సంయుక్త కార్యదర్శి రమేష్, కోశాధికారి డా. పి. ప్రశాంత్, బోధనేతర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జైరాం, సంయుక్త కార్యదర్శి పరమేశ్, కార్యదర్శి రాజు, త్రివేణి, విద్యార్థి నాయకులు రాజ్‌కుమార్, కామ్రేడ్, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ మూవ్స్‌తో సురక్షితమైన, స్మార్ట్ ప్రయాణానికి శ్రీకారం

హాయ్ బోలో.. దిల్ ఖోలో.. నో సోలో.. సాత్ చలో" నినాదంతో కార్‌పూలింగ్, రైడ్ షేరింగ్‌పై అవగాహన



సైబరాబాద్, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సురక్షితమైన, తెలివైన, పర్యావరణహిత ప్రయాణాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్, ఎస్సీఎస్సీ ఆధ్వర్యంలో చేపట్టిన "సైబరాబాద్ మూవ్స్- సురక్షితమైన, స్మార్ట్, సుస్థిర రవాణా" కార్యక్రమంలో భాగంగా రైడ్ షేరింగ్, కార్‌పూలింగ్‌పై ప్రత్యేక అవగాహన సందేశాన్ని అందించారు. "టూ బైక్స్.. టూ రైడర్స్.. వన్ బైక్.. టూ రైడర్స్" అనే సందేశంతో ఒకే మార్గంలో ప్రయాణించే వారు తమ వాహనాలను పంచుకోవాలని సూచించారు. దీనివల్ల రహదారులపై వాహనాల రద్దీ తగ్గడంతో పాటు ఇంధన పొదుపు, వాయు కాలుష్య నియంత్రణకు దోహదపడుతుందని వివరించారు. "షేర్ ఏ రైడ్.. ఫీల్ ది ప్రైడ్", "ఏ స్మార్టర్ మూవ్ విత్ సైబరాబాద్ మూవ్స్" అనే నినాదాలతో ప్రయాణంలో సామాజిక బాధ్యతను గుర్తుచేశారు. అలాగే "హాయ్ బోలో.. దిల్ ఖోలో.. నో సోలో.. సాత్ చలో" అనే నినాదం ద్వారా ఒంటరిగా ప్రయాణించకుండా సహచరులతో కలిసి ప్రయాణించే అలవాటును ప్రోత్సహించారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన, పర్యావరణహిత రవాణా వ్యవస్థ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సీనియర్ జర్నలిస్టు తోట సుధాకర్ కు ఉత్తమ ప్రతిభా పురస్కారం

అభినందించిన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్19 (లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ : హనుమకొండకు చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి తోట సుధాకర్ కు మరోసారి ఉత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. ప్రజాపక్షం దినపత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్ లోని బండ్లగూడలో గల ప్రజాపక్షం పత్రిక కార్యాలయంలో జరిగిన వార్షికోత్సవ సభలో జర్నలిస్టుగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను నగదు రివార్డుతో పాటు మెమెంటో, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి తోట సుధాకర్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. నవచేతన విజ్ఞాన సమితి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే వల్లా వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం సంపాదకులు మక్కెన సుబ్బారావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, నవచేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బిఎస్ఆర్ మోహన్ రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, నవచేతన గవర్నింగ్ బాడీ సభ్యులు కలవేన శంకర్,బొమ్మగాని ప్రభాకర్, నేదునూరి జ్యోతి, వివిఎస్ బోస్, ప్రజాపక్షం జనరల్ మేనేజర్ (యాడ్స్) వి. మదన్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బి. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్



పెద్దపల్లి జిల్లా నవంబర్ 19 (లోకల్ గైడ్) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సునీత కుంచాల సూచనలతో గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాల లో డ్రగ్స్ వినియోగంపై విద్యార్థినీలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ భాను కృష్ణ మాట్లాడుతూ, నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినడమే కాకుండా, చదువు, కుటుంబం, జీవితం అన్నీ నాశనం అవుతాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆర్థికంగా కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, డబ్బు కోసం చివరకు దొంగలుగా కూడా మారే ప్రమాదం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బును ఇలాంటి వ్యసనాలకు ఖర్చు చేసి, వారిని కూడా క్షోభకు గురి చేయవద్దని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన అవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థినులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్నేహితుల ప్రోద్బలంతో కూడా వాటి జోలికి వెళ్లవద్దని సూచించారు. మాదకద్రవ్యాలకు ఎవరైనా బానిసలైనట్లయితే వారికి కౌన్సెలింగ్, చికిత్స, పునరావాస సేవలను పొందే విధానాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని, అలాంటి విషయాలు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ కు గానీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా బి.వనజ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అలిపిరి మెట్ల మార్గంలో కాలినడకన తిరుమలకు మారబోయిన రవి యాదవ్

3,550 మెట్లు అధిరోహించి శ్రీవారిని దర్శించుకున్న శేరిలింగంపల్లి నాయకుడు



సైబరాబాద్, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మజీద్ బండకు చెందిన మారబోయిన రవి యాదవ్ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు పొందేందుకు శేరిలింగంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ అల

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్రి రెండ్డి

పుస్తక పాఠాలతో పాటు పౌరాణిక విజ్ఞానం అవసరం

పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

రామాయణం సినిమా వీక్షించిన ఐపీఎస్ విద్యార్థులు





పెద్దపల్లి జిల్లా నవంబర్ 19 (లోకల్ గైడ్) : విద్యార్థులకు పుస్తక పాఠాలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పురాణ ఇతిహాసాలపై అవగాహన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ అన్నారు.ఈ సందర్భంగా గురువారం సుల్తానాబాద్‌లోని శ్రీరామ థియేటర్‌లో ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు రామాయణం సినిమాను ప్రదర్శించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా సినిమాను వీక్షించారు.రామాయణం ద్వారా శ్రీరాముడి ఆదర్శ జీవితం, ధర్మనిరతి, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సోదర ప్రేమ, సత్యనిష్ఠ, మంచి నడవడిక వంటి విలువలను విద్యార్థులు తెలుసుకునే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు.పాఠ్యాంశాలతో పాటు ఇటువంటి పౌరాణిక గాథలను పరిచయం చేయడం వల్ల చిన్నారుల్లో నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, జీవిత విలువలను అందించడమే పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణ ప్రణాళిక పనులపై కమిషనర్ సమీక్ష

దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ఆదేశాలు



సైబరాబాద్, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ పట్టణ ప్రణాళిక విభాగం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల కమిషనర్లు, ముఖ్య నగర ప్రణాళికాధికారి, ఉప కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు హాజరయ్యారు. సమావేశంలో భూసేకరణ, బిల్డ్ నౌ దరఖాస్తులు, ప్రజా ఫిర్యాదులు, లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం, కొనసాగుతున్న పనులు, కోర్టు కేసుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో పురోగతిని పరిశీలించారు. కొనసాగుతున్న పనుల స్థితిగతులను సమీక్షించి, వాటిని సత్వరమే పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం, పెండింగ్ సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించడంపై దృష్టి సారించారు. పట్టణ ప్రణాళిక పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పెండింగ్ అంశాలపై తగిన చర్యలు చేపట్టాలని, నగరపాలక సంస్థ పరిధిలో అన్ని కార్యక్రమాలను నిర్దేశిత కాలవ్యవధిలో సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పత్రాలు అందజేసిన

గ్రామ సర్పంచ్ మనీషా రామస్వామి



కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో గురువారం రోజున నూతన పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ మనిషా రామస్వామి అందజేశారు, లబ్ధిదారులు తమకు నూతన పింఛన్లు రావడం చాలా సంతోషంగా ఉండాలని సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యాలు రాజు, పాలకవర్గ సభ్యులు, గ్రామ ఆయా పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీకి ఘన నివాళులు

మహిళా శక్తికి ప్రతీకలు ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరా గాంధీ..మిరియాల ప్రీతం

సమాజ అభివృద్ధిలో పురుషుల పాత్ర కీలకం.. మిరియాల ప్రీతం

శేరిలింగంపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): స్వాతంత్ర్య సమరయోధురాలు వీరనారి రాణి



ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రముఖ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మిరియాల ప్రీతం వారికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులతో ధైర్యంగా పోరాడిన రాణి ఝాన్సీ లక్ష్మీబాయి వీరత్వం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, దేశం కోసం ధైర్యంగా పోరాడాలని ఆమె జీవితం మనకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి, ఐక్యత, సమగ్రత కోసం విశేష కృషి చేశారని మిరియాల ప్రీతం కొనియాడారు. దేశ రాజకీయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన గొప్ప నాయకురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా సమాజ నిర్మాణంలో పురుషుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు సమాజ అభివృద్ధి, దేశ పురోగతిలో పురుషులు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. మహిళలు, పురుషులు సమాన గౌరవం, అవకాశాలతో ముందుకు సాగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత, సమానత్వం, సామాజిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలని మిరియాల ప్రీతం ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేను సన్మానించిన కౌన్సిలర్ కాకర్ల



నారాయణపేట నవంబర్ 19: నారాయణపేట ఎమ్మె ల్యే చిట్టెం పర్ణిక రెడ్డిని మూడో వార్డ్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నారాయణపేటకు వచ్చిన ఎమ్మెల్యేతో మూడో వార్డులో అర్హులైన నిరుపే దలకు పింఛన్లు మంజూరు చేసేందుకు కృషి చేయా లిందిగా ఆమె ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీంతో కౌన్సిలర్ కాకర్ల నారాయణ మ్మకు అర్హులైన వారిని పెన్న న్లను మంజూరు చేసేందుకు తన వంతుగా కృషి చేస్తాన ని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి హామీ ఇచ్చారు.

వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

పాఠ్యాంశాల్లో ప్రావీణ్యం పెంపొందించుకొని, క్రీడల వైపు మొగ్గు చూపాలి

వైరా మండలంలోని వెనుకబడిన తరగతుల వసతీగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం/?వైరా నవంబర్ - 19: లోకల్ గైడ్ : వసతీగృహాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం వైరాలోని తెలంగాణ వెనుకబడిన తరగతుల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులను, భోజన ఏర్పాట్లను, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే విధానం, వంటశాలలో పాటిస్తున్న పరిశుభ్రత, వంటకు ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి నిల్వ ఉంచిన కూరగాయలు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు, పండ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాలను ఎంతకాలం నిల్వ ఉంచుతున్నారు, వాటి నాణ్యతను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారు అనే విషయాలను సంబంధిత సిబ్బందిని నుంచి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా.. ప్రతిరోజూ నిర్దీత సమయానికి భోజనం పెడుతున్నారా అనే వివరాలను ఆరా తీసారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో పాటు సాయంత్రం అందిస్తున్న స్నాక్స్, నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు ప్రతిరోజూ సమతుల్యమైన, పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంటశాల పరిసరాలు, ఆహార పదార్థాల నిల్వ గదులను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, వంటకు తాజా కాయకురాలు, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలను అపరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సమయంలోనూ, భోజనం వడ్డించే సమయంలోనూ పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా, ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నిరంతరం శుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం, తాగునీరు, వసతి సౌకర్యాల విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులో ప్రావీణ్యం పెంపొందించుకోవాలని, పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా క్రీడల్లో ప్రాతినిధ్యం వహించేలా రాణించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, వైరా తహసీల్దారు సురేష్, సంబంధిత అధికారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

కరీంనగర్ నవంబర్ 19 లోకల్ గైడ్ ప్రతినిధి : : కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, తొలగించిన ఓటర్లలో అర్హులైన వారిని వెంటనే ఓటర్ లిస్టులో చేర్చాలని, సర్ ప్రక్రియను నిలిపివేయాలని ప్రొఫెసర్ ఏ వినాయక్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రోజున స్థానిక కృషి భవన్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వినాయక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఓట్ల దొంగ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను హరించి వేస్తూ భారతదేశ ఎన్నికల వ్యవస్థను భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బిజెపి జేబు సంస్థగా పని చేస్తున్నాడని విమర్శించారు. ఏఐఎఫ్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేంతవరకు దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపే ఉద్యమంగా మారుతుందన్నారు బిజెపి వ్యతిరేక ఓట్లను మైనార్టీ, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ, మోడీ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నాడన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ జ్ఞానేష్ కుమార్ సీఈసీగా కాకుండా బీజేపీకి, ప్రధాని మోడీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సర్ ప్రక్రియ వల్ల రాష్ట్రాల్లో ప్రభుత్వాలే మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ వ్యతిరేక ఓట్లను సుమారు 13 కోట్ల పైచిలుకు ఓట్లు ఈసి తొలగించిందని విమర్శించారు. సుదా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు ఈసి ద్వారా ప్రయత్నం చేస్తున్నదన్నారు. జ్ఞానేష్ కుమార్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం ఈసిని నడపాలి కానీ ఆయన నిబంధనలను తుంగలో తొక్కారని అన్నారు. ఎన్నికల కమిషన్లో మరో ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలు వినకుండా, తన ఇస్టారీతిన సర్ ప్రక్రియను మొదలుపెట్టారని విమర్శించారు. జీఐ చలపతిరావు మాట్లాడుతూ దేశ పౌరుడికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ దే అన్నారు.ఎన్నికలే ప్రజాస్వామ్యానికి మూలమన్నారు. జ్ఞానేష్ కుమార్ ఎన్నికల వ్యవస్థపై నమ్మకం పోయేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టి కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ అర్హులైన వారి ఓట్లను ఎన్నికల ప్రధాన కమిషనర్ ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు దేవేందర్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తీసేయడం సరైంది కాదన్నారు. అర్హులైన ఓట్లను కేంద్రం, ఈసి తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారి ఓట్లను తొలగించి అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలని బీజేపీ భావిస్తున్నదని విమర్శించారు. బీజేపీకి ప్రధాన ఎన్నికల కమిషనర్ ఊడిగం చేస్తున్నాడని విమర్శించారు. దేశవ్యాప్తంగా 15 కోట్ల ఓట్లు తొలగించే ప్రమాదం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు, మేధావులు, అభ్యుదయ, ప్రగతిశీల శక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భవిష్యత్తులో జరిగే నిరసన పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకరరెడ్డి, ఏలేష్, జాషువా, రాములు, మేరీ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ భూ సమస్యపై బాధిత కాలనీవాసులతో సమావేశానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు

నవంబర్ 20న హాజరుకానున్న హరీష్ రావు, మాధవరం కృష్ణారావు, శంబిపూర్ రాజు



శేరిలింగంపల్లి, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101లో ఉన్న భూముల సమస్యపై గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్న ఎం.ఏ. నగర్, స్టాలిన్ నగర్ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు నవంబర్ 20వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పర్యటించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా బాధిత కాలనీవాసులతో మాట్లాడి, వారి సమస్యలను స్వయంగా తెలుసుకోనున్నారు. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలందరూ పెద్ద సంఖ్యలో హాజరుకావాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మియాపూర్ డివిజన్‌కు చెందిన సగ్గం బిక్షపతి, మిద్దెల మల్లారెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఒక కాలనీకి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, ఎన్నో కుటుంబాల నివాసాలకు సంబంధించిన కీలకమైన అంశమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ప్రముఖుల భాగస్వామ్యం..

పుస్తక పఠనాన్ని నిత్య అలవాటుగా మార్చేందుకు గ్రంథాలయ చైర్మన్ యండి.ఖాదర్ బాబా సభ్యత్వాల అందజేత

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం



ఖమ్మం, నవంబర్ 19: లోకల్ గైడ్ : గ్రంథాలయ సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయం (డీసీఎల్), ఖమ్మంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర్ షేక్, నాగండ్ల మాధవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చంద్రిక, చెల్లా ప్రతిభా రెడ్డి, వొయ్యూరి ఝాన్సీ తదితరులకు చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా స్వయంగా గ్రంథాలయ సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పుస్తక పఠనం కేవలం ఒక అలవాటుగా కాకుండా ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగం కావాలని ఆకాంక్షించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్ల వినియోగానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్న నేపథ్యంలో, పుస్తక పఠనానికి కూడా ప్రతిరోజూ కొంత సమయం కేటాయించాలని సూచించారు. గ్రంథాలయ సభ్యత్వం పొందడం ద్వారా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వివిధ రంగాలకు చెందిన పుస్తకాలను క్రమం తప్పకుండా చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం, సామాజిక అవగాహన పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రంథాలయ సభ్యత్వాలు పొందిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలను చదివే అలవాటును కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు ఎనలేనివి

-కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్.



రాజేంద్రనగర్ (లోకల్ గైడ్): భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ భారతదేశానికి చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్ అన్నారు. గురువారం భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని బుద్వేల్ చౌరస్తాలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోరని బాలరాజ్ మాట్లాడుతూ... మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ భారత దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. నేటికీ ఆమె కుటుంబం ఈ భారతదేశ అభివృద్ధికీ పాటుపడుతున్నారని తెలిపారు. ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ మాజీ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, యువ నాయకులు ఎం శ్రీకాంత్, నయీమ్, కే సదానందం, కే.కుమార్, పెండ్యాల శ్రీధర్, ఆర్ శ్రవణ్ కుమార్, మహిళ నాయకురాళ్లు డి ఝాన్సీ రాణి, అంశమ్మ, అనంత తదితరులు పాల్గొన్నారు.

కౌట గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్.



ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్19 : ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌట గ్రామంలో బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ గారి తో కలిసి సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణి చేసిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ గారూ.ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, మెరుగైన వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ళీ) ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారు అన్నారు. బోథ్ మండలం కౌట గ్రామానికి చెందిన సింగడి శ్రావణిల్ రెడ్డి గారు ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్స పొందుతున్న నేపథ్యంలో, చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారిని ఆశ్రయించారు.దీంతో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన డాక్టర్ నరేష్ జాదవ్ గారు, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరయ్యేలా కృషి చేశారు. తాజాగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 200,000 రూపాయలు చెక్కు మంజూరు కావడంతో ఈరోజు బోథ్ మండలం కౌట గ్రామంలోని శ్రావణిల్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి సింగడి శ్రావణిల్ రెడ్డి గారి భార్య నిఖిత గారికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని అన్నారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉంటారని, బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ఆరోగ్యం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోత్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపుల సత్యనారాయణ గారు, బోత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు భోజన్న గారు, బోత్ ఆత్మ కమిటీ చైర్మన్ రాజు యాదవ్ గారు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పశుల చంటి గారు, బోత్ గ్రామ సర్పంచ్ కురుమే మహేందర్ గారు, సోనాల మండలాధ్యక్షులు పోతన్న గారు, గుడి హత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు దౌలత్ రావు గారు, కౌటా గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీష్ రెడ్డి గారు, రాజు రెడ్డి గారు, సింగడి నర్సా రెడ్డి, చిలకండి రవి నాయిది శ్రీనివాస్, గంగయ్య, లెనిన్ రెడ్డి,మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకమర్తి రంజిత్
www.localguidenews.com

ఏఐ.. రూ.450 లక్షల కోట్లు



వచ్చే పదేళ్లలో విస్తరించనున్న ఏఐ సామ్రాజ్యం అవకాశాలను అంచనా వేస్తూ దిగ్గజాల అడుగు

ఏఐ. ఓ అనూహ్యమైన ఎకానమీని సృష్టిస్తోంది. ఈ రెండక్షరాల చుట్టూ అల్లుకున్న ఆర్థిక వ్యవస్థ... వచ్చే పదేళ్లలో ఏకంగా 5 ట్రిలియన్ డాలర్ల (రూ.450 లక్షల కోట్లు) వ్యాపార అవకాశాల్ని అందించబోతోంది. ఇక ఈ ఎకోసిస్టమ్‌లో ఎదిగే కంపెనీల విలువైతే దీనికి వందరెట్ల పైనే ఉంటుందన్నది ఇన్వెస్ట్‌మెంట్ నిపుణుల అంచనా. బహుశా! పారిశ్రామిక విప్లవం తరవాత ప్రపంచం చవిచూస్తున్న అతిపెద్ద మార్పు ఇదే కావచ్చు. ఏఐ ఎంతవేగంగా మారుతోందంటే... ఇపుడిది చాట్‌బోట్లకో, సాఫ్ట్‌వేర్ ఆటోమేషన్‌కో పరిమితం కాదు. తయారీ, విద్య, వైద్యం, ఫైనాన్స్, వ్యవసాయం, లాజిస్టిక్స్, డిఫెన్స్, శాస్త్రీయ పరిశోధన.. ఇలా అన్నిటికీ వెన్నెముకే. ఇపుడు పోటీ మెరుగైన ఏఐ మోడల్‌ను సృష్టించడానికి కాదు. మొత్తం ఏఐ వ్యవస్థను చేతుల్లో ఉంచుకోవటానికి. సెమీ కండక్టర్ల నుంచి డేటా సెంటర్లు, క్లౌడ్ ఇన్‌ఫ్రా, డిజిటల్ ట్విన్స్, అటానమస్ సిస్టమ్స్, పారిశ్రామిక ఏఐ, రోబోటిక్స్... ప్లస్ నైపుణ్యం ఎవరి చేతుల్లో ఎక్కువ ఉంటాయన్నదే నియంత్రణాధికారానికి నిదర్శనం. ఈ అధికారం కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, కార్పొరేట్లు బిలియన్ల డాలర్లను కుమ్మరిస్తున్నాయి. ప్రస్తుత పరిశ్రమల్ని మార్చటంతో పాటు కొత్త పరిశ్రమల్ని సృష్టించే ఏఐ వల్ల 2030 నాటికి ప్రపంచ జీడీపీ 15 ట్రిలియన్ డాలర్లు జతపడుతుందన్నది ఆర్థిక నిపుణుల అంచనా. ఈ నేపథ్యంలో అసలు ఏఐ ఎన్ని రకాలు? వీటి అవసరాలేంటి? ఆ అవసరాలను అల్లుకుని ఎదుగుతున్న కంపెనీలేంటి? వాటి వ్యాపారమెంత? విలువెంత? అంతర్జాతీయ దిగ్గజాలెవరు? లాభపడే కంపెనీలేంటి?

ఇదీ.. ఏఐ సామ్రాజ్య స్వరూపం

చిప్ అండ్ సిలికాన్ (సెమీ కండక్టర్లు, జీపీయూలు, నెట్‌వర్కింగ్ సిలికాన్)

ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (సర్వర్లు, స్టోరేజీ, కూలింగ్, విద్యుత్తు)

క్లౌడ్ అండ్ ప్లాట్‌ఫామ్స్ (కంప్యూటింగ్, క్లౌడ్, మెషీన్ లెర్నింగ్ ఆపరేషన్స్, హోస్టింగ్

ఫౌండేషన్ మోడల్స్ (లార్జ్ మోడల్స్, ట్రెయినింగ్, మరింత మెరుగుపరచటం

ఏఐ అప్లికేషన్లు (ఎంటర్‌ప్రైజ్ ఏఐ, వినియోగదారుల ఏఐ, పారిశ్రామిక ఏఐ తదితరాలు)

ఏఐ ఏజెంట్లు అండ్ అటానమీ (స్వతంత్ర వ్యవస్థలు, ఏజెంట్లు, రోబోటిక్స్)

ఏఐ సామ్రాజ్య శ్రేణిలో దిగ్గజాలు వీరే?

విభాగం	దిగ్గజ సంస్థలు	కీలక ఉత్పత్తులు	2024 ఆర్థిక సంవత్సర ఆదాయం (బిలియన్ డాలర్లలో)	మార్కెట్ విలువ.. (బిలియన్ డాలర్లలో)	ప్రత్యేకత
ఫౌండేషన్ మోడల్స్	1. ఓపెన్ ఏఐ 2. ఆంత్రోపిక్ 3. గూగుల్ డీప్‌మైండ్ 4. ఎక్స్ ఏఐ (ఎలాన్ మస్క్) 5. మెటా ఏఐ 6. మిస్ట్రల్ ఏఐ	• జీపీటీ-4, 5, సోరా • క్లాడ్ ఓపస్, సానెట్ 4.ఎక్స్ • జెమిని 3, ఇమాజెన్ • గ్రోక్-4, గ్రోక్ 4.1 • లామా (ఓపెన్ సోర్స్) • మిస్ట్రల్ లార్జ్, ఓపెన్ మోడల్స్	• ఎఐ ఏఐ- 25 (ప్రపంచ) • ఆంత్రోపిక్ 47 (ప్రపంచ) • గూగుల్ ఏఐ- 808 (ఆదాయం) • ఎక్స్ ఏఐ - 3.8 (ప్రపంచ) • మెటా ఏఐ- 1074 (ఆదాయం) • మిస్ట్రల్ - 400 మిలియన్ (ప్రపంచ)	• ఓపెన్ ఏఐ - 825 • ఆంత్రోపిక్ - 965 • గూగుల్ - 2100 • ఎక్స్ ఏఐ- 230 • మెటా - 1700 • మిస్ట్రల్- 6	ఏఐకి మెదడు ఇదే. ఈ కంపెనీలన్నీ ఏఐ మెదడును సృష్టిస్తూ... అంతకంతకూ పదునుపెడుతున్నాయి.
ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (చిప్‌లు, హార్డ్‌వేర్)	1. ఎన్‌విడియా 2. ఏఎండీ 3. బోర్డ్‌కామ్ 4. మార్వెల్ 5. ఇంటెల్ (ఐఐ)	• హెచ్100, హెచ్200, జీ200 జీపీయూలు • సీపీయూలు, ఏఐ యాక్సిలరేటర్లు • కస్టమ్ ఏఐ చిప్‌లు (ఎక్స్‌పీయూలు) • నెట్‌వర్కింగ్ చిప్‌లు • గాడీ ఏఐ చిప్‌లు	• ఎన్‌విడియా 130 (2025 పం.) • ఏఎండీ - 25.8 • బోర్డ్‌కామ్ - 51.6 • మార్వెల్ - 5.5 • ఇంటెల్ (ఐఐ)- 4	• ఎన్‌విడియా - 3030 • ఏఎండీ - 243 • బోర్డ్‌కామ్ - 1006 • మార్వెల్- 57 • ఇంటెల్ - 94	ఏఐ చిప్ ప్రతి ఏఐకి ఇంధనాన్ని అందించేది ఈ కంపెనీలే.
క్లౌడ్ అండ్ ప్లాట్‌ఫామ్స్	1. మైక్రోసాఫ్ట్ అజూర్ 2. అమెజాన్ ఏడబ్ల్యూఎస్ 3. గూగుల్ క్లౌడ్ 4. ఒరాకిల్ క్లౌడ్ 5. ఐబీఎం క్లౌడ్	క్లౌడ్, ఏఐ సర్వీసులు, మోడల్ హోస్టింగ్, మెషీన్ లెర్నింగ్ ఆపరేషన్స్, డాటా ప్లాట్‌ఫామ్‌లు	• మైక్రోసాఫ్ట్ - 344.1 • అమెజాన్ - 574.6 • గూగుల్ క్లౌడ్- 37.6 • ఒరాకిల్ క్లౌడ్- 21.5 • ఐబీఎం క్లౌడ్- 23.7	• మైక్రోసాఫ్ట్ - 3100 • అమెజాన్ - 1860 • ఒరాకిల్ - 304 • ఐబీఎం - 153	ఒకరకంగా వీటిపై ఏఐకి రహదారులుగా చెప్పొచ్చు. వీటిగుండానే ఏఐ ప్రయోజనాలన్నీ మరి.
ఎంటర్‌ప్రైజ్ ఏఐ అండ్ సాఫ్ట్‌వేర్	1. పలంటీర్ 2. సేల్స్‌ఫోర్స్ 3. సర్వీస్ నౌ 4. ఎన్‌విడీ 5. డాటాబ్రిక్స్	ఏఐ ప్లాట్ ఫామ్‌లు, కోపైలట్‌లు, విశ్లేషణలు ముందే తెలుసుకోవటం, ఆటోమేషన్, డాటా అనలిటిక్స్	• పలంటీర్ - 3.8 • సేల్స్‌ఫోర్స్- 34.9 • సర్వీస్ నౌ-10.98 • ఎన్‌విడీ- 34.2 • డాటాబ్రిక్స్ - 2	• పలంటీర్ - 62 • సేల్స్‌ఫోర్స్ - 308 • సర్వీస్ నౌ- 196 • ఎన్‌విడీ - 168 • డేటా బ్రిక్స్ - 43	కంపెనీల ఉత్పాదనకు పనికొచ్చే ఏఐ ఐ.
ఇండస్ట్రియల్ ఏఐ (ఫిజికల్ వరల్డ్)	1. సీమెన్స్ 2. స్నైడర్ ఎలక్ట్రిక్ 3. తోషిబా టెక్నో 4. రాక్‌వెల్ ఆటోమేషన్ 5. అరలాగ్ ఏఐ (ఎమర్జింగ్)	పారిశ్రామిక ఆటోమేషన్, నిర్వహణ గురించి ముందే తెలుసుకోవటం, ఎనర్జీ, ఫ్యాక్టరీలు, ఏఐ ప్లాట్‌ఫార్మ్ విశ్లేషణ	• సీమెన్స్ - 81.4 • స్నైడర్ - 39 • తోషి ఎలక్ట్రా- 34.9 • రాక్‌వెల్ - 7 • అరలాగ్ ఏఐ- ...	• సీమెన్స్ - 127 • స్నైడర్ - 112 • తోషి టెక్నో- 60 • రాక్‌వెల్ - 25 • అరలాగ్ ఏఐ- 21	ఫ్యాక్టరీలు, ప్లాంట్లు, పరిశ్రమలకు అవసరమైన ఏఐ ఐ.
రోబోటిక్స్ అండ్ అటానమీ	1. టెస్లా (ఆప్టిమస్) 2. వేమో 3. వికత 4. ఎఫ్‌ఏఎంయూఎస్ 5. బోస్టన్ డైనమిక్స్	కోతోలు, అటానమీ కనిగీన వస్తువులు, సెల్ఫ్ డ్రైవింగ్ వాహనాలు, కోబోట్‌లు, పారిశ్రామిక రోబోటిక్స్	• టెస్లా - 97.7 • వేమో (ఆల్ఫాబెట్ భవిష్యత్తు) • వికత రోబోటిక్స్- 2.7 • ఎఫ్‌ఏఎంయూస్- 7	• టెస్లా - 582 • వేమో- 45 • వికత - 65 • ఎఫ్‌ఏఎంయూస్- 23	ఏదో ఒక రూపంలో కలలో ఏఐ ఐ.
హెల్త్‌కేర్‌లో ఏఐ	1. టెంపస్ ఏఐ 2. తకత హెల్త్‌కేర్ 3. ఎవిడెన్సియా (బయోసెన్సా) 4. లూమినా 5. పిరాక్	డయాగ్నస్టిక్స్, మందులను పరిశోధించటం, మెడికల్ ఇమేజింగ్, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్	• టెంపస్ - 8.3 • తకత హెల్త్‌కేర్- 19.6 • ఎవిడెన్సియా (బయోసెన్సా)- ... • లూమినా - 4.3	• టెంపస్ - 8.2 • తకత హెల్త్‌కేర్ - 46 • లూమినా - 7	ఆరోగ్య రంగంలో ప్రాణాలను కాపాడే ఏఐ ఐ.
ఏఐ ఏజెంట్లు, భవిష్యత్ ప్లాట్‌ఫామ్స్	1. ఓపెన్ ఏఐ (ఆపరేటర్) 2. ఆంత్రోపిక్ (కోపైలట్) 3. ఆంత్రోపిక్ (స్కిల్స్) 4. ఎక్స్ ఏఐ (గ్రోక్ ఏజెంట్స్) 5. కాగ్నిషన్ (డెవిన్)	అటానమస్ ఏజెంట్లు, డిజిటల్ వర్కర్లు, వర్క్ ఫ్లో ఆటోమేషన్, ఏజెంటిక్ కోడింగ్	మార్కెట్ ఇంకా ఆరంభదశలోనే ఉంది. 2030 నాటికి 47 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చన్నది అంచనా.		ఏఐకి తదుపరి ఇంటర్‌ఫేస్. అంటే ఈ ఏజెంట్లు, డిజిటల్ వర్కర్ల రూపంలోనే ఏఐని చూస్తాం.

ఏఐ సంచలనం
'ఆంథ్రోపిక్'లో రూ.కోట్ల జీతాలు..



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రతిభావంతులైన ఉద్యోగుల కోసం పోటీ రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఏఐ సంస్థ ఆంథ్రోపిక్ తన ఉద్యోగులకు కోట్ల రూపాయల వేతన ప్యాకేజీలు అందిస్తూ మరోసారి వార్తల్లో నిలిచింది. క్లాడ్ , మైథోస్ వంటి ఏఐ మోడళ్లను అభివృద్ధి చేస్తున్న ఈ సంస్థలో కొందరు సాంకేతిక ఉద్యోగుల వార్షిక ప్రాథమిక వేతనం ఏకంగా 13 కోట్ల రూపాయల వరకు ఉండటం చర్చనీయాంశమైంది. ఇవి కేవలం బేస్ పే మాత్రమే. బోనస్‌లు, స్టాక్ ఆప్షన్లు ఇందులో లేవు. ఇటీవల ముగిసిన భారీ నిధుల సమీకరణ తర్వాత ఆంథ్రోపిక్ విలువ 965 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఓపెన్‌ఏఐను అధిగమించి ప్రపంచంలోనే అత్యంత విలువైన ప్రైవేట్ ఏఐ కంపెనీల్లో ఒకటిగా అవతరించింది. కొత్తగా సమీకరించిన నిధులను కంప్యూటింగ్ సామర్థ్యాల పెంపు, అధునాతన ఏఐ మోడళ్ల అభివృద్ధి, భద్రతా పరిశోధనల కోసం వినియోగించనున్నట్లు సంస్థ తెలిపింది.

హెచ్-1బీ దరఖాస్తులతో వెలుగు చూసిన జీతాలు

అమెరికా ప్రభుత్వానికి సమర్పించిన హెచ్-1బీ వీసా దరఖాస్తుల ఆధారంగా ఈ వేతన వివరాలు బయటకు వచ్చాయి. బిజినెస్ ఇన్‌సైడర్ విశ్లేషణ ప్రకారం, "మెంబర్ ఆఫ్ టెక్నికల్ స్టాఫ్" హోదాలో ఉన్న ఇద్దరు ఉద్యోగులకు వరుసగా 1.12 మిలియన్ డాలర్లు, 1.38 మిలియన్ డాలర్ల వార్షిక బేస్ పే నమోదు అయింది. అయితే ఈ హోదాను సంస్థ వివిధ సాంకేతిక విభాగాల్లో ఉపయోగిస్తుండటంతో వారి ఖచ్చితమైన బాధ్యతలు వెల్లడికాలేదు. అలాగే ఈ గణాంకాల్లో స్టాక్ అవార్డులు, పనితీరు బోనస్‌లు చేర్చలేదు.

హెచ్-1బీ దరఖాస్తుల ప్రకారం ప్రధాన విభాగాల్లో వార్షిక బేస్ పే ఇలా ఉంది..

మెంబర్ ఆఫ్ టెక్నికల్ స్టాఫ్: రూ.1.26 కోట్లు - రూ.13.02 కోట్లు

మెంబర్ ఆఫ్ టెక్నికల్ స్టాఫ్ (మేనేజర్): రూ.1.26 కోట్లు - రూ.8.02 కోట్లు

రీసెర్చ్ ఫోర్స్‌మెంట్ లెర్నింగ్ రీసెర్చర్: రూ.1.06 కోట్లు -- రూ.4.71 కోట్లు

ప్రొడక్ట్ డిజైన్ మేనేజర్: రూ.1.32 కోట్లు - రూ.3.60 కోట్లు

ప్రొడక్ట్ ఆపరేషన్స్: రూ.1.17 కోట్లు - రూ.4.71 కోట్లు

అకౌంటింగ్: రూ.1.33 కోట్లు - రూ.2.17 కోట్లు

కమర్షియల్ కౌన్సెల్: రూ.1.87 కోట్లు - రూ.3.01 కోట్లు

ఫైనాన్స్ అండ్ స్ట్రాటజీ: రూ.1.72 కోట్లు - రూ.2.92 కోట్లు

మార్కెటింగ్: రూ.1.50 కోట్లు - రూ.1.88 కోట్లు


రిసెర్చ్ ఆపరేషన్స్: రూ.1.17 కోట్లు - రూ.4.71 కోట్లు

టెక్నికల్ సేల్స్: రూ.1.46 కోట్లు - రూ.4.71 కోట్లు

టాలెంట్ కోసం పోటీ


అమెరికాలో హెచ్-1బీ వీసాలపై అనిశ్చితి కారణంగా అనేక కంపెనీలు నియామకాలను తగ్గిస్తున్నప్పటికీ, ఆంథ్రోపిక్, ఓపెన్‌ఏఐ, ఎన్విడియా వంటి ఏఐ సంస్థలు మాత్రం అత్యుత్తమ ప్రతిభను ఆకర్షించేందుకు నియామకాలను వేగవంతం చేస్తున్నాయి. 2026 ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల్లోనే ఆంథ్రోపిక్ సుమారు 80 హెచ్-1బీ ఉద్యోగాలకు సర్టిఫికేషన్ పొందినట్లు సమాచారం. అత్యున్నత స్థాయి వేతనాలతో పాటు భారీ స్టాక్ ఆప్షన్లు ఇవ్వడం ద్వారా ఉద్యోగులను సంస్థలోనే కొనసాగించే వ్యూహాన్ని ఆంథ్రోపిక్ అమలు చేస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.

150 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు షాక్.. అందరూ లేఆఫ్



అమెరికాకు చెందిన రిటైల్ టెక్నాలజీ సంస్థ హై-వీ (ఎఐ-ఎవవ) భారత్‌లోని తన ఇంజినీరింగ్ సెంటర్‌ను ఆకస్మికంగా మూసివేయడంతో సుమారు 150 మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఒక్కరాత్రిలోనే ఉద్యోగాలు కోల్పోయారు. ఉద్యోగులను రాత్రి 9 గంటలకు మైక్రోసాఫ్ట్ టీమ్స్ వీడియో కాల్‌కు ఆహ్వానించిన సంస్థ, రీస్ట్రక్చరింగ్‌లో భాగంగా భారత ఇంజినీరింగ్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఉద్యోగులకు ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే వారి కార్పొరేట్ యాక్సెస్ కూడా నిలిపివేయబడింది. ఈ ఘటనపై మాజీ ఉద్యోగి ఒకరు రెడ్డిట్‌లో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇంటర్న్‌గా చేరి దాదాపు రెండేళ్లలో పూర్తి స్థాయి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఎదిగిన తాను, "ఒక్క సమావేశంతో అంతా ముగిసిపోయింది" అని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాకుండా సంస్థ నుంచి సెవరెన్స్ ప్యాకేజీ లేదా ఎటువంటి ఆర్థిక పరిహారం కూడా అందలేదని పేర్కొన్నాడు. రియాక్ట్, నోడ్ జేఎస్, జావా స్క్రిప్ట్, టైప్ స్క్రిప్ట్ వంటి టెక్నాలజీల్లో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ, ఒక్కసారిగా ఉద్యోగం కోల్పోవడం తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసిందని తెలిపాడు. ఈ అకస్మాత్తు తొలగింపులపై సోషల్ మీడియాలో తీవ్ర చర్చ జరిగింది. ఉద్యోగులకు కనీస నోటీసు లేకుండా మొత్తం టీమ్‌ను తొలగించడం చట్టబద్ధమేనా? అనే ప్రశ్నలు నెటిజన్లు లేవనెత్తుతున్నారు. కొందరు ఉద్యోగుల ఆరోపణల ప్రకారం, తొలగింపుల అనంతరం సంస్థ భారత విభాగానికి సంబంధించిన లింక్డ్‌ఇన్ పేజీతో పాటు పలు పోస్టులను కూడా తొలగించినట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలపై సంస్థ అధికారికంగా స్పందించలేదు. ఇదిలా ఉండగా, హై-వీ ఇండియా ఇంజినీరింగ్ డైరెక్టర్ అమిత్ గోయల్ లింక్డ్‌ఇన్‌లో స్పందిస్తూ, భారత ఇంజినీరింగ్ కేంద్రాన్ని మూసేసినట్లు ధ్రువీకరించారు. ప్రభావితమైన ఇంజినీర్లు అత్యుత్తమ ప్రతిభ కలిగినవారని, వారికి కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సహకరించాలని తన పరిచయ వర్గాలను కోరారు. అయితే ఉద్యోగుల ఆరోపణల్లో పేర్కొన్న సెవరెన్స్ ప్యాకేజీ, నోటీసు వంటి అంశాలపై సంస్థ ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

కాపర్‌ను తరచూ తీసుకుంటే మెదడు ఆరోగ్యం పదిలం.. అధ్యయనాల్లో వెల్లడి..



మెదడు ఆరోగ్యాన్ని కాపాడడంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శరీరానికి అవసరమైన సూక్ష్మ ఖనిజాల్లో ఒకటైన కాపర్ (రాగి) మెదడు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఇప్పటికే తెలిసిన విషయమే. తాజాగా వెలువడిన ఓ ప్రయోగాత్మక అధ్యయనం ప్రకారం, నియంత్రిత మోతాదులో కాపర్‌ను ఉపయోగించడం వల్ల మెదడులో పేరుకుపోయే హానికరమైన ప్రోటీన్లను తగ్గించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే ఈ పరిశోధన ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, దీనిని ప్రస్తుతం చికిత్సగా పరిగణించరాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అల్జీమర్స్ వంటి నాడీ సంబంధిత వ్యాధుల్లో మెదడులో విషపూరిత ప్రోటీన్లు పేరుకుపోవడం ప్రధాన కారణంగా భావిస్తారు. ఈ ప్రోటీన్లు మెదడు కణాల మధ్య సమాచార మార్పిడిని దెబ్బతీసి జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. తాజా ప్రయోగశాల అధ్యయనంలో నియంత్రిత మోతాదులో కాపర్ ఇవ్వడం వల్ల మెదడు కణాల మధ్య సమాచార ప్రసారం మెరుగుపడటంతోపాటు హానికరమైన ప్రోటీన్ల ప్రభావం తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు.

మెదడు పనితీరుకు కీలకం..

కాపర్ శరీరానికి చాలా తక్కువ మోతాదులో అవసరమయ్యే సూక్ష్మ ఖనిజం. ఇది మెదడులో న్యూరోట్రాన్స్‌మిటర్ల పనితీరును మెరుగుపరచడం, వివిధ ఎంజైమ్‌ల కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం, ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించడం వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుంది. అలాగే మెదడు కణాలను రక్షించే న్యూరోప్రొటెక్టివ్ పాత్ర కూడా పోషిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే శరీరంలో కాపర్ మోతాదు సమతుల్యంగా ఉండటం చాలా ముఖ్యం. కాపర్ ఎక్కువైనా, తక్కువైనా మెదడు పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. కాపర్ అసమతుల్యత వల్ల ఆక్సిడేటివ్ ఒత్తిడి పెరిగి మెదడు కణాలు దెబ్బతినడం, న్యూరో ఇన్‌ఫ్లమేషన్ పెరగడం, కణాల్లో శక్తిని ఉత్పత్తి చేసే మైటోకాండ్రియా పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇవన్నీ జ్ఞాపకశక్తి, నేర్చుకునే సామర్థ్యాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంటుంది. మెదడులోని ప్రోటీన్లు సాధారణంగా నాడీ వ్యవస్థ పనితీరుకు అవసరమైనవే. కానీ బీటా-అమిలాయిడ్, టావు వంటి కొన్ని ప్రోటీన్లు అసాధారణంగా పేరుకుపోతే అవి విషపూరితంగా మారి మెదడు కణాల మధ్య సమాచార మార్పిడిని అడ్డుకుంటాయి. అల్జీమర్స్ వ్యాధిలో ఈ ప్రోటీన్లు పేరుకుపోవడాన్ని ప్రధాన లక్షణంగా గుర్తించారు. తాజా పరిశోధనలు కాపర్ థెరపీ ద్వారా ఈ ప్రక్రియను కొంతవరకు నియంత్రించే అవకాశాన్ని పరిశీలిస్తున్నాయి.


జంతువులపై మాత్రమే అధ్యయనాలు..

అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధారాలు ప్రయోగశాలల్లో జంతువులపై నిర్వహించిన అధ్యయనాలకే పరిమితమయ్యాయి. మానవుల్లో ఇదే ఫలితాలు వస్తాయో లేదో నిర్ధారించడానికి మరిన్ని క్లినికల్ అధ్యయనాలు అవసరమని పరిశోధకులు చెబుతున్నారు. అందువల్ల కాపర్ థెరపీని ఇప్పుడే అల్జీమర్స్ లేదా ఇతర మెదడు వ్యాధులకు నిర్ధారిత చికిత్సగా భావించలేమని స్పష్టం చేస్తున్నారు. కాపర్ ను ఎక్కువ మోతాదులో తీసుకోవడం కూడా ప్రమాదకరమే. అధిక కాపర్ వల్ల శరీరంలోని ఇతర ఖనిజాల సమతుల్యత దెబ్బతినడంతోపాటు విషపూరిత ప్రభావాలు కలిగే అవకాశం ఉంటుంది. అందువల్ల వైద్యుల సలహా లేకుండా కాపర్ సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సమతుల్య ఆహారం కీలకం..

మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవడం అత్యంత ముఖ్యం. గింజలు, విత్తనాలు, సంపూర్ణ ధాన్యాలు వంటి కాపర్ కలిగిన సహజ ఆహారాలను మితంగా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. స్వయంగా సప్లిమెంట్లు వాడకుండా, అవసరమైతే వైద్యుల సలహాతో మాత్రమే వాటిని ఉపయోగించడం సురక్షితం. అయితే కాపర్ మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడే అవకాశం ఉందని తాజా పరిశోధనలు సూచిస్తున్నప్పటికీ, అల్జీమర్స్ వంటి వ్యాధులను నివారించడంలో లేదా చికిత్స చేయడంలో ఇది ఎంతవరకు ప్రభావవంతమో చెప్పడానికి ఇంకా సమయం పడుతుంది. కాబట్టి ప్రస్తుతానికి సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, వైద్యుల సూచనలు పాటించడమే మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకునే ఉత్తమ మార్గంగా నిపుణులు సూచిస్తున్నారు.

శరీరంలోని వేడిని తగ్గించడంలో కీరదోస, పుచ్చకాయ..
ఏది ఉత్తమంగా పనిచేస్తుంది..?



వ్యాయామం, ఆహారం ఎంత ముఖ్యమో వేసవిలో శరీరానికి తగినంత నీరు అందించడం కూడా అంతే అవసరం. ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో హీట్ స్ట్రెస్, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. శరీరంలోని ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడంలో, వేడి ప్రభావాన్ని తగ్గించడంలో కీరదోసకాయ, పుచ్చకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే ఆహారాలు కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే వీటిని సరైన పరిమాణంలో, సరైన సమయంలో తీసుకుంటేనే పూర్తి ప్రయోజనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. హీట్ స్ట్రెస్ అంటే శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను నియంత్రించలేని పరిస్థితి. ముఖ్యంగా తీవ్రమైన ఎండల్లో ఎక్కువసేపు గడిపినప్పుడు అలసట, తల తిరగడం, అధికంగా చెమటలు పట్టడం, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో శరీరానికి నీరు, ఎలక్ట్రోలైట్లను అందించే ఆహారాలు తీసుకోవడం చాలా అవసరం.

పోషకాలు అధికమే..

కీరదోసకాయలో సుమారు 95 శాతం వరకు నీరు ఉంటుంది. అందువల్ల ఇది శరీరానికి క్రమంగా నీటిని అందించడంలో సహాయపడుతుంది. అలాగే పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలోని వేడిని తగ్గించడంతోపాటు జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల వేసవిలో రోజువారీ ఆహారంలో కీరదోసకాయను చేర్చడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పుచ్చకాయలో 92 శాతం వరకు నీరు ఉంటుంది. ఇందులో సహజ చక్కెరలు, ఎలక్ట్రోలైట్లు, లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటాయి. ఇవి శరీరానికి త్వరగా నీటిని అందించడమే కాకుండా వేడి కారణంగా తగ్గిన శక్తిని తిరిగి అందించడంలో, ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే పుచ్చకాయను భోజనం చేసిన వెంటనే తినకూడదని, పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రయోజనాలు కాస్త భిన్నం..

కీరదోసకాయ, పుచ్చకాయ రెండూ శరీరాన్ని చల్లబరచడంలో ఉపయోగపడినా వాటి ప్రయోజనాలు కొంత భిన్నంగా ఉంటాయి. కీరదోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండి శరీరానికి నెమ్మదిగా హైడ్రేషన్ అందిస్తుంది. పుచ్చకాయ మాత్రం సహజ చక్కెరల కారణంగా త్వరగా శక్తిని, నీటిని అందిస్తుంది. అలాగే పుచ్చకాయలో ఎలక్ట్రోలైట్లు కొంత ఎక్కువగా ఉండగా, కీరదోసకాయ తక్కువ కేలరీలతో ఎక్కువసేపు చల్లదనాన్ని అందిస్తుంది. హీట్ స్ట్రెస్‌ను తగ్గించడంలో ఏది మంచిదన్నది వ్యక్తిగత అవసరాలపై ఆధారపడి ఉంటుంది. శరీరానికి దీర్ఘకాలం చల్లదనం, తక్కువ కేలరీలతో హైడ్రేషన్ కావాలనుకునేవారికి కీరదోసకాయ మంచి ఎంపిక. త్వరగా నీరు, శక్తి అందించాలంటే పుచ్చకాయ ఉపయోగపడుతుంది. రెండింటినీ సమతుల్యంగా తీసుకోవడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుంది.

ఎలా తీసుకోవాలి..

వేసవిలో కీరదోసకాయను సలాడ్ రూపంలో లేదా నీటిలో ముక్కలు వేసి ఇన్‌ఫ్యూజ్డ్ వాటర్‌గా తీసుకోవచ్చు. పుచ్చకాయను మధ్యాహ్నం సమయంలో చిరుతిండిగా తినడం మంచిది. ప్యాకెట్ జ్యూస్‌లకు బదులుగా తాజా పండ్లనే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ప్రతి ఒక్కరూ వీటిని ఒకే విధంగా తీసుకోవడం సరైంది కాదు. మధుమేహం ఉన్నవారు పుచ్చకాయను పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు పొటాషియం మోతాదును దృష్టిలో పెట్టుకుని పుచ్చకాయ వినియోగాన్ని నియంత్రించాలి. ఇక వేసవిలో హీట్ స్ట్రెస్ నుంచి రక్షణ పొందాలంటే కీరదోసకాయ, పుచ్చకాయ రెండింటినీ సమతుల్యంగా

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

అఖిలేశ్ సవాలును స్వీకరించిన యోగి.. ఇక సమరమే..



లక్నో: మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ అయోధ్య నుంచి పోటీ చేస్తే.. తానూ అదే నియోజక వర్గం నుంచి బరిలో ఉంటానని సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం గోరఖ్‌పూర్‌లో జరిగిన బహిరంగ సభలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. యోగి అయోధ్య నుంచి పోటీ చేయాలని అఖిలేశ్ యాదవ్ సవాల్ విసిరిన నేపథ్యంలో ఆయన స్పందించారు. అఖిలేశ్ అక్కడి నుంచి నామినేషన్ దాఖలు చేస్తే తాను కూడా అదే నియోజకవర్గం నుంచి నామినేషన్ వేస్తానని యోగి స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య నేరుగా పోటీ జరగాలని అన్నారు. అఖిలేశ్ యాదవ్‌కు నేరుగా పోటీ చేసే ధైర్యం లేదని యోగి విమర్శించారు. బలహీనులు ఎప్పుడూ వెనుక నుంచి దాడి చేస్తారని వ్యాఖ్యానించారు. సమాజ్‌వాదీ పార్టీ మాఫియా శక్తులపై ఆధారపడుతోందని, యువతకు ఉపాధి అవకాశాలను దెబ్బతీసిందని, మహిళలు, వ్యాపారుల భద్రతకు ముప్పు కలిగించిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లో గతంలో సమాజ్‌వాదీ పార్టీ పాలనలో గూండాగిరి, అరాచకం, అల్లర్లు, కర్ఫ్యూలు కొనసాగాయని యోగి ఆరోపించారు. ఆ పార్టీకి ప్రతి మాఫియా ముఠా మిత్రపక్షమేనని విమర్శించారు. ప్రజలను ఆ పార్టీ ఎప్పుడూ మోసం చేస్తోందని అన్నారు. మాఫియా కార్యకలాపాలకు పాల్పడేవారిని చట్టం ద్వారా కఠినంగా అణచివేస్తామని హెచ్చరించారు. నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఇప్పటికే గూండాలు, మాఫియా ముఠాల ఆగడాలను నియంత్రించిందని, మరోసారి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోందని చెప్పారు. మరోవైపు, ఝంగహా ప్రాంతం నుంచి చదువుకోవడానికి వచ్చిన 12--13 ఏళ్ల బాలుడి హత్య ఘటనను కూడా యోగి ప్రస్తావించారు. ఆ బాలుడి విషయంలో ప్రతిపక్షాలు కనీసం సంతాపం కూడా తెలియజేయలేదని విమర్శించారు. బాధిత కుటుంబాన్ని తాను పరామర్శిస్తానని చెప్పారు. వీధుల్లో అశాంతికి కారణమవుతున్న వారిని గుర్తించి, బాధ్యులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గోరఖ్‌పూర్‌లోని క్యాంపియర్‌గంజ్‌లో ఉత్తరప్రదేశ్ తొలి అటవీ, ఉద్యానవన విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అయోధ్య కేంద్రంగా యోగి, అఖిలేశ్ మధ్య రాజకీయ సవాళ్లు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికల సమయానికి ఈ సవాల్‌ను అఖిలేశ్ ఎలా స్పందిస్తారన్నది రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చా.. జీతాలు పెంచారా?



న్యూఢిల్లీ: తాము ఉద్యోగుల ఆదాయానికి పన్ను మినహాయింపు కల్పించామని చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. మరి మీరు ఉద్యోగుల జీతాలు పెంచారా? కొత్తగా ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారని పారిశ్రామికవేత్తలను సూటిగా ప్రశ్నించారు. తాజాగా ఎఫ్ఐసీసీఐ శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో 30 శాతంగా ఉన్న కార్పొరేట్ పన్నును తాము 22 శాతానికి తగ్గించామని, రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను భారం కూడా లేకుండా చేశామని మోదీ గుర్తుచేశారు. ప్రభుత్వం ఇంతటి రాయితీలు కల్పిస్తే పరిశ్రమలు కూడా ఉద్యోగుల జీతాలు పెంచి, కొత్త నియామకాలు చేపట్టాలని సూచించారు. అనంతరం పన్ను మినహాయింపులతో ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పెరిగిందని చెప్పారు. గతంలో ఆదాయపు పన్ను రిటర్నుల ప్రాసెసింగ్‌కు నెలల సమయం పట్టేదని, అయితే ఇప్పుడు మాత్రం అది వారంలోపే పూర్తవుతోందని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు భారత పరిశ్రమలు దేశీయ మార్కెట్‌కే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా పోటీపడాలని మోదీ పిలుపునిచ్చారు. దిగుమతులపై మాత్రమే ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీని పెంచాలని సూచించారు. ఇప్పటికే ఫార్మా రంగంలో ఔషధాల తయారీలో భారత్ బలంగా ఉన్నప్పటికీ, వాటి తయారీకి అవసరమైన ముడి పదార్థాలను మాత్రం దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని మోదీ అన్నారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, అక్టోబర్‌లో వస్తు ఎగుమతులు దాదాపు 50 బిలియన్ డాలర్లకు చేరాయని ఆయన తెలిపారు. 'వికసిత్ భారత్ అనేది నినాదం కాదు.. అదొక నిబద్ధత' అని మోదీ పేర్కొన్నారు.

స్టాలిన్‌ను ఓడించిన టీవీకే ఎమ్మెల్యే వీఎస్ బాబు కన్నుమూత



చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టించిన కొళత్తూరు శాసనసభ నియోజకవర్గ టీవీకే ఎమ్మెల్యే వీఎస్ బాబు (75) కన్నుమూశారు. దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న ఎమ్మెల్యే వీఎస్ బాబు సెప్టెంబర్ 9న ఎంజీఎం ఆసుపత్రిలో చేరారు. అప్పటి నుంచి ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం గుండెపోటు రావడంతో ఈ మధ్యాహ్నం 2 గంటల 24 నిమిషాలకు మరణించారని ఆసుపత్రి మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ రాజేష్ అగర్వాల్ అధికారిక ప్రకటనలో తెలిపారు. కాగా, ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధినేత స్టాలిన్‌పై 8వేల 795 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తమిళనాడులో కొళత్తూరు అసెంబ్లీ కీలక నియోజకవర్గం. ప్రతిపక్ష డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కంచుకోట. 2011, 2016, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంకే స్టాలిన్ వరుస విజయాల్ని సాధించారు. అయితే, ఈఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంకే స్టాలిన్ కంచుకోటకు బీటలు వారాయి. 2011 నుండి వరుసగా మూడుసార్లు గెలిచిన స్టాలిన్ కంచుకోటను తమిళగ వెట్రి కళగం అభ్యర్థి వీఎస్ బాబు బద్దలు కొట్టారు. 22 రౌండ్ల ఓట్ల లెక్కింపు తర్వాత వీఎస్ బాబుకు 82,997 ఓట్లు (45.09%) రాగా, ఎంకే స్టాలిన్‌కు 74,202 ఓట్లు (40.32%) వచ్చాయి. వీఎస్ బాబు 8,795 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే అభ్యర్థి పి.సంతాన కృష్ణన్‌కు 18,430 ఓట్లు (10.01%) వచ్చాయి. క్షేత్రస్థాయిలో వీఎస్ బాబు ప్రజలతో మమేకమైన తీరు, పార్టీ శ్రేణుల సమష్టి కృషితో ఆయన ఈ అనూహ్య విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలానికే ఆయన అకాల మరణం చెందడం రాజకీయంగా తీరని లోటుగా మారింది. వీఎస్ బాబు మరణవార్తతో కొళత్తూరు నియోజకవర్గంతో పాటు టీవీకే శ్రేణులలో శోకసంద్రం నెలకొంది. సాధారణ కార్యకర్తల నుంచి నియోజకవర్గ స్థాయి నేతల వరకు ఆయన సేవలను స్మరించుకుంటున్నారు. నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన నేతగా, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధిగా ఆయనకు గుర్తింపు ఉంది. 2026 ఎన్నికల ఫలితాల్లో కీలక మలుపుగా నిలిచిన కొళత్తూరు విజయం వెనుక ఉన్న నేతగా వీఎస్ బాబు పేరు తమిళనాడు రాజకీయ చరిత్రలో నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నేతలు, శ్రేణులు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. కొళత్తూరు ఓటమితో పాటు రాష్ట్రంలో డీఎంకే అధికారం కోల్పోవడం ఎంకే స్టాలిన్ రాజకీయ ప్రస్థానంలో ఎదురుదెబ్బగా నిలిచింది ఆయన పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నప్పటికీ సభలో సభ్యత్వం లేకపోవడం, పార్టీ నేతృత్వ సమీకరణాలు వంటి కొన్ని కీలక ఇబ్బందులు, మార్పులు చోటుచేసుకున్నాయి.

రాజ్యాంగ హక్కును విధ్వంసం చేస్తే ప్రజా పోరాటాలు తప్పవు

22న జరిగే ప్రజా సదస్సును విజయవంతం చేద్దాం

రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక వేదిక పిలుపు



హైదరాబాద్(లోకల్ గైడ్): మార్పులు, చేర్పులు, కూర్పుల పేరుతో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును విధ్వంసం చేసే చర్యలకు పాల్పడితే సహించేది లేదని, ఓటు హక్కును కాపాడుకోడానికి ప్రజల పోరాటాలు తప్పవని రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక వేదిక హెచ్చరించింది. ఈ అప్రజాస్వామిక చర్యలపై ప్రజలకు స్పష్టమైన అవగాహనా కల్పించేందుకే ప్రజా సదస్సును నిర్వహిస్తున్నట్లు వేదిక పేర్కొంది. "ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) -- రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాళ్లు"

అనే అంశంపై, ఈ నెల 22న ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య భవన్ ఆడిటోరియంలో నిర్వహించనున్న ప్రజా సదస్సుకు సంబంధించిన పోస్టర్ ను, కరపత్రాన్ని గురువారం నాడు బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవన్ లో రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక వేదిక(ఎఫ్.సి.డి) విడుదల చేసింది.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక కన్వీనర్ డాక్టర్ కె. రామచంద్ర మూర్తి మాట్లాడుతూ, ఓటర్ల జాబితాల విశ్వసనీయతపైనే ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నప్పుడు ఎన్నికలపై విశ్వసనీయత ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మహారాష్ట్రలో భారీ స్థాయిలో ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలు ఉన్నట్లు వచ్చిన నివేదికలను ఆయన ప్రస్తావిస్తూ, ఎన్నికల సంఘం తీసుకుంటున్న నిర్ణయాలు, చర్యలు చూస్తుంటే అది ప్రభుత్వ జేబు సంస్థగా మారిందన్న అనుమానాలు కలుగుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మేధావులు, పౌర సమాజ సంస్థలు, యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 22న తమ వేదిక నిర్వహిస్తున్న ప్రజా సదస్సుకు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు.

సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగుతోందని, దాని చట్టబద్ధత, రాజ్యాంగబద్ధతపై పలు సందేహాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఓటర్ల మ్యాపింగ్ అవసరం ఎందుకు వచ్చిందని, ఇలాంటి నిబంధనలు రాజ్యాంగంలో లేదా చట్టంలో ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగం పట్ల పూర్తిస్థాయిలో అవగాహన లేని పరిస్థితుల్లోనే పౌరుల నుంచి ప్రకటనలు, ధ్రువీకరణలు కోరుతున్నట్లు ఆయన అన్నారు. అలాగే ఓటర్ల పేర్లను తొలగించేందుకు పెద్ద సంఖ్యలో ఫారం-7 దరఖాస్తులు సమర్పించడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే వ్యక్తి వందలాది మంది ఓటర్లకు సంబంధించి దరఖాస్తులు సమర్పించినట్లు ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కేసులు నమోదైన విషయాన్ని ఆయన గుర్తుచేసారు. ఈ ప్రక్రియపై ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న తీరుపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, చొరబాటుదారుల విషయంలో ఎన్నికల సంఘం చేస్తున్న ప్రకటనలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ ప్రక్రియ ప్రజల్లో గతంలో ఎన్నడూ లేనంతగా ఆందోళనకు కారణమైందని, రాజ్యాంగ ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతోందని జస్టిస్ సుదర్శన్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, ఓటర్ల పేర్ల తొలగింపు, మార్పులకు సంబంధించిన అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియలో జరుగుతున్న అప్రజాస్వామిక చర్యలను దృష్టిలో ఉంచుకుని దీనిపై తీవ్రమైన ప్రజా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంతో సుమారు 50 మంది మేధావులు ఎఫ్.సి.డి వేదికగా ఒక్కటయ్యారని ఆయన తెలిపారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. జ్యోతి కిరణ్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక వేదిక ఏర్పాటైన తర్వాత, హైదరాబాద్ లో ఈ నెల 22న నిర్వహిస్తున్న తొలి బహిరంగ సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ, దాని వల్ల ఎదురయ్యే పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పౌరులు, మేధావులు, పౌర సమాజ సంస్థలు, ప్రజాస్వామ్య హక్కుల కార్యకర్తలు ఈ సదస్సుకు హాజరై చర్చల్లో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక వేదిక సభ్యులు కె.విరాహత్ అలీ, రమ్యాన్, కో-ఆర్డినేటర్ దీప్తి బత్తిని తదితరులు పాల్గొన్నారు.

గొంతు ఇన్ఫెక్షన్ కు చికిత్స కోసంవెళ్లిన వ్యక్తి

టిఆర్ జీ ఆసుపత్రిలో మృతి. ...

- ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల (ఆరోపణ)ఆందోళన.
- మైలార్దేవ్ పల్లి దుర్గానగర్ ధనార్జనే ధ్యేయంగా టిఆర్జి హాస్పిటల్ నిర్వాహకం.
- అనుభవం లేని వైద్యులచే చికిత్సలు- అమాయకుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోనే అధికారులు లేరా..?.
- వైద్యశాఖ అధికారులు, పోలీసులను డబ్బులతో మేనేజ్ చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యంపై ఆరోపణలు.



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృత్యువాత పడిన ఘటన దుర్గానగర్‌లోని టీఆర్‌జీ ఆసుపత్రిలో వెలుగు చూసింది. గొంతు ఇన్ఫ్?క్షన్‌తో వైద్యం చేయించుకునేందుకు వెళ్లిన వ్యక్తి ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో విషాదంలో మునిగింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగా అమాయకుడి ప్రాణాలు కోల్పోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే... జల్‌పల్లికి చెందిన జగన్(38) గురువారం ఉదయం గొంతు ఇన్ఫ్?క్షన్‌తో బాధపడుతూ చికిత్స నిమిత్తం దుర్గానగర్‌లోని టీఆర్‌జీ ఆసుప్రతికి వెళ్లాడు. ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్న సమయంలో ఆయనకు అధిక రక్తపోటుతో పాటు గుండె ప్పి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో పరిస్థితి విషమించి జగన్ మృతి చెందాడు. అయితే సాధారణ గొంతు ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రికి వచ్చిన వ్యక్తి మృతి చెందడంపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు సరైన సమయంలో తగిన చికిత్స అందించకపోవడం వల్లే జగన్ మృతి చెందాడని, ఆసుపత్రి యాజమాన్యం సమాధానం చెప్పాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో అక్కడ కొంత సేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మృతుడు జగన్‌కు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో భార్యపిల్లలు దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయారు. కుటుంబ సభ్యుల ఆందోళన నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యం రూ. 13 లక్షల నష్టపరిహారం చెల్లించేందుకు అంగీకరించినట్లు తెలుస్తుంది. మృతుడి సోదరుడు యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

యూఎస్ డ్రీమ్స్‌కు బ్రేకులు!

విదేశీయుల అవకాశాల నిబంధనలు మరింత కఠినతరం పీఈఆర్ఎం సర్టిఫికేషన్ నియమాలు కూడా.. కార్మికుల నియామక ప్రక్రియలో మార్పులు అమెరికా నిపుణులు లేకపోతేనే విదేశీయులకు అవకాశాలు అమెరికా కార్మిక శాఖ ప్రతిపాదన




అమరావతి: విదేశీయుల అమెరికా డాలర్ డ్రీమ్స్‌కు డోనాల్డ్ ట్రంప్ సర్కారు మరిన్ని బ్రేకులు వేస్తోంది. ప్రధానంగా అమెరికాలో వృత్తి నైపుణ్యంతో కూడిన ఉద్యోగాల్లో విదేశీయులకు అవకాశాల నిబంధనలను మరింత కఠినతరం చేయాలని నిర్ణయించింది. ప్రధానంగా ఫిజికల్ థెరపిస్టులు, నర్సుల నుంచి సైన్స్, ఆర్ట్స్ విభాగాల్లో అత్యున్నత నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్ వరకు వివిధ కేటగిరీల ఉద్యోగాలకు ఈ నిబంధనలను వర్తించనున్నాయి. ఈ మేరకు గ్రీన్‌కార్డ్ నిబంధనలను మరింత కఠినతరం చేస్తూ అమెరికా లేబర్ డిపార్ట్‌మెంట్ ప్రతిపాదనలను రూపొందించింది. ప్రోగ్రామ్ ఎలక్ట్రానిక్ రివ్యూ మేనేజ్‌మెంట్ (పీఈఆర్ఎం) కింద ఇమిగ్రేషన్ వీసా ప్రక్రియను సవరించాలని ప్రతిపాదించింది. పీఈఆర్ఎం నిబంధనలను ఇరవై ఏళ్ల తరువాత సవరించాలని నిర్ణయించడం గమనార్హం.

సవరణల్లోని ప్రధాన అంశాలు..

' టైలరింగ్ సంబంధిత ఉద్యోగాల్లో విదేశీయులకు ఇక నుంచి అవకాశాలు ఇవ్వరు. 'ఎక్కువ నైపుణ్యం, ఎక్కువ పారితోషకాలు లభించే ఉద్యోగాల్లో అమెరికన్లకే పెద్దపీట వేయాలని నిర్ణయించింది. అందుకే ఆ ఉద్యోగాలను అమెరికన్లతోనే భర్తీచేసేందుకు కాల వ్యవధిని పెంచారు. ఇప్పటివరకు వివిధ కేటగిరీల్లో ఉద్యోగాల కోసం అమెరికన్లు దరఖాస్తు చేసేందుకు 30 రోజుల గడువుతో నోటిఫికేషన్లు జారీచేస్తున్నారు. ఆ గడువులోగా అర్హులైన అమెరికన్లు లభించకపోతే విదేశీయులను ఆ ఉద్యోగాల్లో నియమిస్తున్నారు. ఈ 30 రోజుల గడువును 90 రోజులకు పెంచాలని ప్రతిపాదించారు. ఆ తర్వాతే ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో విదేశీయులకు అవకాశం కల్పించవచ్చు. ' ఇక ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో కంపెనీల యాజమాన్యాలకు ఉన్న ప్రత్యేక వెసులుబాటును రద్దుచేయాలని నిర్ణయించారు. కొన్ని ఉద్యోగాల భర్తీకోసం విదేశీయులు ఉత్తీర్ణత సాధించాల్సిన లేబర్ మార్కెట్ టెస్ట్‌ను కంపెనీల యాజమాన్యం అవసరమైతే రద్దుచేసేందుకు ఇప్పటివరకు అవకాశం ఉంది. దీంతో లేబర్‌మార్కెట్ టెస్ట్ నిర్వహించకుండానే విదేశీయులకు అమెరికన్ కంపెనీలు ఉద్యోగాల్లో నియమిస్తున్నాయి. అయితే, ఇక నుంచి లేబర్ టెస్ట్‌ను రద్దుచేసేందుకు అవకాశంలేదు. విదేశీయులు ఇక నుంచి కచ్చితంగా ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సిందే. ' కంపెనీల యాజమాన్యాలు అమెరికాలో విదేశీ కార్మికులకు శాశ్వత నివాసం కోసం స్పాన్సర్ చేసేందుకు అవకాశం కల్పించే పీఈఆర్ఎం సర్టిఫికేషన్ నిబంధనలను కూడా కఠినతరం చేశారు. విదేశీ ఉద్యోగులను నియమించే ముందు తగిన అర్హతలున్న ఔత్సాహికులైన అమెరికా నిపుణులు అందుబాటులో లేరని ముందుగా తగిన ఆధారాలతో స్పష్టతనివ్వాలి. ప్రధానంగా గత రెండేళ్లలో అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగించిన కంపెనీలు కచ్చితంగా ఆ నిబంధనను పాటించాలి. అనంతరమే విదేశీ కార్మికుల కోసం పీఈఆర్ఎం సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేయాలి. ' కంపెనీలు తమ సొంత నియామక ప్రక్రియను నిర్వహించేందుకు అవకాశం ఉండదు. అమెరికాలోని అన్ని కంపెనీలు విదేశీ ఉద్యోగులు, కార్మికుల నియామకం కోసం విధానపరమైన నియామక ప్రక్రియను పాటించాలి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఎలకమర్తి రంజిత్
www.localguidenews.com

మామ్ గిల్ట్ అంటే ఏంటో అప్పుడే తెలిసింది!



బాలీవుడ్‌లో కియారా అద్వానీ జర్నీ





దేదీప్యమానంగా సాగిపోతుంది. ఓవైపు నటిగా బిజీగా ఉంటూనే? కుటుంబ బాధ్యతలు అంతే విధిగా నిర్వర్తిస్తుంది. అమ్మగా సైతం ప్రమోషన్ రావడంతో? ఆ మాతృత్వపు మధిరమలను ఆస్వాదిస్తున్నారు. ఈనేపథ్యంలో తాజాగా గర్భధారణ సమయం నుంచి ప్రసవానంతరం దశ వరకు కియారా ఎదుర్కొన్న భావోద్వేగ మార్పుల గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తొలిసారి గర్భం దాల్చినప్పుడు ఎదురయ్యే హార్మోన్ మార్పులు, వాంతులు, శారీరక ఇబ్బందుల వల్ల ఎంతగానో ఇబ్బంది పడ్డానని కియారా గుర్తు చేసుకున్నారు. శ్రీశీంశీ =ష్ణఎ – చిన్నతనంలోనే అమ్మానాన్న దూరమై ఇల్లు లేక బాధపడ్డాను! ముఖ్యంగా తొలి మూడు నెలలు ఎవరికీ చెప్పలేక మనసులోని భావాలను పంచుకోవడానికి ఓ సరైన వేదిక కోసం వెతికానని తెలిపారు. ఆ సమయంలో తోటి నటీమణులు, తల్లులైన అలియా భట్, కత్రినా కైఫ్, పాత్ర లేఖలతో నిరంతరం టచ్‌లో ఉండి ఒకరికొకరు ధైర్యం చెప్పుకున్నామన్నారు. ఏ పరిశ్రమలోనైనా మహిళలను మహిళలే బాగా అర్థం చేసుకోగలరని కియారా అభిప్రాయపడ్డారు. ప్రసవానంతరం మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇవ్వడం ఎలా? కెరీర్‌ను, కుటుంబాన్ని ఒకే సమయంలో ఎలా బ్యాలెన్స్ చేయాలి? అనే విషయాలపై అలియా భట్‌తో ప్రత్యేకంగా చర్చించినట్లు కియారా తెలిపారు. ఒక వైపు కుటుంబం.. మరోవైపు వృత్తిని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళ్లడం చిన్న విషయం కాదు. ప్రస్తుతం కియారా రెండవ సారి గర్భం దాల్చిన సంగతి తెలిసిందే. మరికొన్ని నెలల్లో మరో బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ నేపథ్యంలోనే పరిశ్రమలో తోటి హీరోయిన్ల మధ్య ఇలాంటి ఆరోగ్యకరమైన బాండింగ్ ఉండటం తనకెంతో మానసిక ఊరటనిచ్చిందన్నారు. తొలి సంతానం పుట్టిన తర్వాత ఎదురైన ఒంటరితనాన్ని అధిగమించడానికి ఫ్రెండ్స్ గ్రూప్ ఒకరికొకరు సపోర్ట్‌గా నిలిచారని తెలిపారు. షూటింగ్‌లు, బిజీ షెడ్యూల్స్ మధ్య కూడా తల్లులుగా తమ బాధ్యతలను ఎలా నిర్వర్తిస్తున్నారనే అంశాలపై తరచూ ఫోన్లలో మాట్లాడుకుంటున్నట్లు తెలిపారు. ఇక కియారా సినిమాల విషయానికి వస్తే ఈ ఏడాది -టాక్సిక్- తో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమా వాటిని అందుకోవడంలో విఫలమైంది. ప్రస్తుతానికి బాలీవుడ్ లో కొత్త సినిమాలేవి కమిట్ అవ్వలేదు. ప్రసవం అనంతరమే మళ్లీ కొత్త ప్రాజెక్ట్ లకు ఒకే చెప్పే అవకాశం ఉంది. మరి తెలుగు సినిమాల విషయంలో కియారా పాజిటివ్ గా ఉందా? లేదా? అన్నది తెలియాలి. ఇప్పటికే రెండు సినిమాల్లో నటించింది. అందులో -భరత్ అనే నేను- మంచి విజయం సాధించగా మరో సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ఈ నేపథ్యంలో తదుపరి టాలీవుడ్ సినిమాల విషయంలో అమ్మడి నిర్ణయాలు ఎలా ఉంటాయి? అన్నది తెలియాలి.

‘కహో నా ప్యార్ హై’ ఎడిటింగ్‌లో ఏం జరిగిందంటే..: హృతిక్ రోషన్



తొలగించేవారని వెల్లడి

తండ్రి వెళ్లాక స్టూడియోకి వెళ్లి ఆ షాట్లను తిరిగి చేర్చేవాడినన్న హృతిక్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తన అరంగేట్ర చిత్రం ‘కహో నా ప్యార్ హై’ (2000) సమయంలో జరిగిన ఒక ఆసక్తికరమైన సంఘటనను గతంలో పంచుకున్నాడు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన తన తండ్రి రాకేశ్ రోషన్‌కు తెలియకుండానే ఎడిటింగ్‌లో కొన్ని మార్పులు చేసేవాడినని ఆయన వెల్లడించాడు. ఒక పాత ఇంటర్వ్యూలో హృతిక్ ఈ విషయాలను గుర్తుచేసుకున్నాడు.

తొలి సినిమా ఎడిటింగ్‌లో తండ్రి కఠినంగా ఉండేవారని చెప్పిన హృతిక్

తాను బాగా చేసిన షాట్లను కూడా రాకేశ్ రోషన్ తొలగించేవారని వెల్లడి

సినిమా ఎడిటింగ్ ప్రక్రియలో రాకేశ్ రోషన్ ఎంతో కఠినంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించేవారని హృతిక్ తెలిపాడు. కొడుకు అనే మమకారం చూపకుండా, తాను ఎంతో బాగా నటించానని భావించిన షాట్లను కూడా తండ్రి నిర్దాక్షిణ్యంగా తొలగించేవారని చెప్పాడు. తాను ఎంతో కష్టపడి చేసిన సన్నివేశాలు కత్తెరకు గురవుతుండటంతో హృతిక్ కొంత బాధపడేవారు. ఈ క్రమంలోనే ఆయన ఒక ఉపాయం ఆలోచించారు.



రోజూ ఎడిటింగ్ పనులు ముగించుకుని రాకేశ్ రోషన్ ఇంటికి వెళ్లిన తర్వాత, హృతిక్ రహస్యంగా ఆటోలో తిరిగి ఎడిటింగ్ స్టూడియోకు వెళ్లేవాడు. తన వద్ద ఉన్న తాళాలతో రూమ్ తెరిచి, తండ్రి తొలగించిన షాట్లను తిరిగి సినిమాలో చేర్చేవాడు. ఆ మార్పులను ఎడిటర్‌కు చూపించి, సీన్ బాగుందో లేదో అడిగేవారు. ఎడిటర్ కూడా బాగుందని సంతృప్తి వ్యక్తం చేయడంతో, మరుసటి రోజు ఆ మార్పులను తన తండ్రికి చూపించమని కోరేవాడు.

ఆ సన్నివేశాలను చూసిన రాకేశ్ రోషన్, ఇదంతా తన కొడుకు చేసిన పనే అని గ్రహించి కొద్దిసేపు మౌనంగా ఉండిపోయేవారు. అయితే, ఆ మార్పుల వల్ల సీన్ మరింత మెరుగ్గా రావడంతో చివరకు వాటిని అంగీకరించేవారని హృతిక్ నవ్వుతూ చెప్పాడు. తండ్రీకొడుకుల మధ్య సాగిన ఈ దోబూచులాటల నడుమ రూపుదిద్దుకున్న ‘కహో నా ప్యార్ హై’ చిత్రం హృతిక్ కెరీర్‌లో ఒక సంచలన విజయంగా నిలిచిన సంగతి తెలిసిందే.

2024-26 మధ్య తెలుగులో వచ్చిన బెస్ట్ కంటెంట్ బేస్డ్ మూవీస్ ఇవేనా...



ఇండియన్ సినిమా ఇండస్ట్రీని శాసించే స్థాయికి తెలుగు సినిమా ఇండస్ట్రీ ఎదగడం చాలా గర్వకారణం... ఒకవైపు విజువల్ వండర్స్ ప్రపంచ స్థాయి ప్రేక్షకులను అలరిస్తుంటే, మరోవైపు కేవలం బలమైన కథ, కథనాలను నమ్ముకొని వచ్చిన ‘కంటెంట్ బేస్డ్’ సినిమాలు సైతం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. స్టార్ ఇమేజ్ కంటే కథే గొప్పదని ప్రూవ్ చేస్తూ 2024 నుంచి 2026 మధ్య ప్రేక్షకులను థియేటర్లకు రప్పించి ఘన విజయం సాధించిన ముఖ్య చిత్రాలపై ప్రత్యేకమైన విశ్లేషణ... హనుమాన్ తేజ సజ్జ హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ పరిమిత బడ్జెట్ లో వచ్చి భారీ విజయం సాధించింది. అద్భుతమైన విజువల్స్ తో ఆకట్టుకున్నప్పటికి కథలోని ఫ్యూర్ ఎమోషన్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. దర్శకుడు ప్లే కథ కి తగ్గట్టుగా స్క్రీన్ ప్లే లో వైవిధ్యాన్ని చూపించాడు. తెలుగు లో అప్పటివరకు స్కాం కి సంబంధించిన సినిమా రాకపోవడం, ఈ జనరేషన్ కి తగ్గట్టుగా సినిమా ఉండటంతో సూపర్ సక్సెస్ ని సాధించింది... కమిటీ కుర్రాళ్ళు ఒక రూరల్ బ్యాక్ డ్రాప్ కథతో వచ్చి ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. విలేజ్ లో ఉండే ఫ్రెండ్షిప్ ఎలా ఉంటుంది. ఒకరికోసం ఒకరు ఎలా నిలబడతారు అనే పాయింట్ ను బాగా చూపించారు. ప్రతి క్యారెక్టర్ ను బాగా వాడుకున్నారు. క కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన ఈ మూవీ కర్మ సిద్ధాంతానికి సంబంధించిన కథగా తెరకెక్కింది. ముఖ్యంగా స్క్రీన్ ప్లే తో మ్యాజిక్ చేశారు. దాంతో సగటు ప్రేక్షకుడు థ్రిల్ ఫీల్ అయ్యాడు. ముఖ్యంగా క్లైమాక్స్ మాత్రం చాలా రోజుల పాటు గుర్తుండిపోయింది. కథనంలో తీసుకున్న జాగ్రత్తల వల్ల సినిమా ఎక్కడ బోర్ కొట్టకుండా సాగింది... లక్కీ భాస్కర్ దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కిన ‘లక్కీ భాస్కర్’ సినిమాలో ఒక మధ్యతరగతి వ్యక్తి కుటుంబాన్ని పోషించడానికి ఎలా ఇబ్బంది పడుతాడు. పేదరికానికి చెక్ పెట్టడానికి ఆయన ఎలాంటి స్కామ్ చేశాడు. ఫైనల్ గా కోటీశ్వరుడు గా ఎలా ఎదిగాడు అనే కాన్సెప్ట్ ని గ్రిప్పింగ్ గా రాసుకొని చాలా బాగా చూపించారు. ముఖ్యంగా క్లైమాక్స్ ఎపిసోడ్ అయితే సినిమా మొత్తానికి హైలైట్ గా నిలిచిందనే చెప్పాలి. ఏది ఏమైనా కూడా ‘లక్కీ భాస్కర్’ సినిమా ప్రేక్షకులను విశేషంగా అలరించడానికి గల ముఖ్య కారణం అందులోని స్క్రీన్

200 ఏళ్ల చరిత్ర కలిగిన ఆభరణాలు.. కరీనాకపూర్ కు వారసత్వంగా ఇంకేం లభించాయంటే?



ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనాకపూర్ ఖాన్ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు.ఈమె ధరించిన 200 ఏళ్ల చరిత్ర కలిగిన ఒక రాజవంశ ఆభరణం వివాదానికి దారితీసింది. విషయంలోకి వెళ్తే దీపావళి సందర్భంగా ఈమె ధరించిన 30 క్యారెట్ల పచ్చ లాకెట్ పై పవిత్ర ఖురాన్ లోని ‘ఆయత్ అల్ – కుర్సీ’ వచనం చెక్కి ఉండడంతో ఇప్పుడు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ నేషనల్ మీడియా కోఆర్డినేటర్ అబ్బాస్ హఫీజ్.. కరీనాకపూర్ అలాగే ఆమె స్టైలిస్ట్ రియా కపూర్లకు నోటీసులు పంపించడంతో ఈ వివాదం కాస్త సోషల్ మీడియాలో ఒక్కసారిగా వైరల్ అయిపోయింది. ఈ ఒక్క ఘటనతో కరీనాకపూర్ కి తన భర్త కుటుంబం నుండి ఇంకెన్ని ఆస్తులు వారసత్వంగా లభించాయి అనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పటౌడీ, భోపాల్ రాజవంశానికి చెందిన సైఫ్ అలీ ఖాన్.. రాజకుటుంబం ద్వారా పొందిన వారసత్వ ఆభరణాలు, రాజ భవనాల హక్కులు సైఫ్ అలీ ఖాన్ ద్వారా తన భార్య కరీనాకపూర్ ఖాన్ కి కూడా సంక్రమించాయి. నిజానికి వీరి స్థిరాస్తుల వారసత్వం చుట్టూ కొన్ని చట్టపరమైన, ఆర్థిక వివాదాలు చుట్టుముట్టిన విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో రాజ కుటుంబం నుండి వీరికి లభించిన ఆస్తుల వివరాలు అన్ని ఇప్పుడు వైరల్ గా మారాయి. భోపాల్ చివరి నవాబ్ ఆయన హమీదుల్లా ఖాన్ కాలం నాటి అనగా 200 ఏళ్ల సంవత్సరాల క్రితం నాటి అరుదైన వజ్రాల ఆభరణం ‘కల్గి’ కరీనా కపూర్ కి వారసత్వంగా లభించింది. అయితే ఈ ఆభరణాన్ని 2012లో సైఫ్ అలీ ఖాన్ తన వివాహ సమయంలో ధరించగా.. 2026 దీపావళి వేడుకల్లో కరీనాకపూర్ ధరించి ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. ఈ 30 క్యారెట్ల అరుదైన బంగారు ఆభరణం సైఫ్ అలీ ఖాన్ నానమ్మ సాజిదా సుల్తాన్ కరీనాకపూర్ కి వారసత్వంగా అందించారు. దీంతోపాటు హర్యానాలోని గురుగ్రామ్ లో 10 ఎకరాల విస్తీర్ణంలో 150 గదులతో నిర్మించబడిన సుమారుగా రూ.800 కోట్ల విలువైన రాజభవనం కూడా ఉంది. నిజానికి ఈ ప్యాలెస్ సైఫ్ కి వారసత్వంగా నేరుగా లభించలేదు. సైఫ్ తండ్రి మన్సూర్ అలీ ఖాన్ మరణానికి ముందు దీనిని నీమ్రానా హోటల్స్ గ్రూప్ కి అద్దెకు ఇచ్చారు. ఆ తర్వాత సైఫ్ అలీ ఖాన్ తన సినిమాల ద్వారా వచ్చిన సంపాదనతో ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించి.. ఆ ప్యాలెస్ ను సొంతం చేసుకున్నారు. ఇకపోతే సైఫ్, కరీనా కపూర్ తో పాటు వారి పిల్లలకి కూడా ఈ ప్యాలెస్ ఉమ్మడి ఆస్తిగా నిలిచింది. మరొకవైపు వారసత్వ ఆస్తులతో పాటు సైఫ్ అలీ ఖాన్, కరీనాకపూర్ ఇద్దరు కూడా సినిమాల ద్వారా, యాడ్స్ ద్వారా, వ్యాపార రంగాల ద్వారా సంపాదించుకున్న ఆస్తుల విలువ సుమారుగా రూ.1685 కోట్లు అని సమాచారం. ఇందులో సైఫ్ అలీఖాన్ నికర ఆస్తులు విలువ రూ.1200 కోట్లు అని , కరీనా నికర ఆస్తి విలువ రూ.485 కోట్లు అని తెలుస్తోంది. ఇక అలాగే వీరిద్దరూ కలిసి ముంబైలోని బాంద్రాలో ఉన్న రూ.103కోట్ల విలువైన సద్గురు శరన్ అనే అపార్ట్మెంట్ ను కొనుగోలు చేశారు. అలాగే స్విట్జర్ ల్యాండ్ లో 33 కోట్ల విలువైన చాలెట్ ని కూడా సొంతం చేసుకున్నారు. ఏది ఏమైనా కష్టార్జితంతో పాటు వారసత్వంగా వచ్చిన ఆస్తులు వీరిని అత్యంత ధనవంతులుగా మార్చేశాయని అభిమానులు సైతం కామెంట్ చేస్తున్నారు.



“రాజకీయాలను నిశితంగా గమనిస్తున్నా”.. పొలిటికల్ ఎంట్రీపై హీరో సూర్య ఆసక్తికర వ్యాఖ్యలు

రాజకీయ ప్రవేశంపై స్పందించిన హీరో సూర్య

ప్రస్తుతానికి రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని స్పష్టీకరణ

రాజకీయాలను నిశితంగా గమనిస్తున్నానని వెల్లడి

అవగాహన లేకుండా రాజకీయాల్లోకి రానని వ్యాఖ్య

అగరం ఫౌండేషన్‌తో విద్యార్థులకు ఉన్నత చదువుల్లో సాయం



తమిళనాడులో నటుడు విజయ్ రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడంతో మరో హీరో సూర్య రాజకీయ ప్రవేశంపై చర్చ మొదలైంది. ఆయన కూడా రాజకీయాల్లోకి వస్తారా? విజయ్ బాటలో నడుస్తారా? అంటూ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ ప్రశ్నలకు సూర్య స్వయంగా సమాధానమిచ్చారు. ప్రస్తుతానికి రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని స్పష్టం చేశారు. చెన్నైలో జరిగిన తన తాజా చిత్రం ‘సీన్’ విజయోత్సవ కార్యక్రమంలో సూర్య ఈ విషయంపై మాట్లాడారు. రాజకీయాల్లోకి రావడం లేదని చెబుతూనే.. రాజకీయాలంటే తనకు ద్వేషం లేదని పేర్కొన్నారు. రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నానని చెప్పారు. ఆ రంగంపై పూర్తిస్థాయి అవగాహన, బాధ్యతల గురించి తెలుసుకోకుండా రాజకీయాల్లోకి అడుగుపెట్టబోనని స్పష్టం చేశారు. సూర్య రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. ముఖ్యంగా విద్యార్థుల ఉన్నత చదువులు చదివేందుకు సాయం చేస్తున్న ఆయన ‘అగరం ఫౌండేషన్’ సేవా కార్యక్రమాలు ఈ చర్చకు కారణమయ్యాయి. సూర్య నటించిన ‘సీన్’ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. జీతు మాధవన్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ కామెడీ చిత్రంలో నజ్రియా నజీమ్, మలయాళ నటుడు నస్లెన్ కీలక పాత్రల్లో నటించారు. నవంబర్ 6న విడుదలైన ఈ సినిమా తొలి మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.116 కోట్లకు పైగా వసూలు చేసినట్లు సాక్‌నిల్క్ వెల్లడించింది. భారత్‌లో నెట్ వసూళ్లు రూ.62.75 కోట్లకు చేరినట్లు పేర్కొంది.

ఇద్దరు పిల్లల తల్లిగా సాయిపల్లవిపై మరో ప్రయోగం! -



ఓకే బంగారం– చిత్రంలో నిత్యా మీనన్ పాత్రను ఎంతో అద్భుతంగా చూపించిన మణిరత్నం నుంచి ఇప్పుడు మరో అద్భుతమైన రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా కాన్సెప్ట్ సినిమాగా రూపొందుతోంది. –ఇంజి వెల్లం– టైటిల్ తో రూపొందుతున్న ఈ సినిమాలో విజయ్ సేతుపతి లాంటి జాతీయ ఉత్తమ నటుడి సరసన సాయిపల్లవి కథానాయికగా నటిస్తోంది. ఆసక్తికరంగా ఈ చిత్రంలో సాయిపల్లవి గృహిణిగా, ఇద్దరు పిల్లలకు తల్లిగా నటిస్తోంది. కోల్ కత బ్యాక్ డ్రాప్ లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి మణిరత్నం లాంటి స్టార్ డైరెక్టర్ రచన, దర్శకత్వం వహిస్తుండటంతో దీనిపై చాలా చర్చ సాగుతోంది. అయితే దర్శకదిగ్గజం ఈ ట్యాలెంటెడ్ నటి పాత్రను ఎలా మలిచారో అనే చర్చ కొనసాగుతోంది. బీచ్ లొకేషన్లో కూల్ కెమిస్ట్రీ మణిరత్నం తన సినిమాల్లో నాయకానాయికల మధ్య రొమాంటిక్ కోణాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తారు. అలాంటి ఆవిష్కరణలు గతంలో ఎన్నో. ఆయన సినిమాల్లో నాయికల పాత్రలు కేవలం గ్లామర్ కోసమే ఉండవు. కథను ముందుకు నడిపించే ఆత్మలా ఉంటాయి. –ఓకే బంగారం– చిత్రంలో నిత్యా మీనన్ పాత్ర ఒక అర్బన్ ఆర్కిటెక్ట్‌గా, రిలేషన్‌షిప్‌పై స్పష్టమైన అభిప్రాయాలున్న మోడరన్ అమ్మాయిగా ఎంత సహజంగా కనిపిస్తుందో, మనసు విరిగినప్పుడు అంతే తీవ్రంగా స్పందిస్తుంది. ఇప్పుడు –ఇంజి వెల్లం–లో సాయిపల్లవి పాత్రను కూడా అదే స్థాయిలో ఎలాంటి కృత్రిమత్వం లేని సహజమైన పాత్రగా మణిరత్నం మలచినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు సాయిపల్లవి ఎక్కువగా కాలేజీ స్టూడెంట్ గా డాన్సర్ గా లేదా స్వతంత్ర భావాలున్న యువతి పాత్రల్లోనే ఎక్కువగా మెప్పించారు. అయితే అందుకు భిన్నంగా పరిణతి చెందిన గృహిణిగా నటిస్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇద్దరు పిల్లల తల్లిగా నటించడం సవాల్ అయినా కానీ.. దానిని నిరూపిస్తుందనే నమ్మకం ఉంది. సాయి పల్లవి నిజానికి కళ్లతోనే భావాలను అద్భుతంగా పలికించగలదు గనుక ఈ పాత్రకు ప్లస్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక విజయ్ సేతుపతితో పోటీపడుతూ అద్భుతమైన నటనను కనబరిచేందుకు ఆస్కారం ఉంది. ఈ ఇద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ క్రేజీ చిత్రానికి ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో ప్రధాన ఆకర్షణ. –ఇంజి వెల్లం– ప్రపంచవ్యాప్తంగా 2027 జనవరి 29న థియేటర్లలో విడుదల కానుంది. నితీష్ తివారీ –రామాయణం–లో సీత పాత్రతో చర్చల్లో నిలిచిన సాయిపల్లవి తదుపరి మణిరత్నం సినిమాతో పాటు, అమరన్ దర్శకుడితో సినిమాలోను ఛాలెంజింగ్ పాత్రలు పోషిస్తుండటం ఆసక్తిని కలిగిస్తోంది.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిరకమ్రల రెండెన్న

కార్యాలయం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఖమ్మం

విషయం: జాతీయ ఆరోగ్య మిషన్ కింద వైద్య సిబ్బంది నియామక ప్రక్రియ -- దళారుల మాటలు నమ్మవద్దని సూచన.

ఖమ్మం : లోకల్ గైడ్ బ్యూరో : జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీలకు చెందిన 99 వైద్య సిబ్బంది పోస్టులను (గైనకాలజిస్ట్, అనస్థీషియా, యూరాలజిస్ట్, పాథాలజిస్ట్, పీడియాట్రీషియన్, జనరల్ ఫిజీషియన్, జీడీఎంవో, ఎంఎల్‌హెచ్‌పీ/సీహెచ్‌వో/ఎంవో, టీబీ-హెచ్ఐవీ సూపర్‌వైజర్, నర్సింగ్ ఆఫీసర్లు, ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియ న్లు, ఫార్మసిస్టులు, సైకాలజిస్ట్) కాంట్రాక్ట్ మరియు పొరుగు సేవల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగింది. అయితే, ఈ పోస్టుల ఎంపిక మరియు నియామకాలకు సంబంధించి కొందరు దళారులు (మధ్యవర్తులు) అభ్యర్థుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న సందర్భంగా అభ్యర్థులకు మరియు ప్రజలకు తెలియజేయునది ఏమనగా: ఈ నియామక ప్రక్రియ అంతా గౌరవ జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల జిల్లా ఎంపిక కమిటీ (ణూజ) పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మరియు కేవలం మెరిట్ (ప్రతిభ) ఆధారంగా మాత్రమే నిర్వహించబడుతుంది. ఇందులో ఎవరి ప్రమేయానికి గానీ, పైరవీలకు గానీ ఎటువంటి అవకాశం లేదు. కావున అభ్యర్థులు ఎవరూ దళారుల మాయమాటలను, తప్పుడు ప్రచారాలను నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని విజ్ఞప్తి చేస్తున్నామని, ఎవరైనా ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసినా, వసూలు చేస్తున్నట్లు తెలిసినా వెంటనే జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో నేరుగా ఫిర్యాదు చేయగలరు.

మహిళా కాంగ్రెస్‌ను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలి -- డా. నరేష్ జాదవ్



ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్18 : మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ గారికి నియామక పత్రాలు అందజేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఇటీవల ఆదిలాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులైన అన్నపూర్ణ కి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో మహిళా కాంగ్రెస్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. మహిళలను కాంగ్రెస్ పార్టీ పట్ల మరింత ఆకర్షితులను చేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా కృషి చేయాలని నూతనంగా నియమితులైన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నపూర్ణ గారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత , ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ , మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నపూర్ణ , జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్‌చార్జి గౌలి సంజీవ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి బెజ్జంకి అనిల్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మీర్జా ఇమ్రాన్ బేగ్ , జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్, లీగల్ సెల్ అధ్యక్షులు మంగేష్ దేవతడే , జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దేవిదాస్ చారి , మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ , జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు అక్తర్ అలీ , సేవాదళ్ నాయకులు ఆఫ్సర్ పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వార్డు అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రిమ్స్ ఆసుపత్రిలో చిన్నారులకు పండ్ల పంపిణీ చేసిన డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్



భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ గారు దేశ ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆమె జయంతిని పురస్కరించుకుని పేదలకు, రోగులకు, చిన్నారులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆమె ఆశయాలను స్మరించుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో పేదలు, నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులకు మెరుగైన వైద్యం, పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు తోడ్పడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాసేవకు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య , టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత , ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ , మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ , జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్‌చార్జి గౌలి సంజీవ్ కుమార్ , ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి బెజ్జంకి అనిల్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవిదాస్ చారి , రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ యాదవ్ గారు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అక్తర్ అలీ గారు, సేవాదళ్ నాయకులు ఆఫ్సర్ గారు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఈ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ప్రేమలతా అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లల హక్కులను పరిరక్షిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, శిశు సంరక్షణ సంస్థలు, బాల రక్షా భవన్‌కు చెందిన పిల్లలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు, నాటికలు, ప్రసంగాలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. బాలల హక్కులు, రక్షణ, ఆరోగ్యం, పోషణ, విద్య మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన, పాటలు, క్రీడా పోటీల్లో విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక అవగాహన పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి వేడుకలను ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శాంతి శ్రీ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, ప్రేమలతా అగర్వాల్, సైబరాబాద్ మహిళా భద్రతా విభాగం డీసీపీ కట్టా శ్రీదేవి, జిల్లా విద్యాధికారి పూర్ణచందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా కార్మిక అధికారి వెన్నెల, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు రవి, బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ కట్టా నరేందర్ రెడ్డి, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులు వాసు, సీడబ్ల్యూసీ సభ్యులు, బాల రక్షా భవన్ కో-ఆర్డినేటర్ రోజా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ప్రవీణ్, సీడీపీఓలు, జ్యోత్స్న, సఖి ఇన్‌చార్జి అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పిల్లలు, సీసీఐ సంస్థల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన గళం

ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు ఇండ్ల జాగా ఇవ్వరా?

ప్రభుత్వాన్ని నిలదీసిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

ఇళ్ల స్థలాల కోసం ఖమ్మంలో జర్నలిస్టుల ఆందోళన

అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్టుల బైఠాయింపు

మా భూమి మాకు ఇవ్వండి





ఖమ్మం నవంబర్ 19: లోకల్ గైడ్ బ్యూరో : ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు ఇంటి జాగా రాకుండా చేస్తారా? మా భూమి మాకు ఇవ్వండి. గత ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం పొంది ఖమ్మం జర్నలిస్టులకు 23.2 ఎకరాల భూమిని కేటాయించింది. వాటిని జర్నలిస్టులకు పంచకుండా మూడేళ్ల పాటు కాలయాపన చేయటం ఏమిటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రభుత్వాన్ని నిలదీశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం టియుడబ్ల్యూ జె (టీజెఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్ లోనే అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత ప్రెస్ క్లబ్ నుంచి జర్నలిస్టులో బైక్ ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు .అక్కడినుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూ జె (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. రాజకీయాలతో జర్నలిస్టులకు ఎటువంటి సంబంధాలు లేవు. కానీ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని అమలు చేయమని అనేక రూపాలలో విజ్ఞప్తులు చేశాము. కానీ పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల బతుకులు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదం పొంది ఖమ్మం జర్నలిస్టులకు 23.2 ఎకరాల భూమిని కేటాయిస్తూ 147 జీవోను విడుదల చేసింది. ఆ భూమిని ప్లాట్లుగా విభజించి అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాల్సి ఉంది. కానీ ఆ భూమిని జర్నలిస్టులకు బదలాయింపు చేయకుండా ఈ ప్రభుత్వం మూడేళ్ల పాటు కాలయాపన చేస్తూ జర్నలిస్టుల జీవితాలతో ఆటలాడుతుందని మండిపడ్డారు. ఇంకా ఎంత కాలం చూడాలి ఇంకా ఎంతమంది చనిపోవాలి ఇప్పటికే ఖమ్మం జిల్లాలో 18 మంది జర్నలిస్టులు చనిపోయారు. వారి ఆశయాలు వారి కుటుంబ సభ్యుల ఆకాంక్ష నెరవేరకుండానే జర్నలిస్టులు చనిపోతుంటే ఇంకా ఎంతకాలం చూడాలని ఆవేదన వెల్లుబుచ్చారు. మా భూమి మాకు ఇవ్వండి లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ఖమ్మం పర్యటనకు వచ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. మా భూమిని మాకు పంచడానికి మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటో జర్నలిస్టు లోకానికి తెలియజేయాలని, లేనిపక్షంలో ఈ పోరాటం ఆగదని, దశల వారి ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.జర్నలిస్టులు తలపెట్టిన నిరసన కార్యక్రమం జర్నలిస్ట్ వర్గాల్లో మరింత ఉత్సాహాన్ని, పోరాట పటిమను రగిల్చాయి. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్టులు బైఠాయించారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరు ఆగదని గళమెత్తారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (టీజెఎఫ్) జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గట్టికొప్పుల ప్రశాంత్ రెడ్డి , ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, బిగ్ టీవీ భాస్కర్, ఆర్ టి వి ఉదయ్ ,మందటి వెంకటరమణ, వనం నాగయ్య, కలువకోలను హరీష్ రావు, శ్రీధర్ శర్మ, రాజ్ న్యూస్ ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, అశోక్ , కళ్యాణ్ , సాయి,నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, జర్నలిస్టు నేతలు జీవన్ రెడ్డి, కె.వి, మోహన్, ముత్యాల కోటేశ్వరరావు, పానకాల రావు, మీడియా ఇన్ఛార్జ్ తిరుపతి రావు,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, శేఖర్, నాగేశ్వరరావు, సుధాకర్,బాబు, ఫోటోగ్రాఫర్లు రాజు, మహేష్ , రవి, యూనియన్ నేతలు ఉత్కంఠం శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి,ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్, కూరపాటి నరేష్ ,బోనగిరి యాదగిరి,రేపాక యాదగిరి , హుస్సేన్, నాగశేఖర్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బి.అప్పారావు, శ్రీధర్ ,పెంటి వెంకటేశ్వర్లు, రవి,జక్కుల వెంకటరమణ,బిక్షం, శ్రీను, పులి శ్రీను, లింగయ్య, ఐ ఎన్ బి రమేష్ , గణేష్ , మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, పాషా,వేణుగోపాల్, దాసు,రాంబాబు, మధు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

దోబీ ఘాట్‌లో నిర్మాణ చివరి దశకు చేరుకున్న కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, నవంబర్ 19: లోకల్ గైడ్ :సత్తుపల్లి పట్టణంలోని వేంసూరు రోడ్డులో ఉన్న దోబీ ఘాట్ వద్ద చివరి దశ నిర్మాణ పనులు కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్‌ను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత వర్గాలకు సూచించారు. కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు, ముఖ్యంగా రజక సంఘం సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ చల్లగుళ్ల నరసింహారావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షులు విరివాడ నాగభూషణం, వార్డు కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ మూవ్స్-2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

సురక్షిత, స్మార్ట్, సుస్థిర రవాణా వ్యవస్థ నిర్మాణానికి పౌరులు, నిపుణులు భాగస్వాములు కావాలి



సైబరాబాద్, నవంబర్ 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా ఈ నెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక పట్టణ రవాణా సదస్సు 'సైబరాబాద్ మూవ్స్-2026' అధికారిక పోస్టర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. 'రండి.. మీ ప్రయాణంలో భాగస్వాములు కండి!' అనే నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి నగర రవాణా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి పౌరులు, రవాణా రంగ నిపుణులు, పట్టణ ప్రణాళిక నిపుణులు, విద్యార్థులు ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సురక్షితమైన, ఆధునికమైన, సుస్థిరమైన రవాణా వ్యవస్థ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన, పలువురు సీనియర్ పోలీసు అధికారులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాంస్కృతిక వారసత్వంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో వేగంగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి మహానగరంగా తీర్చిదిద్దేందుకు రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం, సామూహిక బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మెరుగైన రవాణా వ్యవస్థను నిర్మించవచ్చని పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్, డబ్ల్యూఆర్ఐ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించనున్నారు. విధాన నిర్ణేతలు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు, సాధారణ ప్రయాణికులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి నగర రవాణా సమస్యలపై చర్చించి ఆచరణాత్మక పరిష్కారాలను రూపొందించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం. సదస్సు సన్నాహక చర్యల్లో భాగంగా సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు 74 కీలక కూడళ్లను శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు గుర్తించారు. అలాగే 400కు పైగా విద్యాసంస్థల్లో దాదాపు 3.5 లక్షల మంది విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. సురక్షితమైన, అందరికీ అందుబాటులో ఉండే, వాతావరణ మార్పులను తట్టుకోగలిగే ప్రపంచస్థాయి నగర నిర్మాణానికి సమీకృత ప్రజా రవాణా వ్యవస్థ కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో తొలిసారిగా నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర పట్టణ రవాణా సదస్సు 'సైబరాబాద్ మూవ్స్-2026'లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నగర రవాణా భవిష్యత్తు రూపకల్పనలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష

అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌తో ఒకరి మృతికి కారణమైన నిందితుడు

రూ.5,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు

కేసు దర్యాప్తు, న్యాయస్థానంలో సమర్థవంతమైన వాదనలతో శిక్ష ఖరారు

శిక్ష పడటంలో కృషి చేసిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 18 : 2018 ఆగస్టు 29న ఆదిలాబాద్ నుంచి సవాపూర్ గ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళ్తున్న అరికెలా రవి, బోయర్ వైభవ్ కృష్ణలను గుడిహత్నూర్‌కు చెందిన కేంద్ర సాంబాజీ తన మ్యాక్స్ వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా, చికిత్స పొందుతూ అరికెలా రవి మృతి చెందాడు. ఈ ఘటనపై జైనథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, అప్పటి ఎస్ఐ తోట తిరుపతి కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుపై నేడు (19.11.2026) విచారణ చేపట్టిన ఆదిలాబాద్ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జేఎఫ్‌జీవీ) గౌరవ న్యాయమూర్తి చింతల దివ్య వాణి సాక్ష్యాధారాలను, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ షాహీన్ సుల్తానా గారి వాదనలను పరిశీలించి నిందితుడు కేంద్ర సాంబాజీ కి ఆరు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారి తోట తిరుపతి, ప్రస్తుత జైనథ్ ఎస్‌హెచ్ఓ పవార్ గౌతమ్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ షాహీన్ సుల్తానా, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎం. సునీల్ (రాజ 264) లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అభినందించారు. రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు.

పెద్దపల్లి నియోజకవర్గానికి మరో రెండు నూతన సింగిల్ విండో సొసైటీలు

ఫలించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు కృషి

రైతన్నలకు మరింత మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వ విప్



పెద్దపల్లి జిల్లా నవంబర్ 19 (లోకల్ గైడ్) : పెద్దపల్లి నియోజకవర్గం ఓదెల మండలం పోత్కపల్లి సింగిల్ విండో పరిధిలో నూతనంగా కొలనూరు సింగిల్ విండో సొసైటీ పెద్దపల్లి మండలం అప్పన్నపేట పెద్దపల్లి సింగిల్ విండో సొసైటీల పరిధిలో తుర్కలమద్దికుంట నూతన సొసైటీగా ఏర్పడిందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శా